# ఆస్కార్ అవార్డులు

## తెర వెనుక సూత్రధారులు

రామ్‌జీ తివారీ



99379

ప్రజాశక్తి బుక్‌హౌస్

FOR FAVOUR OF REVIEW

# ఆస్కార్ అవార్డులు

## తెరవెనుక సూత్రధారులు

రామ్‌జీ తివారీ

# ఆస్కార్ అవార్డులు

## తెర వెనుక సూత్రధారులు

హిందీ మూలం

**రామ్‌జీ తివారీ**

తెలుగు

**వేదుల రామకృష్ణ**


**ప్రజాశక్తి బుక్‌హౌస్**

ఎమ్‌హెచ్ భవన్, ప్లాట్ నెం. 21/1, అజామాబాద్, ఆర్‌టిసి కళ్యాణమండపం దగ్గ
హైదరాబాద్ -20, ఫోన్ : 040 - 27660013

94078

791.43
తివా - ఫ్రాంక

C. 13191

సుందరయ్య గ్రంథాలయ
ACC No. 99379
గుజ్జబాగ్, హైదరాబాద్ - 500032

ప్రచురణ సంఖ్య : 1309

ప్రథమ ముద్రణ : డిసెంబర్, 2013

వెల : ₹ 50/-

ప్రతులకు

ప్రజాశక్తి బుక్‌హౌస్

1-1-187/1/2, చిక్కడపల్లి, హైదరాబాద్ -20. ఫోన్ : 27608107

బ్రాంచీలు

హైదరాబాద్, విజయవాడ, విశాఖపట్నం, తిరుపతి, ఖమ్మం,

హన్మకొండ, నల్గొండ, గుంటూరు, ఒంగోలు

ముద్రణ

ప్రజాశక్తి డైలీ ప్రింటింగ్ ప్రెస్, హైదరాబాద్

website : www.psbh.in

# విషయసూచిక


నా మాట ........................................................................ 6

1. లైట్, కేమెరా, యాక్షన్ ......................................................... 9
2. మనసుకి ఎందుకా తహతహ ..................................................... 15
3. ప్రపంచం నా ముందు ............................................................ 19
4. ప్రపంచం రగులుతున్న వేళ .................................................... 23
5. వియత్నాం యుద్ధం, హాలీవుడ్ హ్రస్వదృష్టి ................................. 29
6. ప్రజల స్వామ్యమా, నియంతల కుట్రా? ........................................ 35
7. మరీ అంత దూరం ఏముంది ..................................................... 39
8. ప్రపంచాధిపత్యమా లేదా యుద్ధ మనోవికారమా .............................. 43
9. మీతోటే, మీకు వ్యతిరేకం కూడా .............................................. 49
10. రాయుడి పెళ్ళి, రంగడి సంబరం .............................................. 53
11. తారల ఆవల విశ్వం ........................................................... 57
12. సినిమా ఇంకా ఉంది నేస్తమా .................................................. 63

**అనుబంధాలు**

1. ఆస్కార్ పురస్కారమా, విదేశీ విధాన ఆయుధమా? ............................ 69
2. ఆస్కార్‌ను అందుకున్న సినిమాలు ............................................. 73
3. ఆస్కార్‌కు పంపించిన భారతీయ సినిమాలు .................................... 79
4. విదేశీ భాష కేటగిరీ ............................................................ 81
5. ప్రపంచ శ్రేష్ఠ సినీ దర్శక, నిర్మాతలు .......................................... 85

# నా మాట

సినిమాల పిచ్చి నాకు చిన్నప్పుడే పట్టుకుంది. అప్పట్లో నా అభిరుచి భిన్నంగా ఉండేది. 1980లలోని హింసాత్మక సినిమాల కెరటం నన్ను బలంగా తాకింది. ఆనాటి ఆ ప్రధాన స్రవంతి సినిమా ప్రభావం 'ఖయామత్ సే ఖయామత్ తక్', 'మైనే ప్యార్ కియా' వంటి రొమాంటిక్ సినిమాలు వచ్చేవరకు కొనసాగింది. ఆ లోపలే నాకు సమాంతర సినిమాతో పరిచయం ఏర్పడింది. దీనికి కారణం దూరదర్శనే, ఎందుకంటే అప్పుడు ఇలాంటి సినిమాలు చిన్న నగరాల్లో ఆడేవి కాదు. నా అభిరుచిలో అలా వచ్చిన ఈ మార్పు నేను సినిమాని చూసే, దాన్ని అర్థం చేసుకునే పద్ధతిని మార్చేసింది. భారత దేశంలో సరళీకరణ, ప్రపంచీకరణ గాలి వీస్తున్న తరుణం అది. సినిమా కూడా దీనికి మినహాయింపు కాలేదు. హాలీవుడ్ సినిమాలు మారుమూల ప్రాంతాలకు, చిన్న చిన్న ఊళ్ళకు విస్తరించాయి. 'భారీ పెట్టుబడి', 'ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం' సహాయంతో రూపొందిన ఆ సినిమాలు, వాటి ప్రభావం నుండి ఎవరూ తప్పించుకోలేని ఒక 'గ్లామర్'ని సృష్టించాయి. నేను మొదటిసారి 'రాపోస్డీ ఇన్ ఆగస్ట్', 'చిల్డ్రన్ ఆఫ్ హిరోషిమా' వంటి జపాన్ సినిమాలు చూసినప్పుడు ఈ హాలీవుడ్ నిషా దిగిపోతున్నట్టనిపించింది. ప్రజల ఆలోచనను ప్రభావితం చేయగల ఒక బలమైన కళా ప్రక్రియ కాబట్టి సినిమాను లోతుగా విశ్లేషించాల్సిన అవసరం ఉందన్న ఆలోచన నాలో ఉదయించింది.

ప్రస్తుతానికి నేను సినిమాలను ప్రపంచ స్థాయిలో, వాటి కథావస్తువు ఆధారంగా చూడటం మొదలెట్టాను.హాలీవుడ్‌తో పాటు ప్రపంచ సినిమాని కలిపి చూడటం వల్ల నా రాజకీయ అవగాహన ఇంకా పరిపుష్టం అవుతూ పోయింది. ప్రపంచ పటంలో ఒక మహాశక్తిగా నిలిచిన అమెరికా సమాజపు అహంకారం తేటతెల్లమవుతూ వచ్చింది. ఆ మిగిలిన కాస్త గ్లామరును కూడా 2009లో 'హర్ట్‌లాకర్' పోగొట్టింది. ఆ అమానవీయ

కృత్యంపై సినిమా తీయటానికి హాలీవుడ్ దగ్గర ఈ ఒక్క విషయమే మిగిలిందా? ఆఖరికి ఈ సినిమాని చూసి ఎవడైనా ప్రేక్షకుడు 'ఇరాక్ యుద్ధం' నిజానిజాల గురించి ఏం తెలుసుకో గలుగుతాడు? రాజకీయ శాస్త్రం చదివిన విద్యార్థిని కావటంవల్ల ఈ విషయంలో మౌనంగా ఉండిపోవటం నా వల్ల కాలేదు.

మార్చి 2011లో 'సమయాంతర్' పత్రిక సంపాదకులు, సుపరిచిత కథకుడు పంకజ్ బిష్ట్ బలియా కలిశారు. నేను ఆయనకు నా ఆలోచన గురించి వివరించాను. ఆయన నన్ను ప్రోత్సహించారు. నేను తలపెట్టిన పనికి ముందస్తు అభినందనలు కూడా తెలియచేశారు. దీనిపై నా వ్యాసం 'సమయాంతర్' సంచికలో అచ్చయింది. స్పందనలు కూడా (అందులో ఒకటి సంజయ్ జోషీది కూడా ఉంది) ప్రోత్సాహకరంగా ఉన్నాయి. ఆయన్ని నేను ఒకే ఒకసారి బలియా సినీ మహోత్సవం అప్పుడు కలిశాను. ఆయన నన్ను ఈ వ్యాసం గురించి అభినందించి, దీనిపై ఏకంగా ఒక పుస్తకమే రాయాలని సూచన చేశారు. పుస్తకం కూడా రాయగలననే ఆలోచనకు అప్పుడు నేను ఆమడ దూరంలో ఉన్నాను. అందుకే దాదాపు 'కుదరదు' అని చెప్పేశాను. కాని వారం తరువాత ఆయన నుంచి నాకు ఫోను వచ్చింది. గోరఖ్‌పూర్‌లో జరిగే 'ప్రతిఘటన సినిమా' ఏడవ సినీ ఉత్సవం పత్రికలో నా వ్యాసాన్ని ముద్రించటానికి అనుమతి అడిగారు. ఆ తర్వాత పుస్తకం విషయమై నేను పునరాలోచనలో పడ్డాను.


నేను దీని కోసం మూడు నెలలు గడువు పెట్టుకున్నాను. ఆ కాల వ్యవధిలోనే రచన పూర్తి చేయగల్గి నందుకు నాకు గర్వంగా ఉంది. దీని వెనక కూడా ఒక ఆసక్తికరమైన కథ ఉందనుకోండి! నేను ఫేస్‌బుక్‌లో, నా బ్లాగ్ 'సితారా దియారా'లో ఎప్పుడు ఏది పోస్ట్ చేసినా, ఆ మర్నాడే సంజయ్‌గారి ఫోన్ తప్పకుండా వచ్చేది. 'పని ఎంత వరకు వచ్చింది?' అని ఆయన అడిగేవారు. నేను ఏదో కొంత చేస్తున్నట్టు సమాధానం చెప్పే లోపే ఆయన నాకు క్లాసు పీకే వారు, "ఈ ఫేస్‌బుక్ మన సీరియస్ పనులకు పెద్ద ప్రతిబంధకం, మీరు దీన్నుంచి బయటపడే దాకా, అది మీ పనిని చెడగొడుతూనే ఉంటుంది." విభేదించలేని ఈ నిజం మౌనంగా వినటం తప్ప మరో మార్గం ఏముంది? గడువు దగ్గర పడుతున్న కొద్దీ వారు నా పురోగతిని నిరంతరం పర్యవేక్షిస్తూనే ఉన్నారు. నేను ఇప్పుడు ఒక విషయం చెప్పదల్చు కున్నాను. అదేమంటే పైన చెప్పిన ఏ 'గర్వం' గురించైతే నేను సంబర పడుతున్నానో అది సంజయ్‌గారి ఆ క్లాసు పీకడం పరిణామమే.

నేడు ఈ పుస్తకం మీ ముందుంది. మామూలుగానే దీన్ని రాసిన గౌరవం రచయితకే చెందుతుంది. కాని ఇక్కడ తెర వెనక ఉండి నాకు ఈ అర్హత చేకూర్చిన ఆ పేరులేనివారి గురించి కూడా తప్పకుండా ప్రస్తావిస్తాను. ఒకవైపు మిత్రద్వయం అజయ్ పాండే, సంతోష్ చతుర్వేదీ అమూల్యమైన సూచనలు నాకు సదా అందుతూ ఉండగా, మరోవైపు నా భార్యాపిల్లలు నాకు అన్ని విధాలా ఏకాంతం కల్పించారు. సహకరించినవారి జాబితాలో ఇంకా చిన్నా పెద్దా పేర్లు కూడా ఉన్నాయి, వారందరికీ నా కృతజ్ఞతలు.

సువిశాలమైన విజ్ఞాన సాగరంలో ఈ పుస్తకం ఒక నీటిబొట్టు. అదే నిష్పత్తిలో దీని యోగ్యత పరిమితి కూడా ఉంటాయని చెప్తూ మీకూ, ఈ పుస్తకానికి మధ్య నుండి పక్కకి తప్పుకుంటున్నాను. నా ఈ చిరు ప్రయత్నానికి మీరూ తోడ్పడి దీనికి ఒక 'పెద్ద ఉద్యమ' రూపం ప్రసాదించటం మీ బాధ్యత కూడా. నా తప్పులను దిద్దటమే కాకుండా దీన్ని ఇంకా వికసింప చేస్తారనే ఆశతో, విశ్వాసంతో విజ్ఞులైన పాఠకులకు ఈ పుస్తకాన్ని అప్పగించి నేనిక నిశ్చింతగా ఉంటాను.

**- రామ్‌జీ తివారి**

**బలియా, ఉత్తర్ ప్రదేశ్**



# 1

# లైట్, కేమెరా, యాక్షన్

ఆస్కార్ పండగ వచ్చిందంటే చాలు మీడియాలో తెగ హడావిడి. ఫిబ్రవరి/ మార్చిలో ఆస్కార్ అవార్డులు ప్రకటించిన మరుసటి రోజు ప్రపంచవ్యాప్తంగా అన్ని దేశాల్లో వార్తా పత్రికలు వాటిపై కథనాల మీద కథనాలు రాసి పేజీలను నింపేస్తాయి. టీవీ చానళ్ల సంగతి చెప్పనవసరం లేదు. లైవ్ కవరేజితో కనువిందు చేస్తాయి. ప్రసార సాధనాలు ఈ అవార్డుల ప్రదాన కార్యక్రమానికి ఎందుకు ఇంత ప్రాధాన్యం ఇస్తున్నాయి? ఎందుకు దీనిపై ఇంతగా స్పందన వస్తోంది? దీన్ని మనం ఇలా అర్థం చేసుకోవచ్చు: 2011 ఆస్కార్ అవార్డు గెలుచుకున్న 'ది ఆర్టిస్ట్' సినిమా ప్రపంచమంతటా సీడీల మార్కెట్లో వచ్చే కొన్నేళ్ళ వరకు తన స్థానం పదిలం చేసుకున్నది. ఆస్కార్ పురస్కారాల ముద్ర పడటం ఆ సినిమాకి, దానితో సంబంధమున్న ప్రతి కళాకారుడికి ప్రపంచ స్థాయిలో భవిష్యత్తులో గిరాకీని సుస్థిరం చేస్తుంది. ఆస్కార్ అవార్డు గెలుచుకున్న సినిమాలకే కాకుండా ఆస్కార్‌కు నామినేటైన సినిమాలకు కూడా ఇదే సూత్రం వర్తిస్తుంది. ఈ పురస్కారాల కోసం నామినేట్ అవటానికి, దేశానికి ప్రాతినిధ్యం వహించటానికి ఆస్కార్ కమిటీకి పంపిన సినిమాలు కూడా ఆ పేరు చెప్పుకుని ఆస్కార్ వేలంవెర్రి వల్ల లబ్ధి పొందుతున్నాయి. కాబట్టి ఆస్కార్ పురస్కారాలకు ఎంత భారీగా ప్రచారం లభిస్తే వాటికి అంతగా లాభం. భారత్ ఉదాహరణే మన ముందుంది, 1957 నుండి ఇప్పటి వరకు


46 సినిమాలను ఆస్కార్‌కు దేశం తరపున ఎంట్రీగా పంపడం జరిగింది. వీటిలో మూడు సినిమాలే– 'మదర్ ఇండియా', 'సలామ్ బాంబే', 'లగాన్' ఆస్కార్‌లో నామినేషన్‌కి నోచుకున్నాయి. మిగతా 43 సినిమాలు తిరుగు టపాయే! అయితే మాత్రం ఏమిటి? ఇలా వెళ్ళొచ్చినందుకే ఈ సినిమాలు ఆస్కార్ తలుపులు తట్టినట్లుగా పతకం సంపాదించేసుకున్నాయి. ఇప్పుడు ఈ సినిమాలు ఈ పతకాన్ని, అది కూడా ఏదో పెద్ద ఘనత అన్నట్టు మెళ్ళో వేసుకు తిరుగుతున్నాయి. ఇహ పురస్కారం మాటకు వస్తే ఇప్పటి వరకు ఏ ఒక్క భారతీయ సినిమాకూ అది దక్కలేదు.

అయినా, మీరు ఏదైనా సిడి లైబ్రరీకి వెళితే దుకాణదారు మీకు ఆ సిడి ర్యాపరుపై ఉన్న ఆస్కార్ నామినేషన్ 'లోగో' తప్పకుండా చూపిస్తాడు, తమాషా ఏమంటే మీరు కూడా అది చూడాలనుకుంటారు. ఆస్కార్ పేరు ఏ స్థాయిలో వ్యాప్తి చెందిందో దీన్నిబట్టి కూడా తెలుస్తుంది. అంతేకాదు, రాబోయే సినీ పుస్తకాల్లో కూడా ఈ సినిమాల కోసం పేజీలు కేటాయిస్తారు. పత్రికల్లో వీటిని పరిచయం చేయటానికి దీన్ని ఒక పద్ధతిలా కూడా వాడుకుంటారు. 2008లో ఈ పురస్కారం పొందిన సినిమా 'స్లమ్‌డాగ్ మిలియనీర్', అందులో ఉత్తమ సంగీత దర్శకుడు, గేయ రచయితలుగా పురస్కారం పొందిన ఏఆర్ రహమాన్, గుల్జార్‌లపై మన వైఖరి ఈ విషయాన్ని స్పష్టం చేస్తోంది. నేడు 'జయహో' గుల్జార్ గేయాల్లో కెల్లా అత్యుత్తమమైంది కాదని లేదా అందులో కూర్చిన సంగీతం ఏఆర్ రహమాన్ టాలెంట్‌కు పరాకాష్ఠ కాదని చర్చించడం అరుదు. ఇక సినిమా సంగతికి వస్తే, దాన్ని ఎవరూ విమర్శనాత్మకంగా విశ్లేషించరు, ఎందుకంటే దానికి ఆస్కార్ పురస్కారం వచ్చింది. ఇక ఈ సినిమా సమాజంలో, జీవితంలో ఉండే సార్వజనీనతను గురించి మాట్లాడదు. కేవలం ఒక అసాధారణ విజయగాథను ఆకాశానికి ఎత్తుతుంది. కుప్పకూలుతున్న సాధారణ ప్రజానీకపు మనోస్థైర్యాన్ని నిలబెట్టడానికి పెట్టుబడిదారీ వ్యవస్థ రంగుల కలలా చిత్రీకరించిన ఒక భ్రమ ఇది. సింహాసనం అధిష్ఠించే ఆ స్వాప్నికుల గుంపులో అదృష్టం కలిసి వస్తే నువ్వు కూడా చేరగలవు సుమా అంటూ మనల్ని ఒక కల లాంటి భ్రమలో పడేస్తుంది ఆ సినిమా. అలా భ్రమలో ఉంచటం అవసరం అను



కుంటుంది పెట్టుబడి దారీ వ్యవస్థ. సామాన్య ప్రజల్లో ఈ వ్యవస్థ పట్ల ఉన్న ఆక్రోశం, ఆగ్రహం అగ్ని పర్వతంలా ఎప్పుడు విస్ఫోటనం చెందుతా యోనన్న భయం ప్రస్తుత వ్యవస్థని ఎప్పుడూ పీడిస్తూ ఉంటుంది. ఇలాంటి తిరోగామి ఆలోచనతో నిర్మించిన ఈ సినిమాకు అత్యున్నత మైందిగా చెప్పుకునే ఒక పురస్కారం రావటం, దాని పట్ల ఇంతటి వేలం వెర్రి వ్యాప్తి చెందటం గమనిస్తే ఈ పురస్కారాలు, వాటి గురించి మనం ఏర్పరచుకునే అవగాహన ప్రశ్నార్ధకాలుగా మారతాయి.

భారతదేశంలోనే కాదు, ప్రపంచమంతటా ఆస్కార్ అవార్డుల పట్ల ఇలాంటి మోజు, భ్రమ కనబడుతుంది, కాని వాస్తవానికివి 'ఎకాడమి ఆఫ్ మోషన్ పిక్చర్ ఆర్ట్స్ అండ్ సైన్సెస్' ద్వారా ప్రతి ఏటా ప్రకటించే 'హాలీవుడ్' పురస్కారాలు మాత్రమే! 1927-28లో ఈ అవార్డులు మొదలయ్యాయి, ఈ ఏడాది (2011) 'ది ఆర్టిస్ట్' సినిమాకు ఇవ్వబోయేది 84వ ఆస్కార్ పురస్కారం. దీనికి నామినేట్ కావాలంటే అమెరికాలోని కాలిఫోర్నియా






రాష్ట్రంలో ఉన్న లాస్ ఏంజెల్స్ నగరంలో ఆ ఏడాది జనవరి నుండి డిసెంబరు మధ్యలో విడుదల అయి ఉండాలన్నది మొట్టమొదటి షరతు. మోషన్ పిక్చర్స్ ఎకాడమి సభ్యులే దీని ఎంపిక కమిటిలోనూ సభ్యులు. వీరి సంఖ్యను బహిర్గతపర్చనప్పటికి అది దాదాపు 6000 ఉంటుందని అంచనా. మోషన్ పిక్చర్స్ రంగంలో విశేష ప్రతిభ కనబరచిన వ్యక్తికి ఈ కమిటీ సభ్యత్వం లభిస్తుంది. నామినేట్ కావాలంటే ఆ ఫిల్మ్ ఫీచర్ శ్రేణిదయి, కనీసం 40 నిమిషాల నిడివి గలదై ఉండాలి. ఈ పురస్కారం 'విశిష్ట విజయం సాధించిన శ్రేష్ఠమైన సినిమాలకే ఇవ్వబడుతుందని ఎకాడమి ప్రకటిస్తోంది.

ఇప్పుడు ఈ పురస్కారాలను మొత్తం 24 కేటగిరీల్లో ఇస్తున్నారు. ఇందులో అన్నిటికంటే ప్రముఖమైనది 'ఉత్తమ చిత్రం' కేటగిరియే. మొదటి మూడేళ్ళు వదిలేసి 1943 వరకు ఈ కేటగిరిలో పది సినిమాలు నామినేట్ అయ్యేవి, దాన్ని తరువాత ఐదుకి కుదించారు, 2008 వరకు అదే కొనసాగింది. 2009 నుండి ఈ సంఖ్యని పెంచి మళ్లీ పది చేశారు. ఇప్పటి వరకు 84ఏళ్ళ చరిత్రలో ఉత్తమ సినిమా పురస్కారం పొందిన వాటిలో పది మాత్రమే అమెరికాయేతర  దేశాల పెట్టుబడితో నిర్మాణమైనవి. ఆశ్చర్యకరంగా ఈ బయట దేశాలు ఎన్నో కావు. కేవలం ఒక్క బ్రిటన్ మాత్రమే! ఉత్తమ ఫిల్మ్ పురస్కారం పొందిన మూడు సినిమాలు, గాడ్‌ఫాదర్-2, ద లాస్ట్ ఎంపరర్, స్లమ్‌డాగ్ మిలియనీర్ లలో మాత్రమే ఇంగ్లీషు భాషతోపాటు సిసిలియన్, మ్యాండారిన్, హిందీ భాషలను కూడా వాడటం జరిగింది. ఈ పురస్కారాలకు అంతర్జాతీయ కోణం ఉన్నట్టు చూపించేది 'విదేశీ భాషల్లో ఉత్తమ చిత్రం' కేటగిరి. 24 కేటగిరిల్లో ఈ కేటగిరియే ఈ పురస్కారాలు ప్రపంచమంతటిలో ఉత్తమ సినిమాలకు ఇవ్వబడతాయనే భ్రమను కల్పిస్తోంది. ఈ కేటగిరి గురించి తెలుసుకోకుండా ఈ భ్రమను తొలగించుకోలేం. 1947లో మొదటిసారి కన్సొలేషన్  పురస్కారాలుగా ఈ కేటగిరి మొదలయ్యింది. గమనించాల్సినదేమిటంటే సుమారు ఈ కాలంలోనే ప్రపంచ రాజకీయాల్లో కీలకమైన మార్పులు చోటు చేసుకుంటాయి. ప్రపంచంపై ఐరోపా పెత్తనం అంతరించింది. ఐరోపా రెండు శిబిరాలుగా విడిపోయింది. ఒక శిబిరం అమెరికా నాయకత్వంలో పెట్టుబడిదారీ దేశాలది, ఇంకొకటి సోవియట్ యూనియన్ నాయకత్వంలో సోషలిస్టు దేశాలది. ఈ పురస్కారాల కోసం ఈ

తరుణంలో ఒక విదేశీ భాష కేటగిరి ఏర్పాటు కావడం యాదృచ్ఛికం కాదు. 1947 నుండి 1955 వరకు దీన్ని కన్సొలేషన్ (ఓదార్పు) పురస్కారంగానే కొనసాగించారు. అయితే, 1956 నుండి ఒక స్వతంత్ర కేటగిరి హోదా కల్పించారు. ఈ కేటగిరికి ఆ సినిమా అమెరికా నగరంలో విడుదలవ్వటం తప్పనిసరి కాదు. అది ఆ ఏడాది తన దేశంలో విడుదలైతే చాలు. అయితే, దీనికి ఆంక్ష ఏమంటే ఒక దేశం తన వద్ద నుండి ఈ కేటగిరికి ఒకే సినిమాని పంపించాలి. దానికి ఇంగ్లీషులో సబ్- టైటిల్స్ ఉండటం తప్పనిసరి. ఇంకే కేటగిరీలోనూ వేరే దేశాల సినిమాలకు అవకాశం లభించే ప్రసక్తే లేదు.

విదేశీ భాషల కోసం వేరుగా పెట్టిన ఈ కేటగిరీ వల్లే ఈ పురస్కారాల పరిధి ప్రపంచవ్యాప్తంగా ఉందన్న భ్రమ బలపడింది. కాని మీకు ఆశ్చర్యం కలిగించే విషయం మరోటి ఉంది. ఇందులో కూడా మొత్తం మీద కొన్ని ప్రాంతాల ప్రాపకమే కనబడుతుంది. గత 62 ఏళ్ళలో 51 సార్లు ఈ పురస్కారం ఐరోపా సినిమాలకే దక్కింది. ఆసియాకి 5, ఆఫ్రికాకు 3, మిగతా అమెరికా ఖండమంతా కలిపి 3 పురస్కారాలతోనే తృప్తి పడాల్సి వచ్చింది. ఐరోపాకు 51సార్లు వచ్చినా, ఇటలీ, ఫ్రాన్సు రెండు దేశాలే 25సార్లు ఈ కేటగిరీ పురస్కారం దక్కించుకున్నాయి. 13సార్లు ఇటలీ, 12 సార్లు ఫ్రాన్సు. ఇలా ఐరోపా సినిమాలు ఉత్తమ స్థాయివిగా గుర్తింపు పొందడం కేవలం హాలీవుడ్‌లోనే సాధ్యపడుతుంది. అయితే, సినిమా గురించి అవగాహన ఉన్న ఏ స్వతంత్ర విశ్లేషకుడైనా ప్రపంచ స్థాయిలో ఆసియా సినిమాల కళాత్మకత, సూక్ష్మగ్రాహ్యత సాటిలేనివని చెప్పగలడు. చైనా, కొరియా, జపాన్, భారత్, ఇరాన్‌లలో, ఇంకా ఇతర చిన్న చిన్న దేశాల్లో ఏ స్థాయిలో సినిమాలు నిర్మించబడతాయంటే, ఆ స్థాయి సూక్ష్మగ్రాహ్యత, భావ ప్రకటన స్థాయికి హాలీవుడ్, ఐరోపా సినిమాలు చేరుకోవటం వాటి వల్లకాదు. ఆ సమాజం తన ఆర్భాటంలో, అహంకారంలో ఎంతగా మునిగి ఉందంటే అది సూక్ష్మగ్రాహ్యత కోల్పోవటం ఇంచుమించు అనివార్యం అనిపిస్తుంది. ఇక ఏవైనా చిన్న చిన్న ఐరోపా దేశాల్లో ఈ సూక్ష్మగ్రాహ్యత కనబడినా అక్కడ ఆస్కార్ పురస్కార కమిటీ తన ఉపేక్ష అనే సమ్మెట పోటు వేస్తుంది.

ఈ పురస్కారాల చరిత్ర, తర్జన భర్జనలు తెలుసుకున్న తరువాత శ్రేష్ఠత, గుణాత్మకత, వ్యాపకత అనే మూడు ఆధారాలపై హాలీవుడ్ పరిశ్రమ తన వ్యాపారం, శిబిరం, పారిశ్రామిక అభివృద్ధి ఆట ఆడుతున్నదని, తన ఆధిక్యత చెక్కుచెదరకుండా ఉండేలా జనాభిప్రాయాన్ని మలిచే ప్రయత్నం చేస్తున్నదని మనకు అర్థమవుతుంది. ప్రపంచాన్ని ఆవహించిన ఈ భ్రమల నిగ్గు ఏమిటో రానున్న అధ్యాయాల్లో తేలుతుంది.






2

# మనసుకి ఎందుకా తహతహ

ముఖ్యమైన ప్రశ్నలను ఎదుర్కొనే ముందుగా మనం సినిమాల స్వరూపం, వాటి ఉద్దేశాలు తెలుసుకోడం అవసరం. అసలు వీటి నిర్మాణం, ప్రదర్శనల వెనక ఉండే మనస్తత్వం ఏమిటి? మిమ్మల్ని సినిమా హాలు వరకు లాక్కుపోయే ఆ శక్తి ఏమిటి? ఇది కేవలం మనసుని రంజింప చేయటం వరకే పరిమితమా? లేదా వీటి నిర్మాణానికి ఉపయోగించిన టెక్నాలజీ మిమ్మల్ని ఆకర్షిస్తూ ఉంటుందా? మీ మనసు చూడటానికి ఉబలాటపడేది అభినయమా, స్క్రిప్టా, పాటా, సంగీతమా, ఫోటోగ్రఫియా, మాటలా, నాయకుడా, నాయికా, ప్రతినాయకుడా? నిజానికి ఈ విషయాలన్నీ క్రోడీకరిస్తే ఇవి నిర్మాణమవటం, చూడబడటం వెనక ప్రధానంగా మూడు ప్రాతిపదికలే పని చేస్తాయి. మొదటిది, లెనిన్ విశ్లేషించిన మోడల్. దీని ప్రకారం అన్ని కళాత్మక ప్రక్రియల అన్నిటి కంటే సినిమా ప్రధానమైనది, ఇది ఖచ్చితంగా సమాజ శ్రేయస్సు కొరకు ఉపయోగపడాలి'. లెనిన్ చేసిన ఈ విశ్లేషణను ఉపయోగించుకున్న సినిమా రంగం కిందటి శతాబ్దంలో అసంఖ్యాక ఉన్నత వ్యక్తిత్వాలకు జన్మనిచ్చిందని చెప్పనక్కర్లేదు.

సినిమాలకు రెండో మోడల్ కూడా ఉంది. అది నిరంకుశులది. అందులో వ్యక్తి జాతి, మతం, రంగులను కీర్తించటం జరిగింది. ఇలా చేయటానికి ఎందరో ప్రతిభావంతులను ఉపయోగించుకున్నారు. ఇలాంటి మోడల్ ద్వారా రూపుదిద్దుకున్న వారు 'హిట్లర్',

'ముసోలిని' లాంటి 'దానవుల' రూపంలో మన ముందుకి వచ్చారు. తెలుసుకోవల్సిన ఇంకో తమాషా విషయమేమంటే ఫిల్మోత్సవాలు పద్ధతి ప్రకారం ప్రారంభించిన మొదటి వ్యక్తి ముసోలినియే. దీని ద్వారా తను సినిమా విలువను బాగా అర్థం చేసుకున్న, దాన్ని ఉపయోగించుకున్న వాడిగా గుర్తించబడతానని బహుశా ముసోలిని అనుకుని ఉండొచ్చు. కాని తరువాత ఆయన ఏం చేశాడో మనందరికి తెలుసు.

సినిమా రంగానికి హాలివుడ్ ద్వారా అభివృద్ధి చేసిన ఒక మూడో మోడల్ కూడా ఉంది – అది సినిమా నిర్మాణానికి కార్పొరేట్ సంస్థలను ఉపయోగించుకోవడం, తద్వారా వీలైనంత ధనార్జన చేయడం. రెండో ప్రపంచ యుద్ధం తరువాత ఎప్పుడైతే సినిమా ఒక వ్యాపారంగా మారనారంభించిందో, ఇతర రంగాల్లాగే ఇందులో కూడా ఆదర్శాలకు, ఆశయాలకు నీళ్ళొదిలేయటం మొదలయిందో, అప్పటి నుండి ఇది కేవలం ధనార్జన కోసం ఒక లాభసాటి రంగంగా చూడబడుతూ వచ్చింది. ఇంతకు ముందు ప్రచురించిన, ప్రసరించిన అభ్యుదయ భావాలు, విలువలు క్రమంగా మాయం అవసాగాయి, సినిమా పూర్తిగా ఒక వ్యాపార రంగంగా మారింది.

అదే సమయంలో ప్రపంచ వ్యాప్తంగా సినిమాలో ఒక కొత్త ఉద్యమం కూడా ఆరంభమయింది, అదే 'ప్రతిఘటన సినిమా'. ఇది యావత్ వ్యవస్థను సవాలు చేసింది. దోపిడి, అసమానత పునాదులపై నెలకొని ఉన్న ప్రస్తుత వ్యవస్థ, అధికారం, సంబంధిత ఇతర నిర్మాణాలపై నేరుగా దెబ్బకొట్టడం ద్వారా ఈ 'ప్రతిఘటన సినిమా' తనకంటూ ఒక కొత్త గుర్తింపు ఏర్పరచుకుంది. ఈ తరహా ఫిల్ములు తీసేవారి వద్ద ఆశయాలు, స్పందనలైతే ఉన్నాయి కాని వారి వద్ద పెట్టుబడి, వనరులు తగినన్ని లేవు. వీరికి వేరే మార్గం అవలంబించటం తప్ప ప్రత్యామ్నాయం లేదు. దాన్ని వారు 'డాక్యుమెంటరీ' సినిమాల రూపంలో అభివృద్ధి చేశారు. ఇది విడిగా చర్చించ వలసిన విషయం. ప్రస్తుతం మనం అర్థం చేసుకోడానికి ప్రయత్నిస్తున్నది ఈ సినిమాల నిర్మాణం, ప్రేక్షకుల ఆదరణ వెనక పని చేసే మనస్తత్వం ఏమిటని, స్థూలంగా ప్రపంచంలో దానికి ఏయే మోడల్స్ అభివృద్ధి చేయబడ్డాయని.

సమగ్రంగా సినిమాలు వాటి సమయం, సమాజం యొక్క ఆఖ్యానాలే. అవి అద్దం లాంటివి, అందులో సమాజం ఒకవైపు తన చారిత్రక రూపాన్ని చూసుకుంటూ, మరోవైపు ఆ రూపాన్ని భవిష్యత్తులో మెరుగుపర్చుకునే కలలు కంటుంది. సినిమాల చరిత్ర ఎక్కువ పాతది కాకపోయినా కళలు, వినోదంతో కూడిన వీటిపై మానవ నాగరికత చరిత్రను అర్థవంతమైన సృజనాత్మకతతో రచించే, పరికించే బాధ్యతైతే ఉంటుంది. సృజనాత్మక ప్రక్రియగా సినిమాల పాత్ర కూడా సాహిత్యం వంటిదే. వీటికి సమాజాన్ని వాస్తవముఖంగా విశ్లేషించి, దాంతోపాటే దిశా నిర్దేశం చేసే బాధ్యత కూడా ఇవ్వబడినట్టు అనుకోవటం జరుగుతుంది. అంతిమంగా సందేశమే అన్ని కళలూ అమరత్వం సాధించటానికి ఆధారం. ప్రపంచంలో ఏ రచనలైతే శ్రేష్ఠమైన సాహిత్యంగా పరిగణించ బడ్డాయో, వాటి శ్రేష్ఠత్వాన్ని అవి మనకు అంతిమంగా అభిప్రాయాలు, స్పందన విషయంలో ఏమిటిస్తున్నాయనే దానిబట్టి నిర్ధారించటం జరుగుతుంది. అందులో కళాత్మకత ఉండటం మంచిదే కాని, సందేశం లేకుండా కళాత్మకత కొంత కాలం తరువాత కంపు కొట్టడం మొదలౌతుంది. ఒక కళా ప్రక్రియగా సినిమాల నుండి మనకు ఉండే ఆపేక్ష ఇదే అన్నది స్పష్టం, నిజానికి ఉండాలి కూడా. అందుకు సినిమాల్లో తన సమయపు సందేశాలను చదివే కాంక్ష ఉండటం అర్థం లేనిది కాదు, ఇహ అత్యుత్తమ సినిమాలకి వచ్చేసరికి, అక్కడ ఈ సందేశాలను ఇంకా స్పష్టంగా చదివే కాంక్ష ఉండాల్సిందే.

అయితే ఈ పురస్కారాల ప్రపంచ గుర్తింపు, ఆమోదం ఆధారంగా మనం వీటిని పరికించి వీటి 84 ఏళ్ళ చరిత్రలో మన సమయం, సమాజపు ఏ చిత్రం ఏర్పడుతుందో చూద్దాం. అసలు అటువంటిదేమైనా ఏర్పడుతుందా లేదా? వేటినైతే పురస్కారాల వెన్నెముకని భావించబడుతుందో, ఇంకా వేటినైతే ఉత్సవంలో ఆఖరి పురస్కారంగా ఇస్తారో, అత్యుత్తమ సినిమాల ఆ కేటగిరియే మన ఈ పరికింపుకి ఆధారం. ఈ ఆధారాన్ని ఎంచుకోటానికి కారణమేమంటే ఒకటి - ఇది అన్నిటికంటే ముఖ్యంగా పరిగణించబడుతుంది. రెండోది - ఇందులో ఒక సమగ్ర చిత్రం ఉద్భవించినట్టు కనబడుతుంది. ఆ సినిమా ఏ విషయంపై చేయబడింది, ఇంకా అంతిమంగా ఏం చెప్పదల్చుకున్నది, దీన్ని అర్థం చేసుకున్నాకే మనం ఈ పురస్కారాల వెనక పోషించబడుతున్న మనస్తత్వాన్ని పరీక్షించగలం. కేవలం అభినయం, పాటలు, సంగీతం, స్క్రిప్టు, ఫోటోగ్రఫీ, నాయకుడు, నాయిక, దర్శకత్వం

లాంటి వేరు వేరు ఇతర విషయాల ఆధారంగా అంతిమంగా ఆ సినిమా ఏం చెప్పదల్చుకుందో అది అర్థం చేసుకోవటం చాలా కష్టమైన పని. ఈ పరిస్థితిలో బహిర్గత విశ్లేషణకు అత్యుత్తమ సినిమా ప్రాతిపదికే సరియైన ప్రత్యామ్నాయంగా కనబడుతోంది. ఇక సినిమా చరిత్ర సమాజానికి అద్దమైతే, అత్యుత్తమ సినిమాలో దాని ప్రతిబింబం విస్తారంగా, సమగ్రంగా కనబడాలి కూడా! మనం ఈ సినిమాల ద్వారా ఈ 84 ఏళ్ళ సమయాన్ని, సమాజాన్ని పరిశీలిద్దాం.

3




# ప్రపంచం నా ముందు

పురస్కారాలను పరికించి, పరిశీలించే ముందు ఈ 84 ఏళ్ళలో ఒక దేశంగా అమెరికాకు సంబంధించి సినిమాల ద్వారా మన ముందు ఏ గుర్తింపు ప్రదర్శితమైందో తెలుసుకోడం అవసరం. మొత్తం మీద మనం ఈ కాలపు ప్రపంచాన్ని చూసినప్పుడు మనకు 1929 నుండి 1945 వరకు ఉన్న 16 ఏళ్ళ కాలం మినహా మిగతా సమయమంతా ప్రపంచంపై అమెరికా ఆధిపత్యం, పెత్తనం స్పష్టంగా కనబడుతుంది. రెండవ ప్రపంచ యుద్ధం తరువాత అవనిపై ఐరోపా ప్రభావానికి గండిపడి అది రెండు ధృవాల వ్యవస్థగా ఆవిర్భవించింది. ఒకటి పెట్టుబడిదారి శిబిరం. దీని నాయకత్వం అమెరికా చేతిలో ఉంది. రెండోది సోషలిస్టు శిబిరం. దీని నాయకత్వం సోవియట్ యూనియన్ చేతికి వచ్చింది. రెండు శిబిరాలుగా ఈ విభజన 1990 వరకు కొనసాగింది. సోవియట్ యూనియన్ విచ్ఛిన్నంతో ఈ నాయకత్వం అమెరికా చేతిలో ఏకధృవంగా మారింది. గత ఏడు దశాబ్దాల్లో అంతర్జాతీయ స్థాయిలో అమెరికా జోక్యాన్ని, చొరబాటును కాదనడం ఏ విశ్లేషకుడికీ సాధ్యం కాదు, అది సమ్మతం కూడా కాదనేది స్పష్టం. నిజానికి నేడు అంతర్జాతీయ స్థాయిలో జీవితపు ఏ పార్శ్వం తీసుకున్నా అమెరికా చేయిపెట్టనిది, దానికి సంబంధం లేనిది ఏదీ లేదు.


తమాషా ఏమంటే అమెరికా కూడా ప్రపంచాన్ని నడిపించే బాధ్యత దాని భుజస్కంధాలపైనే ఉన్నదని అంటుంది. అమెరికా రాజకీయాల్లో, సమాజంలో ఈ ఆధిపత్య ధోరణి రెండో ప్రపంచయుద్ధం తరువాత నుండే మొదలయింది కాని సోవియట్ యూనియన్ డోలాయమానం అయినప్పటి నుంచి ఇందులో దూకుడు పెరిగిన్నట్టు కనబడుతోంది. అమెరికా అధ్యక్ష ఎన్నికలను దేశీయ విధానాల కంటే విదేశీ విధానాలకు సంబంధించిన విషయాలే కమ్ముకుని ఉండటం ఒక మామూలు విషయంగా పరిగణించ బడుతోంది. రూజ్‌వెల్ట్, ఐజన్‌హోవర్, కెనెడి, నిక్సన్, కార్టర్, రీగన్, బుష్ సీనియర్, బుష్ జూనియర్, క్లింటన్ నుండి ఒబామా వరకు ఏ అధ్యక్షుడి పాలనలో కూడా ప్రపంచంపై అమెరికా పెత్తనాన్ని ఉపేక్షించిన దాఖలాలు లేవు. అంతర్జాతీయంగా 1940 తరువాత వారి సైనిక చర్యలు అమెరికా ఏ విధంగా తన లోపల కంటే ఎక్కువ బయట కూడా జీవిస్తోందో మనకు తెలియజేస్తాయి. ఈ ఆరేడు దశాబ్దాల్లో దాని ప్రత్యక్ష, పరోక్ష సైనిక చర్యల సంఖ్య యాభై కంటే ఎక్కువే. అమెరికా సైనిక జోక్యాన్ని ఎదుర్కోవాల్సి వచ్చిన పనామా, హోండురాస్, గ్వాటేమాలా, మెక్సికో, చిలి, నికరాగువా, క్యూబా, బొలివియా, పెరు, లెబనాన్, తైవాన్, కొరియా, కంబోడియా, వియత్నాం, ఇరాక్, అఫ్గానిస్తాన్ వంటి దేశాల ఒక పెద్ద జాబితాయే మనముందు ఉంది. ఆఫ్రికాలోనూ ప్రత్యక్షంగా, పరోక్షంగా కలుగ చేసుకోవటం నేటి వాస్తవం. చెప్పదలుచుకున్నది ఏమిటంటే అమెరికా తన దేశం బయట ఏ సైనిక చర్యా నెరపని సంవత్సరం ఈ మధ్య ఒకటి కూడా లేదు.

అంటే అమెరికా తనని తాను ప్రపంచ సంరక్షకురాలిగా భావించే ఒక దేశం. అది గర్వించే విధంగా దానికి యాభై దేశాల్లో సైనిక స్థావరాలున్నాయి. ప్రతి సంఘటనను తన ఉనికి, లాభనష్టాలతో జోడించి చూసే అలవాటు దానికి ఉంది. అది ప్రపంచాన్ని తను అనుకున్నట్టు నడపాలనే కాంక్షను ఎప్పుడూ దాచి పెట్టదు. వికీలీక్స్ బయట పెట్టిన తరువాత ఇప్పుడిక ప్రపంచంలో అన్ని దేశాల ప్రభుత్వాలపై అమెరికా అధికారం, అమెరికా సంస్థల చొరబాటు, పట్టు ఏ విధంగా పెరిగిపోతున్నాయో పూర్తిగా నగ్న

సత్యం అయ్యింది. అందుకు అక్కడి సినిమా పరిశ్రమని చూసే ఆధారం కూడా విశ్వజనీనమే కావాలి. మూడో ప్రపంచ దేశాల నుండి ఇలాంటి అపేక్ష ఉండ జాలదు, ఎందుకంటే ప్రపంచంలో వాటి పెత్తనం చాలా పరిమితం, స్థానికం. అమెరికా చర్చ రాగానే మన మదిలో మానవత్వ దృక్కోణం నుండి దూరంగా ఉన్న, తన సామ్రాజ్యవాద ఆకాంక్షలను నెరవేర్చుకోవటంలో మునిగి ఉన్న, ప్రపంచాన్ని శాసించాలనుకునే ఒక దేశం బొమ్మ కదలాడుతుంది. తన దేశ సరిహద్దుల ఆవల జీవించాలనే దాని ఆకాంక్షల వెనక కారణాలు కూడా స్పష్టమే. ప్రపంచానికి తల మానికంగా ఉండాలనే వాంఛ, సంపద, అధికారం, ఐశ్వర్యాల శిఖరాలపై సర్వదా ఆసీనురాలనై ఉండాలనే ఉబలాటం దాని కాళ్ళకు చక్రాలు బిగించేసింది. వీటన్నిటినీ వీలైనంత ఎక్కువ భద్రపర్చుకునే ప్రయత్నంలో 'ఇంకా ఎక్కువ, ఇంకా ఎక్కువ' పోగేసుకోవటాన్నే అది ధ్యేయంగా పెట్టుకున్నది.

ఇలాంటి దేశపు సినిమాలపై ఈ బయట జీవితం ప్రభావం స్పష్టంగా కనబడుతుంది, ఈ విషయంలో హాలీవుడ్ సినిమా పరిశ్రమ మనల్ని నిరాశ పర్చలేదనే చెప్పచ్చు. జపాన్ నుండి రష్యా, చైనా, కొరియా, భారత్, మధ్య ప్రాచ్యం గుండా ఆఫ్రికా, ఐరోపా, దక్షిణ అమెరికాను చుట్టపెట్టే అక్కడి నిర్మాతల వాంఛ మనందరికి తెలుసు. అమెరికా భాగస్వామ్యం ఉన్న ఒకొక్క విషయంపై హాలీవుడ్‌లో యాభయ్యే-వందో సినిమాలు తయారయ్యాయి. ఉదాహరణకి వియత్నాం యుద్ధం తీసుకోండి. కాకపోతే ఈ సినిమాలలో హీరో అనివార్యంగా అమెరికనే అవుతాడనేది వేరే విషయం. మంగోలియా లాంటి ఆత్మ కేంద్రితురాలైన పెద్ద దేశంతో సహా మనకు ఏ మూడో ప్రపంచ దేశం నుండి కూడా ఇలాంటి అపేక్ష ఉండదు. ఎందుకంటే ముందే చెప్పుకున్నట్లు ప్రపంచ స్థాయిలో వీటి పెత్తనం చాలా పరిమితం, స్థానికం. అలాంటప్పుడు మనం కాని అమెరికా జీవితాన్ని సగం-సగంగా విభజిస్తే, అది తర్కబద్ధం కూడా, ఆ విధంగా కనీసం 40 పురస్కారాలు పొందిన సినిమాల్లో దాని ఈ బయట జీవితం కనబడాలి. అస్కార్ విజయం పొందిన సినిమాల జాబితా చూసినప్పుడు ఈ

సంఖ్య మాత్రం కాస్త తక్కువగా కనబడుతుంది. కాని అవి ప్రపంచాన్ని ఏ దృష్టితో చూస్తాయో అది మనం పరిశీలించ లేనంత తక్కువ కూడా కాదు. అవును, వాటి విషయం రాజకీయమైనదే కానక్కర్లేదు, కాకపోతే అది బహిర్ముఖం కావాలనైతే ఆశించాలి కదా!




4

# ప్రపంచం రగులుతున్న వేళ


అమెరికా ప్రపంచ భాగస్వామ్యం, అంత కంటే ఎక్కువగా దాని చొరబాటు గురించి ముందుగా పరిశీలించాలి. 1927-28 లో ఆస్కార్ పురస్కారాల ఆరంభం తరువాత ప్రపంచ సంచలనాలు, మార్పులు ఈ సినిమాల్లో ఎలా ప్రతిబింబించాయో చూద్దాం. వీటిలో అమెరికాకి ముఖ్యమైన భాగస్వామ్యం ఉన్న సంఘటనలపైనే ప్రత్యేకంగా దృష్టి సారించాలి. 1927-28 నుండి రెండో ప్రపంచ యుద్ధం వరకు గడచిన సమయంలో అమెరికా ప్రపంచ భాగసామ్యం చాలా పరిమితంగానే ఉంది. ఇది ఐరోపా ఉత్థాన పతనాల కాలం. రెండవ ప్రపంచ యుద్ధం ముగిసిన తరువాత ఎప్పుడైతే ఈ ఐరోపా శక్తులు పోట్లాడుకుని, పోట్లాడుకుని సొమ్మసిల్లి పడిపోయాయో, అప్పుడు ఆ శూన్యతను పూరించటానికి అమెరికా, సోవియట్ యూనియన్ ఆవిర్భవించాయి. పురస్కారాల ఆరంభం నుండి రెండవ ప్రపంచ యుద్ధం ముగిసే వరకు ఈ పదహారేళ్ళలో కేవలం రెండు సినిమాల్లోనే అమెరికా సమాజాన్ని దాటి కొన్ని విషయాలు చోటుచేసుకున్నాయి. ఆ చిత్రాలు : 'ఆల్ క్వయిట్ ఆన్ ది వెస్టర్న్ ఫ్రంట్' (1929-30), 'సీమరోన్' (1930-31). మొదటి సినిమాలో తొలి ప్రపంచ యుద్ధ కాలంలో జర్మని పొంగును చూపించటం జరిగింది. మొత్తం మీద ఈ సినిమా వార్సా సంధి, నానా జాతి సమితి స్థాపన పేర తదుపరి ప్రపంచ యుద్ధపు బీజాలను నాటిన కాలాన్నే సూచిస్తుంది. ఈ విషయాన్ని నానా జాతి సమితి ఈ సినిమా సర్వ హక్కులు కొనుక్కోవటం, వీలైనంత వరకు అన్ని భాషల్లోకి అనువదించి ప్రపంచ మంతటా దీన్ని ప్రదర్శించటానికి ఏర్పాట్లు చేయటాన్ని బట్టి మనం అంచనా కట్టగలం. 'సీమరోన్'లో జాతి, జాత్యహంకార సమస్యపై చర్చ




ఉంది. కాని ఈ కీలకమైన విషయాన్ని గంభీరంగా, తగినంత చిత్తశుద్ధితో చూపించ టానికి బదులు అమెరికన్ 'ఫ్యాషనబుల్ పద్ధతి'లో ఉంది.

సినిమా పురస్కారాలు ఆరంభమైన తరువాత అన్నిటి కంటే పెద్ద సంఘటన రెండవ ప్రపంచ యుద్ధోన్మాదం. అది ముగింపుకి వస్తున్న తరుణంలో అమెరికా అణుబాంబులు వేయడం హృదయాలను కలిచివేసే మహావిషాదం. ఆస్కార్ విజేతల జాబితా చూసినప్పుడు, మానవాళి సిగ్గుతో తలదించుకునేలా చేసిన ఈ నేపథ్యంలో తయారైన సినిమాలు ఇంచుమించు మటుమాయం అవడం మనకు ఆశ్చర్యాన్ని కలిగిస్తుంది. ఈ యుద్ధంతో ఎక్కడో కాస్త లంకె ఉన్న నాలుగైదు సినిమాలు కూడా ఆ పాశవిక అకృత్యాలను పైపైన తడిమినవే. ఈ సినిమాలు ఇవే : 'బెస్ట్ ఇయర్స్ ఆఫ్ అవర్ లైవ్స్'(1946), 'ఫ్రమ్ హియర్ టు ఎటర్నిటి' (1953), 'ది బ్రిడ్జ్ అన్ ది రివర్ క్వై' (1957), 'ప్యాటన్' (1970), 'షిండ్లర్స్ లిస్ట్' (1993).

'బెస్ట్ ఇయర్స్ ఆఫ్ అవర్ లైఫ్' లో అమెరికన్ సైనికులు రెండో ప్రపంచ యుద్ధం తరువాత స్వదేశానికి తిరిగివచ్చి ఎలా స్థిరపడ్డారో చూపించారు. ఈ సినిమా చరిత్ర, రాజకీయాలపై మౌనం వహించటమే కాకుండా యుద్ధానంతర సమాజంలో కనబడే సామాజిక వైరుధ్యాలు, ఒడుదొడుకులను కూడా పట్టుకోలేదు. 'ది బ్రిడ్జ్ అన్ ది రివర్ క్వై' 1942-43లో సింగపూర్ లొంగిపోయిన తరువాత మిత్ర రాజ్యాల సైన్యాల రాకపోకల సౌలభ్యం కోసం బర్మాలో 'క్వై' నదిపై రైల్వే వంతెన నిర్మాణం కథ ఆధారంగా తయారైన ఒక బ్రిటిష్ సినిమా. 'ప్యాటన్' సినిమా 1942-43 లో అమెరికా సైన్యాల మనోస్థైర్యం పెంచటానికి ఉత్తర ఆఫ్రికాకి పంపిన అమెరికా జనరల్ జార్జ్ ప్యాటన్ పేరుపై తయారైంది. అక్కడి యుద్ధాల విజయ గాథ చెప్పిన తరువాత సినిమా ఐరోపాలో ప్రవేశించి మెల్లగా ఏ ప్రత్యేకమైన సందేశం లేకుండానే ముగుస్తుంది కూడా. ఇంకో సినిమా- 'ఫ్రమ్ హియర్ టు ఎటర్నిటి' (1953). ఇందులో పర్ల్ హార్బర్ సంఘటన పూర్వరంగంలో ప్రేమను చూపించటం జరిగింది. కాకపోతే 'షిండ్లర్స్ లిస్ట్' (1093)ని జాబితాలో మినహాయింపుగా చూడొచ్చు. ఇది గగుర్పొడిచే బీభత్సాల మధ్య మానవీయ విలువలు బతికి ఉండటాన్ని




చిత్రీకరించిన ఒక అద్భుతమైన సినిమా. ఇందులో ఆస్కార్ షిండ్లర్ అనే ఒక జర్మన్ వ్యాపారి యూదులైన తన కార్మికుల ప్రాణాలు కాపాడటానికి తన సర్వస్వం త్యాగం చేస్తాడు. 'హోలోకాస్ట్' నాటి ఇతివృత్తంగల ఈ సినిమా ఒక మినహాయింపు. ఇలాంటి సినిమాల ద్వారా జర్మన్ బీభత్సాలను కప్పిపుచ్చే ప్రయత్నం జరుగుతోందని ఆరోపణలు కూడా ఉన్నాయి. కాని సమగ్రంగా చూసినప్పుడు ఇలాంటి మినహాయింపులను రాబోయే తరం కోసం కొన్ని విలువలకు పట్టం కట్టినవిగా స్వీకరించవచ్చని భావిస్తారు. గమనించదగినదేమంటే ఈ సినిమాలో అమెరికా ఎక్కడా ఉండదు. దీనికి పురస్కారం ఇవ్వడానికి ఇది అసలైన పెద్ద కారణం.

మనం ఇప్పటి వరకు ప్రపంచ యుద్ధంపై తీసిన సినిమాలు ఏమి చెబుతాయో చూశాం. పనిలో పనిగా ఈ సినిమాలు ఈ విషయం యొక్క ఎన్నో కోణాలు స్పృశించకుండా ఎలా వదిలేస్తాయో కూడా మనం ఓసారి చూద్దాం. ఈ జాబితా రెండవ ప్రపంచ యుద్ధం ముందటి పదహారేళ్ళలో జర్మనీ, ఇటలీ నిరంకుశ పాలకుల ఎదుగుదలను స్పష్టంగా విస్మరిస్తుంది. ఇందులో ఈ నిరంకుశ పాలకుల విస్తరణవాద విధానాలపై మౌనం వహించటమే కాక దానితోపాటే ఈ కాలపు అమానవీయ సంధుల ద్వారా జర్మన్ ప్రజలపై జరిగిన అకృత్యాల గురించి కూడా మౌనం పాటించింది. ఇక రెండవ ప్రపంచ యుద్ధానికి వద్దాం. ఉన్మాదం ప్రతి యుద్ధంలోను ఉంటుందిజ అయితే యావత్ ప్రపంచం మారణహోమానికి సిద్ధపడినప్పుడు ఆ ఉన్మాదం ఎలాంటిదవుతుందో ఊహించుకోవచ్చు. అయినా మూడు నిజాలు మన ముందుకు వస్తాయి. మొదటిది – నాజి, ఫాసిస్టు అత్యాచారాలు. రెండవది – ఈ యుద్ధం సోవియట్ యూనియన్‌లో ప్రవేశించటం, అక్కడ నుండి యుద్ధం నిర్ణయాత్మక మలుపు తీసుకోవడం. ఇక మూడవది – యుద్ధం ముగింపు కొస్తున్న తరుణంలో అమెరికా భౌతికంగా అణుబాంబు ప్రయోగించడం.

మొదటి విషయం ఇంచుమించు 'షిండ్లర్స్ లిస్ట్' అనే సినిమాలో పొందుపర్చారు. కాని ప్రపంచ యుద్ధం తాలూకా మిగతా రెండు కీలక ఘట్టాలు ఈ జాబితా నుండి మటుమాయమయ్యాయి. యుద్ధానికి నిర్ణయాత్మక మలుపు ఇచ్చిన హిట్లర్ ద్వారా స్టాలిన్‌గ్రాడ్ ముట్టడి, మానవీయతను మర్చిపోయి హిరోషిమా – నాగసాకిపై అమెరికా

అణుబాంబులు వేసిన వృత్తాంతం... ఈ రెండు కీలక దృశ్యాలనూ ఏ సినిమా కెమెరా చిత్రించినట్లు కనబడదు. అమెరికా ప్రయోజనం కాపాడే చోట ఈ జాబితా మాట్లాడుతుంది, అమెరికా ప్రయోజనాలకి విఘాతం కలిగేట్లయితే అక్కడ అది మాట్లాడదు అనేది స్పష్టం. 'స్టాలిన్‌గ్రాడ్'పై వారి మౌనానికి కారణం సోవియట్ రష్యా కనబరచిన పోరాట సామర్థ్యం. వారి సినీ పరిశ్రమకు దాన్ని చిత్రీకరించేంత సాహసం, నిజాయితీ లేవు. హిరోషిమా–నాగసాకిపై వహించిన మౌనానికి కారణం యుద్ధం ముగింపుకు వస్తున్న తరుణంలో ఈ ఆటవికత ప్రదర్శించటానికి ఔచిత్యమేమిటనే దానికి వారి వద్ద ఏ సమాధానం లేదు.

ప్రపంచ యుద్ధాల బీభత్సాలపై తయారైన సినిమాలకు ఒక పెద్ద జాబితాయే ఉంది. వాటి ద్వారా మీరు ఆ కాలాన్ని కొంచెం మెరుగైన పద్ధతిలో అర్థం చేసుకోగలరు. 'కమ్ అండ్ సీ'(1985), 'ది థిన్ రెడ్ లైన్'(1998), 'దాస్ బూట్'(1983), 'ది బిగ్ రెడ్ వన్'(1980) 'వెంట్ ది డెవిల్'(1942). ఈ మహత్తరమైన సినిమాలే కాక 'స్టాలిన్‌గ్రాడ్', 'ది వింటర్ వార్', 'లిబరేషన్', 'దే ఫాట్ ఫర్ దెయిర్ మదర్ ల్యాండ్', 'డెస్టిని ఆఫ్ ఏ మ్యాన్' ద్వారా కూడా మీరు ప్రపంచ యుద్ధం సంఘటనలను మెరుగైన పద్ధతిలో తెలుసుకుని అర్థం చేసుకోగలరు. నాజీ అకృత్యాలపై జర్మనీలో, స్టాలిన్‌గ్రాడ్‌పై సోవియెట్ రష్యాలో, హిరోషిమా –నాగసాకిపై జపాన్‌లో తయారైన సినిమాలు అప్పుడు ప్రపంచం ఎదుర్కొన్న పెను వినాశనాన్ని మీకు పరిచయం చేస్తాయి. ఉదాహరణకి జపాన్‌లో తయారైన 'ర్యాప్సోడి ఇన్ ఆగస్ట్', 'చిల్డ్రన్ ఆఫ్ హిరోషిమా', 'బేయర్ జేన్', 'ది ఫేస్ ఆఫ్ జీజో' వంటి సినిమాలు 1945 ఆగస్టు6న హిరోషిమాలో, 1945 ఆగస్టు 9న నాగసాకిలో ఏం జరిగిందనేది మనకు కళ్లకు కడతాయి. భవిష్యత్తు తరాలు నేడు కూడా ఏ విధంగా ఆ ఉన్మాదానికి మూల్యం చెల్లించే పాపం నుండి బయట పడలేదో ఈ సినిమాల ద్వారా మీకు తెలుస్తుంది.

రండి, ముందుకు పోదాం. మూడవ ప్రపంచ దేశాల స్వాతంత్ర్య పోరాటాలు ఆ కాలపు గొప్ప సంఘటనలు అనడంలో సందేహం లేదు. ఈ జాబితాలో రిచర్డ్ అటెన్‌బరో దర్శకత్వంలో విడుదలైన 'గాంధీ' (1982) సినిమా కు పురస్కారం అందినట్టు కనబడినా దానికి కారణం అందులో మచ్చలు–మరకలు బ్రిటిష్ సమాజాన్ని కళంకితం చేస్తాయి కాని అమెరికా ముఖాన్ని కాదు. మామూలుగా చూడటానికి బ్రిటన్‌లో తయారైన ఈ సినిమా భారతీయ స్వాతంత్ర్య సంగ్రామాన్ని, దానిలో 'గాంధీ' పాత్రను గొప్పగా చూపించినట్టు కనబడినా, బ్రిటిష్ సమాజం కోరుకున్నట్టే దాని సినీ పరిశ్రమ కూడా

ఎంత తెలివిగా నిజం చెబుతూ చెబుతూనే తన అబద్ధాన్ని మీ చేత ఒప్పిస్తుందో అర్థం చేసుకోవటం కష్టం కాదు. ఈ సినిమా చూసిన తరువాత మీరు బ్రిటిష్ వాడి మోసాలు, కొంటెతనాలను గర్హించక పరిస్థితులను తిట్టుకుంటారు. బ్రిటన్, అమెరికా మధ్య ఈ తేడాను అర్థం చేసుకోవాలంటే బీబీసీకి - సిఎన్ఎన్, ఏబీసీ, ఫాక్స్ న్యూస్‌లకు మధ్య తేడాను అర్థం చేసుకోవటం అవసరం. బీబీసీ తన చురుకుదనం, ప్రామాణికత, స్వయంపాలన, నిజాయితీ లకు పేరు గాంచింది. సాధారణంగా అది నిజం కూడా. కాని కీలకమైన అవసరం వచ్చినప్పుడల్లా బీబీసీ బ్రిటిష్ ప్రభుత్వ అబద్ధాలపై తన ప్రతిష్ఠ, నిజాయితీల తొడుగు వేసి జనాల ముందు ప్రదర్శించి దానికి తోడ్పడుతుందనేది కూడా అంతే నిజం. మరో వైపు సిఎన్ఎన్, ఏబీసీ, ఫాక్స్ న్యూస్ వంటి అమెరికా వార్తా సంస్థలు తమ తప్పుడు కథనాలకు ప్రపంచమంతటా అపఖ్యాతి పాలై ఉన్నాయి. అలాంటప్పుడు అవి అమెరికా ప్రభుత్వానికి ఎలా మద్దతివ్వగలవు? అమెరికా తన తప్పులను సరిదిద్దుకోవటానికి బదులు అహంకారం ఇంకా తలకెక్కి మాట్లాడుతుంది. దాని సినిమాలు కూడా మొత్తం మీద ఇదే ప్రదర్శిస్తాయి.

మొత్తం ఆఫ్రికాని తెగల కుమ్ములాటలో చిక్కుపెట్టేసి అక్కడి ఖనిజాలను ఏ విధంగా తన దేశ బహుళ జాతి సంస్థలకు కట్టబెట్టడం జరిగిందో ఈ జాబితా సినిమాల్లో మనకు మచ్చుకు కూడా కనబడదు. ఆఫ్రికాను పురస్కరించుకుని తయారైన ఆస్కార్ విజేత సినిమా 'అవుట్ ఆఫ్ ఆఫ్రికా' (1985) కెన్యాపై దృష్టి సారిస్తుంది కాని అది డెన్మార్క్ నాయక వైరుధ్యాల్లోనే చిక్కుకుని ఉండిపోతుంది, ఆఫ్రికా సమాజాన్ని కేవలం షికారు కోసం వాడుకుని వదిలి పెట్టేస్తుంది. అలాగే చైనా సోషలిస్టు విప్లవంపై కూడా ఆస్కార్ దృష్టి లోతుగా ఉండదు. 1987లో ఆస్కార్ విజేత సినిమా 'ది లాస్ట్ ఎంపరర్', సామాజిక, ఆర్థిక వైరుధ్యాల నుండి పుట్టుకొచ్చిన, చైనా విప్లవానికి జన్మనిచ్చిన ఆ ప్రక్రియపై దృష్టి సారించటం అవసరం అనుకోదు. పైగా విప్లవానికి ముందున్న ఆఖరి రాజు 'పుయి'పై కేంద్రీకరించి ఆ మహత్తరమైన సోషలిస్టు విప్లవాన్ని నిరాకరిస్తుంది. దీనికి బదులు చైనాలో తయారైన రెండు సినిమాలు 'ది ఫౌండింగ్ ఆఫ్ ది రిపబ్లిక్', 'బ్రిడ్జ్'లను చూడటమే ఎక్కువ మంచిది. ఈ సినిమాలు చైనా విప్లవానికి దారి తీసిన సంఘటనా క్రమాన్ని బోధపరుస్తాయి. ఈ సినిమాల్లో అమెరికా రాయబారులపై కూడా ఒక వ్యావహారిక దృష్టినే పెట్టడం జరిగింది తప్ప ఏకపక్ష, వ్యతిరేకమైన చిత్రణ లేదు.

రెండో ప్రపంచ యుద్ధం తరువాత అమెరికా నేరుగా ఎక్కువగా కలుగ చేసుకున్నది 'కొరియా యుద్ధం'లోనే కనబడుతుంది. ప్రచ్ఛన్న యుద్ధ కాలపు ఈ పోరు, అమెరికాకు యుద్ధ సన్నాహాలు ఎంత అవసరమో, అలాగే ప్రపంచంలో తన సైనిక స్థావరాలు స్థాపించుకోవటంవల్ల తనకు ఏమి ఒనగూరుతుందో తెలియచేసింది. ఆస్కార్ పురస్కారాల జాబితా ఈ విషయంలో మౌనంగా ఉన్నట్టు కనబడుతుంది. హాలీవుడ్‌లో ఈ విషయమై సినిమాలు తీయలేదని కాదు, ఉదాహరణకు – 'మంచూరియన్ క్యాండిడేట్', 'మైష్', 'ది బ్రదర్‌హుడ్ ఆఫ్ వార్', 'ది స్టీల్ హెల్మెట్', 'పోర్క్ చాప్ హిల్', 'మెన్ ఇన్ వార్', 'ఇంటు ది ఫాయర్' వగైరా సినిమాలు. కొరియాలో కూడా దీనిపై సినిమాలు తీశారు, కాని అక్కడ కూడా దృశ్యం ఏకపక్షంగానే కనబడుతుంది. ఈ సినిమాలన్ని దక్షిణ కొరియా సినిమాలే, వీటిలో ఉత్తర కొరియా దృష్టి కనబడదు. ఉదాహరణకి 'వెల్కమ్ టు డొంగ్మాకగోల్', 'ది కింగ్స్ ఆఫ్ చాన్', 'పోర్ట్రేట్ ఆఫ్ ఏ బ్యూటీ', 'సిపాఏంజో', 'మాయి సెసి గర్ల్', 'ప్లీజ్ టీచ్ మి ఇంగ్లీష్' సినిమాలు. ఈ విషయాన్ని సినిమాల ద్వారా అర్థం చేసుకోవటానికి ఉత్తర కొరియా వైపు కూడా దృష్టి సారించే ప్రయత్నం జరగాలి.




# 5

# వియత్నాం యుద్ధం, హాలీవుడ్ హ్రస్వదృష్టి

మనం ఇప్పుడు అమెరికాను లోతుగా కుదిపేసిన ఆ కీలకమైన ఘట్టం, వియత్నాం యుద్ధానికి వద్దాం. ఈ యుద్ధంపై తయారైన, ఆస్కార్ పురస్కారాలు పొందిన సినిమాల్లో వియత్నాం యుద్ధపు ఏ దృశ్యం భాసిస్తుందో చూసి, చర్చించే ముందు, ఇక్కడ ఆ యుద్ధం చరిత్ర క్లుప్తంగా తెలుసుకోవటం సముచితం. శతాబ్దాల తరబడి ఫ్రెంచి వలసదేశంగా బానిస బతుకు బతికిన ఈ సమాజం స్వాతంత్ర్యం కోసం సుదీర్ఘ పోరాటం చేయాల్సి వచ్చింది. 1954లో అంతిమంగా ఫ్రెంచివారు వియత్నాం వదిలి వెళ్ళారు, అది స్వాతంత్ర్యం పొందింది. కాని దాని కష్టాలు అంతటితో తీరలేదు. అది ప్రచ్ఛన్న యుద్ధ కాలం, అప్పటికే కొరియా యుద్ధంతో 'దేశాల లోపల దేశాలను విభజించే కొత్త పరంపర మొదలై పోయింది. రెండు శిబిరాలు కొత్తగా స్వాతంత్ర్యం పొందిన దేశాలపై కన్ను వేసి ఉంచి, తనతో కలుపుకోడానికి వీలైన ఏ ప్రయత్నమైనా సముచితమైందేనని పరిగణించాయి. అలాంటప్పుడు వియత్నాం స్వాతంత్ర్యం పొంది సోషలిస్టు శిబిరంలోకి వెళ్ళిపోవటం అమెరికా శిబిరానికి మింగుడు పడేది కాదు. 'హోచిమిన్' నాయకత్వంలో సాగిన స్వాతంత్ర్య సంగ్రామం ఫలితంగా ఏర్పడిన ప్రభుత్వాన్ని అస్థిర పర్చటానికి అమెరికా ప్రయత్నాలు మొదటి రోజు నుండే మొదలయ్యాయి. అక్కడ అంతర్యుద్ధం పరిస్థితి ఉత్పన్నం చేసింది. జెనీవా కన్వెన్షన్ ద్వారా అంతిమంగా వియత్నాంను రెండు భాగాలుగా విభజించేశారు. ఉత్తర భాగం సోషలిస్టు శిబిరంలో, దక్షిణ భాగం అమెరికా తొత్తుగా పెట్టుబడిదారీ

శిబిరంలో చేరాయి. దీనివల్ల రెండువైపులా అసంతృప్తి నెలకొంది. ఉత్తర శిబిరం విభజనను కృత్రిమమని, రుద్దబడినదని అనుకుంటూ దేశం మళ్ళీ ఏకం కావాలని కోరుకున్నది, కాని దక్షిణ శిబిరం అమెరికాని సంతోషపర్చే ఆటలో దాని తొత్తుగా మారి ఉత్తర భాగం ప్రభుత్వాన్ని ఇబ్బంది పెడుతూ, దాన్ని అస్థిరపర్చటానికి కుట్ర పన్నుతూ ఉంది. ఇందుకోసం దానికి అమెరికా నుండి వందల కోట్ల డాలర్ల సహాయం అందుతూ వచ్చింది. దక్షిణ శిబిరం అన్ని ప్రయత్నాల తరువాత కూడా ఉత్తర సోషలిస్టు వియత్నాంకు పెద్దగా నష్టం జరగకపోగా, దక్షిణ శిబిరానికే నష్టం వాటిల్లడం మొదలయే సరికి అమెరికాయే నేరుగా ఈ యుద్ధంలో దిగవలసి వచ్చింది. ఐజనోవర్ నుండి మొదలుపెట్టి కెనడీ, జాన్సన్, నిక్సన్ వరకు వచ్చేసరికి ఈ యుద్ధంలో అమెరికా సైన్యం సంఖ్య వేల నుండి లక్షలకి చేరుకుంది. భూతల దాడులే కాకుండా వైమానిక దాడులు కూడా పెద్ద ఎత్తున ఉపయోగించటం జరిగింది. ఇంకా చెప్పాలంటే కంబోడియా, లావోస్ వంటి పొరుగు దేశాల సరిహద్దులో చొరబడి కూడా బాంబుల వర్షం కురిపించటం జరిగింది. యుద్ధంలో పాటించవలసిన అన్ని నైతిక విలువలకూ తిలోదకాలిచ్చేసి, హిరోషిమాలో అణుబాంబుతో హాహాకారం రేపిన ఆ నాయకులు రసాయన ఆయుధాలతో వియత్నాంనీ తగలబెడుతూనే ఉన్నారు. వియత్నామీయులు స్వాతంత్ర్య పోరాటంలో విజయవంతంగా ఉపయోగించిన తన పాత గెరిల్లా యుద్ధ వ్యూహాన్ని మళ్ళీ వాడుకలోకి తెచ్చారు. ఫలితంగా యుద్ధం అంతు లేకుండా కొనసాగుతూనే పోయింది. వందల, వేల సంఖ్యలో అమెరికా సైనికుల శవాలను చూసి ఆ సమాజంలోనే తీవ్రమైన సంచలనం మొదలయింది. తన ప్రజల ఒత్తిడి తట్టుకోలేక తన కుత్సిత సామ్రాజ్యవాద ఆకాంక్షలకు కళ్ళెం వేసుకుంటూ అమెరికా వియత్నాం నుండి బయటకు పోవల్సి వచ్చింది. ఆఖరుకి 1975లో యుద్ధం ముగిసి వియత్నాం ఏకీకరణ జరిగాక ఆ ఘోరమైన యుద్ధపు వినాశకర పరిణామాలు బేరీజు వేసే పని మొదలయింది. ఒక అంచనా ప్రకారం 15 నుండి 30 లక్షల మంది చనిపోయారు, ఇందులో అమెరికా సైనికుల సంఖ్య సుమారు 50 వేలుంది. ఆ యుద్ధాన్ని గుర్తు చేసుకున్నప్పుడు విశ్లేషకులు 'పులి, మేక మధ్య జరిగిన ఆ యుద్ధంలో పులికే అన్ని గాయాలు తగిలితే ఇక మేక సంగతి ఏమై ఉంటుందనేది' తరుచుగా దాట వేస్తారనేది వేరే విషయం.

యుద్ధాలు ప్రపంచానికి ఎన్నో గాయాలు మిగుల్చుతాయనేది నిజమే. అమెరికాకి మిత్రునిగా వ్యవహరించిన, వియత్నాం పొరుగు దేశమైన థాయిలాండ్ తిన్న దెబ్బ కూడా అందులో ఒకటి. వియత్నాం యుద్ధం మొదలయినప్పుడు థాయిలాండ్ బహిరంగంగా అమెరికా తరపున నిలిచింది. తన విమానాశ్రయాలను అమెరికా సైన్యం కోసం తెరిచింది. అమెరికా




సైన్యాలు థాయిలాండ్‌లో దిగాక యుద్ధం సుదీర్ఘం కాసాగటంతో ఆ అమెరికా సైనికుల వినోదం కోసం వేశ్యలను ఏర్పాటు చేయటం జరిగింది. చరిత్రలో ఇలాంటి పద్ధతి ఇంతకు ముందు కూడా అవలంబించటం జరిగింది. అమెరికా ప్రభుత్వం థాయిలాండ్ సహకారానికి బదులుగా ద్రవ్య సహాయం అందించసాగింది. థాయిలాండ్‌లో పెనుమార్పులు మొదలయ్యాయి. పట్టణీకరణ వేగం పుంజుకుంది. సంస్కృతి, జీవన విధానంలో వచ్చిన మార్పులు దేశాన్ని కుదిపి వేశాయి. థాయి సమాజం కళ్ళు అమెరికా డాలర్ల వెలుగుకి జిగేలుమన్నాయి. అది కళ్ళు మూసుకుని పశ్చిమాన్ని కౌగలించుకోవాలనుకున్నది. కాని అక్కడి సమాజం దానికి సిద్ధంగా లేదు. ఫలితంగా ఆ సమాజం పరాన్నజీవిగా మారుతూ పోయింది. దగ్గర దోవల గుండా డబ్బు చేసుకోవటం దానికి అలవాటై పోయింది. మెరుపులు మెరిసే పశ్చిమ జీవన విధానం వారిని అలా చేయటానికి ప్రేరేపిస్తూ ఉంది. చివరకు ఏమైంది? అమెరికన్లు వెళ్ళిపోయారు కాని ఆ దేశం మాత్రం అంతర్జాతీయ వేశ్యావాటికగా మిగిలింది. ఈ రోజు కూడా ఆ దేశం డాలరుకు కట్టి ఈడ్వబడుతోందని వేరే చెప్పక్కర్లేదు.

సరే, సినిమాల విషయానికి వద్దాం. ఈ యుద్ధంపై నిర్మించిన రెండు సినిమాలకు - 1978లో 'డియర్ హంటర్'కు, 1986లో 'ప్లాటూన్'కు- ఆస్కార్ పురస్కారం అందింది. 'డియర్ హంటర్' అమెరికాపై వియత్నాం యుద్ధం ప్రభావాన్ని అమెరికా సమాజం దృష్టితో చూస్తుంది. అందులో వియత్నాం యుద్ధభూమి ప్రసక్తి వచ్చినా అది అక్కడి వాస్తవ పరిస్థితుల గురించి ఏమీ తెలియనీయకుండా ఒక ట్రైలర్‌లా కదిలిపోతుంది. ఈ సినిమా మూడు భాగాలుగా నడుస్తుంది. మొదటి భాగంలో 1967 నాయకుడు ప్రేమలో మునిగి ఉంటాడు, తన నిశ్చితార్థం కోసం సన్నాహాల్లో ఉంటాడు. రెండో భాగంలోని వాడు వియత్నాం యుద్ధంలో కనబడతాడు. అక్కడి పరిస్థితి చాలా భయంకరం. వాడు కొద్ది కాలంపాటు బందీగా కూడా ఉంటాడు. అందులో అతన్ని బలవంతంగా 'రష్యన్ రౌలే ' ఆడిస్తారు. ఈ ప్రమాదకరమైన ఆటలో పిస్టల్‌లో కొన్ని తూటాలు నింపి, దాన్ని తిప్పేయటం జరుగుతుంది. ఆ తరువాత ఒక్కొక్కడు తన కణతపై పెట్టుకుని కాలుస్తూ ప్రాణాలను

పణంగా పెట్టి ఎవరో ఒకరు చచ్చే వరకు ఆడతారు. ఈ ఆటలో అతని తోటి సైనికులు కొంతమంది కూడా చనిపోతారు, కాని అదృష్టవశాత్తు ఆయన బతికి పోతాడు. మూడో భాగంలో అతను అమెరికాలో కనబడతాడు. అక్కడ ఆయన ఇంచుమించు ఒక మానసిక రోగి దశకు చేరుకుంటాడు. ఇదే ఆట ఆడుతూ ఒక రోజు తన ప్రాణాలను కోల్పోతాడు.

వియత్నాం యుద్ధానికి కారణమైన ప్రక్రియని పూర్తిగా ఈ సినిమాలో మరుగున పెట్టడం జరిగిందనేది స్పష్టం. కాని ఈ సినిమా గురించి వేరే అభ్యంతరాలు ఎక్కువ తర్కబద్ధంగా, సముచితంగా ఉన్నాయి. దీర్ఘకాలం పాటు ఈ యుద్ధాన్ని కవర్ చేసిన 'అసోసియేటెడ్ ప్రెస్' కథనం ప్రకారం ఈ సినిమాలో ప్రస్తావించినట్టు ఇరవై ఏళ్ళ ఆ యుద్ధంలో 'రష్యన్ రౌలే' ఆడిన ఒక్క సంఘటన కూడా వెలుగులోకి రాలేదు. మొత్తం మీద ఈ సినిమా తాలూకు కేంద్ర కథాంశం పచ్చి అబద్ధం. 1979లో బెర్లిన్ ఫిల్మోత్సవంలో మొదటిసారిగా ఈ సినిమాని చూపించినప్పుడు, ఈ సినిమా ద్వారా వియత్నాం ప్రజలను ఘోరంగా అవమానించటం జరిగిందని, వారిని హంతకులుగా, క్రూరులుగా, అమానవీయులుగా చిత్రీకరించటం జరిగిందని, అది పూర్తిగా తప్పని చెబుతూ మొత్తం సోషలిస్టు శిబిరం 'వాకౌట్' చేసింది. ఈ సినిమా పక్షాన నిలిచిన కొంతమంది విశ్లేషకులు 'రష్యన్ రౌలే' ఆటను 'రూఢి'గా కాకుండా 'లాక్షణిక' అర్థంలో చూడాలని, అందులో దాగి ఉన్న సూక్ష్మ (వారి దృష్టిలో) అర్థాలను, ప్రతిబింబాలను వెతికి విశ్లేషించే అవసరముందని వాదించారు. వారు చెప్పేదేమంటే సినిమా ఆ యుద్ధాన్ని మొత్తం మీద ఈ ఆటలాగే ప్రమాదకరం అనుకుంటుందని. ఈ వాదనను ఒప్పేసు కోవటానికి పెద్ద అభ్యంతరం లేదు కాని చిక్కేమంటే ఆ యుద్ధంలో 'రష్యన్ రౌలే' అనే ప్రమాదకరమైన ఆట ఆడింది ఎవరు? సినిమాలో చూపించినట్టుగా వియత్నామీయులా లేదా ఆ యుద్ధంలో వాస్తవంగా జరిగినట్టు అమెరికన్లా? ఇక్కడ నిజమేమిటంటే వాదనలు తన సౌలభ్యం, స్వార్థ ప్రయోజనాల కోసం రూపొందించబడ్డాయి. వాటికి వాస్తవంతో ఏ ప్రమేయం లేదు.

1986లో అవార్డు పొందిన సినిమా 'ప్లాటూన్' కూడా వియత్నాంలోనే నడుస్తుంది కాని అందులో చూపించినట్టు అమెరికన్ సైనిక కమాండర్ ద్వారా చూపబడిన నైతికత, మానవత్వం జీర్ణించుకోవడం కష్టం. యుద్ధంలో మిత్రుల మరణాన్ని తట్టుకోలేని అమెరికన్ సైనికులు సాధారణ పౌరులను నానా రకాల చిత్రహింసలకు గురిచేస్తుండగా, వారి కమాండర్ వారిని అలా చేయకుండా ఆపి, ఇకపై అలా చేస్తే సహించేది లేదని హెచ్చరిస్తాడని సినిమాలో చూపిస్తారు. మొత్తం మీద ఈ సినిమా అమెరికన్ సైనికుల అకృత్యాలను కప్పిపుచ్చే ప్రయత్నమే చేస్తుంది.

ఇప్పుడు ప్రశ్నేమంటే మొత్తం మీద ప్రపంచం వియత్నాం యుద్ధాన్ని ఎందుకు గుర్తు పెట్టుకుంటుంది? అది అమెరికా పొగరుని అణిచి, శృంగభంగం చేసిన యుద్ధమనేది స్పష్టం. కాని ఆస్కార్ బరిలో విజేతలుగా నిలిచిన సినిమాలు రెండు దీన్ని వెలుగులోకి తీసుకురావు. ఎందుకన్న ప్రశ్నకు జవాబుగా ఒక అమెరికన్ సినిమా దర్శకుడు తన బాధను వ్యక్త పరుస్తూ 'ఇది అమెరికాకు సలుపుతున్న నరం. అసలెవడూ ఈ విషయంపై సినిమా తీయటానికి కాని, చూడటానికి కాని ఇష్టపడడు. అలాంటప్పుడు పురస్కారం ఇవ్వటం అర్థరహితం అనేది స్పష్టం' అంటాడు. నిజానికి అమెరికా ఎప్పుడు తన సరిహద్దు దాటినా 'వియత్నాం యుద్ధం' వంటి ప్రశ్నలు తనని చుట్టుముడతాయి. మధ్య-ప్రాచ్యం నుండి ఆఫ్రికా నియంతల వరకు, ఇరాక్ నుండి ఆఫ్ఘనిస్తాన్ వరకు ఆయుధాల అమ్మకాల నుండి హిరోషిమా హాహాకారాల వరకు, భూగర్భంలో పదిలంగా ఉన్న చమురు నిక్షేపాల నుండి అంతరిక్షపు ఎత్తుల్లో చిట్లిపోతున్న ఓజోన్ పొర వరకు, ఆ దేశం ఎటు చూసినా దానికి వియత్నామే కనబడుతుంది. ఈ సలుపుతున్న నరమే దాన్ని ఈ విషయాలపై సినిమాలు తీయటం నుండి ఆపుతుంది. అది ముడుచుకుపోతుంది. ఎప్పుడైనా ఒక నిర్మాత, దర్శకుడు దీని నుండి బయటకి రావటానికి సాహసిస్తే, ఆస్కార్ నిర్ణాయక మండలి వాడిని చెత్తబుట్టలో పడేస్తుంది. ఇలాంటి పరిస్థితిలో ఆస్కార్ పురస్కారాల జాబితాలో 'అమెరికా వెలుపల అమెరికా జీవితం' ఉండక పోవటం సహజమే అనిపిస్తుంది.

వియత్నాం యుద్ధం మొత్తం మీద హాలీవుడ్ హ్రస్వదృష్టి వైపు వేలెత్తి చూపిస్తుంది. దీనివల్ల దీర్ఘకాలపు ప్రాధాన్యం ఉన్న, ఏదేని ఒక దేశ, సమాజ లేదా పరిశ్రమ భవిష్యత్తు నిర్ధారించగల ఇలాంటి ప్రశ్నల విషయంలో అది గుడ్డిదిగా కనబడుతుంది. ఈ విషయం మీద అమెరికాలో వందల సినిమాలు నిర్మించారు, కాని వాటిలో మొత్తం మీద నిజం చెప్పే సాహసం ఉన్నట్టు కనబడదు. ఇలాంటి ప్రయత్నం ఉన్న కొద్దిపాటి సినిమాలను ఎవరూ చూడటానికి ఇష్టపడరు. ఇది హాలీవుడ్ సినిమా పరిశ్రమ కొరకు భవిష్యత్తు దారి కూడా నిర్ధారించేసింది. ఇరాక్, ఆఫ్ఘనిస్థాన్ యుద్ధాలకు సంబంధించి రగుల్తున్న ప్రశ్నలను పూర్వపక్షం చేస్తూ సాఫల్యంతో ఈ దారిని అది అనుసరించింది కూడా. ఇలా చేయబోయి ఏదేని దేశం, సమాజం, పరిశ్రమ తమ అంధకారమయ భవిష్యత్తు స్క్రిప్టే రాయగలుగుతాయనేది స్పష్టం. ఏదేమైనా ఇక్కడ హాలీవుడ్‌లో 'వియత్నాం యుద్ధం'పై నిర్మించబడిన కొన్ని ఎంపికైన సినిమాల గురించి తెలుసుకోవటం సముచితం. ఇవి 'ఫుల్ మెటల్ జాకెట్', 'ఎపోక్యలిప్స్ నౌ', 'బార్న్ ఆన్ ది ఫోర్త్ జూలై', 'గుడ్‌మార్నింగ్ వియత్నాం', 'వీ ఆర్ సోల్జర్స్', 'ట్రాపిక్ థండర్', 'టైగర్ ల్యాండ్', 'హేయర్', ' ఐ ఆఫ్ ది

ఈగల్', 'ది గ్రీన్ బెరెట్స్', 'కమింగ్ హోమ్', 'ది ఫార్-అఫ్ వార్', 'రెస్క్యూ డాన్'. హాలీవుడ్‌లో తయారైన ఈ సినిమాలు అక్కడ జరిగినవన్నీ చెప్పలేవనేది స్పష్టం, కాని వాటి ద్వారా మీకు ఆ యుద్ధం గురించి కొంత అంచనా కట్టగల వీలుంటుంది. వియత్నాం సినిమా పరిశ్రమ అంత అభివృద్ధి చెందినది కాదు కనుక, ఆ యుద్ధం సమయంలో దానికి అది సాధ్యం కూడా కాదు కనుక, ఈ విషయంపై అక్కడ తయారైన సినిమాల కొరత చాలా కనబడుతుంది. ఆ సమయంలో వియత్నాంలో తయారైన సినిమాలు కూడా దక్షిణ వియత్నాంలోనే తయారయ్యాయి. వాటిలో కూడా ఈ ఏకపక్ష ధోరణే కనబడుతుంది. కాకపోతే అక్కడ తరువాత కాలంలో తయారైన 'డాక్యుమెంటరీ' సినిమాల్లో దీని గురించి కొంత కుదురైన ఛాయలు కనబడతాయి. కాని ఇంకా ఈ విషయం మీద చేయవలసిన పని చాలానే మిగిలి ఉంది.






# 6

# ప్రజల స్వామ్యమా,
# నియంతల కుట్రా?

రెండవ ప్రపంచ యుద్ధం దగ్గర నుండి సోవియట్ పతనం వరకు కథ ఒక ప్రచ్ఛన్న యుద్ధపు తికమక ఎత్తుగడల కథ. ఎవడు మిత్రుడు, ఎవడు శత్రువు తెలుసు కోవటం కూడా కష్టమైనంత ఎత్తుగడల కథ. మీకు సాయం చేస్తానని గొప్పగా చెప్పినవాడే మీ ఇంటికి నిప్పుపెడుతూ ఉంటాడు. సమతూకం నిలుపుకునే పేరుతో ప్రపంచంలోనే అతి క్రూరమైన నాయకులను పెంచి పోషించటం జరుగుతుంది. ఈ పూర్తి కాలంలో అమెరికా ఏ నియంతలకు మద్దతు ఇచ్చిందని మీరు పరిశీలిస్తే, ఆ దేశం ప్రజాస్వామ్యానికి గొప్ప ప్రతినిధా లేదా నియంతల నేస్తమా అనేది తేల్చుకోవటం మీకు చాలా కష్టమైపోతుంది ఎందుకంటే అది ఆ రెండూ ఏక కాలంలో కాజాలదు కనుక. మనం దాని సొంత ఖండం నుంచే మొదలెడదాం. 1930–40 తరువాత నుండి ఆ శతాబ్దం ఆఖరు వరకు ఈ మహత్తరమైనదని చెప్పుకోబడిన దేశం తన పొరుగు దేశాలను ఒక్కటంటే ఒక్క ఏడాది కూడా ప్రశాంతంగా బతకనీయ లేదంటే మీకు ఆశ్చర్యం వేస్తుంది. సైనిక, సైనికేతర చొరబాటు ద్వారా అది ఇంచుమించు దక్షిణ అమెరికా ఖండాన్ని ఈ కాలంలో తగలబెడుతూనే ఉంది. మత్తు పదార్థాల ప్రమాదకరమైన ఆట ఆడే నియంతలను అది పోషించింది. వీరు తమ దేశాల ప్రజలను ఆకలిదప్పులకు వదిలేసి ఆయుధాల సేకరణలో నిమగ్నమై ఉన్నారు ఈ కాలంలో తమ దేశాలను అన్ని విధాల అడుగంటుకునేలా చేశారు.

నికరాగువాలో గార్సియా, గ్వాటేమాలలో మోంటే, గార్సియా, ఎల్‌సాల్వెడార్‌లో సైనిక జుంటా, హోండురాస్‌లో అరేలానో కోరోడోవా, పనామాలో తోర్జోస్, సైనిక జుంటా, చిలీలో పినోచే, అర్జెంటీనాలో విదేలా, వెనిజులాలో మార్కస్ పేరేజ్, పెరూలో ఫూజిమెరి, హైతీలో దువాలియర్ , సైనిక జుంటా, బొలివియాలో ఓర్డునో, సువారేజ్, బ్రెజిల్‌లో బ్యాంకో, క్యూబాలో బతిస్తా లాంటి నాయకులను వెన్ను తట్టి అది తన ప్రయోజనాలను సాధించుకుని ఉండొచ్చు గాక. కాని ప్రపంచంతో పాటు ఈ దేశాల దృష్టిలో దాని చిత్రం ఒక పీడకుడిగానే నిలుస్తుంది. నియంతలతో దాని స్నేహం కథ కేవలం ఆ ఖండం వరకే పరిమితం కాదు. అది ఆఫ్రికా, ఐరోపా, ఆసియా వరకు విస్తరించినట్టు కనబడుతుంది. ఆఫ్రికా పరిస్థితి ఇంకా భయంకరంగా కనబడుతుంది. కరువు, పేదరికం, ఆకలి వంటి దౌర్భాగ్యపు సమస్యలకు తోడు విభిన్న జాతులు, తెగలు పరస్పర దాడులతో ఆ ఖండం రక్తసిక్తమైంది. అక్కడి నదులను వారు ఎప్పుడూ తెల్లగా ఉండనీయలేదు. అమెరికా నాయకత్వంలోని పశ్చిమ దేశాల ప్రభుత్వాలు, బహుళజాతి కంపెనీలు అక్కడి ఖనిజాల లూటీలో పాల్గొనకపోతే ఈ మారణహోమం, ఈ దౌర్భాగ్యం ఇంత ఘోరంగా ఉండేవి కాదు. దీనంతటికీ, ఆ ఖండం వెనకబాటు మనస్తత్వం, సంస్కృతి కారణ మనిపించినా, వాస్తవాలను పరిశీలించినప్పుడు, అభివృద్ధి చెందిన దేశాలు తన స్వార్థ ప్రయోజనాల కోసం ఆ పరిస్థితులను అలాగే కొనసాగించటంలో తమదైన నికృష్టమైన పాత్ర పోషించాయని స్పష్టమౌతుంది. ఆఫ్రికాలో అతి క్రూర పాలకులు, నాయకులందరు అమెరికాకు మిత్రులుగా కనబడటం యాదృచ్ఛికం కాదు.

జైరేలో మొబుతో, సోమాలియాలో మో. బారే, నైజీరియాలో బాబంగిదా, అబాచా, కాంగోలో లారెంట్ కబీలా, మొరాకోలో హసన్, ట్యునీషియాలో బెన్ అలీ, ఈజిప్టులో అన్వర్ సాదాత్, హోస్నీ ముబారక్, రోడేసియాలో ఇయాన్ స్మిత్, దక్షిణ ఆఫ్రికాలో బోథా, కెన్యాలో డేనియల్ అరబ్ మోయి, ఇథియోపియాలో హేలే సలాసీలతో పాటు లైబీరియా, మలావి, టోగో, ఐవరీ కోస్ట్ వంటి దేశాల వివిధ నియంతలు ఆయా సమయాల్లో అమెరికా మిత్రుల జాబితాలో శోభిల్లుతున్నారు (లేదా శోభిల్లారు). వజ్రాలు, బంగారం, వెండి సహా ప్రపంచంలోనే అతి విలువైన ఖనిజాల గనులపై ఈ నియంతల మద్దతుతో బహుళజాతి కంపెనీల కబ్జా కొనసాగుతోంది. వాటి వెలుగు జిలుగులో మునిగిన ప్రపంచం వీటన్నింటి వెనక ఆ ఖండంలో ఎంత ఘోరమైన రక్తపాతం జరిగిందో తెలుసుకోనే పరిస్థితిలో లేదు. కొద్దిగా ఎక్కువగానో లేదా తక్కువగానో ఆసియా పరిస్థితి కూడా

అలాగే ఉంది. ఇక్కడ కూడా ఇండోనేషియాలో సుహార్తో, వియత్నాంలో దాని మద్దతుదారులైన అందరు పాలకులు, సింగపూర్‌లో లీ, తజకిస్తాన్‌లో రహ్మోనోవ్, కజకిస్తాన్‌లో నజరబాయేఫ్, ఉజ్బెకిస్తాన్‌లో కరీమోర్, తుర్క్‌మనిస్తాన్‌లో నియాజోవ్, ఫిలిపీన్స్‌లో మార్కోస్, దక్షిణ కొరియాలో ఇంచుమించు అందరు పాలకులు, కంబోడియాలో పోల్ పాట్, ఫిజీలో రబూకా, పాకిస్తాన్‌లో అయూబ్, యాహ్యా, జియాల నుండి ముషారఫ్ వరకు, బంగ్లాదేశ్‌లో ఇర్షాద్, ఇరాన్‌లో షా, ఇరాక్‌లో సద్దామ్ హుస్సేన్, జోర్డాన్‌లో షా హుస్సేన్, టర్కీలో ఎజల్, కువైట్‌లో షేక్ జబీర్ అల్ సబా, సౌదీ అరేబియాలో అమీర్ అబ్దుల్ అల్ సయేద్ సహా ఇతర షాలు, అమీర్లు, సైనిక జనరల్స్‌తో చేసిన అమెరికా స్నేహాలకు మొత్తం మీద ప్రపంచం ఎంతో మూల్యం చెల్లించాల్సి వచ్చింది.

యావత్ అరబ్బు ప్రపంచం నేడు ఏ సార్వభౌమ అధినాయకులను ప్రజా తిరుగుబాటు ద్వారా సవాలు చేస్తున్నదో, ఆ అధినాయకులను పెంచి పోషించి, వారి ప్రజా వ్యతిరేక విధానాలకు ఊపిరులూదిన వారు హాలీవుడ్ సినిమా పరిశ్రమ ఉన్న అమెరికాలోనే ఉంటారు. రేయింబవళ్ళు ప్రజాస్వామ్యం జపం చేస్తూ దాని మాటున ప్రపంచమంతటిపై పెత్తనం చేసే అమెరికా దేశం ఈ నియంతలు, ఏకాధిపత్యవాద పాలకులు అధికారంలో ఉంటేనే తనకు ప్రయోజనమని భావిస్తుంది. అది ఇక్కడి ప్రజలు ప్రజాస్వామ్య పగ్గాలు పట్టుకోవటమనే భావనకే వణికిపోతుంది. అందుకే నేడు ఈ దేశాల్లో ఒకటి తరువాత ఒకటిగా ప్రభుత్వాలు ప్రజల ముందు మోకరిల్లుతూ ఉంటే దానికి పాము కాటేసినట్టు అనిపిస్తున్నది. ప్రజాస్వామ్యపు గంటలు మోగుతున్నట్టు కనబడాలి కాని వినపడకుండా చేయాలనే భ్రమలో అది ఇప్పుడు పడిపోయింది. ఆస్కార్ పురస్కారాల జాబితా ఈ 'నూనె గానుగ'ను చూసీచూడనట్టు జరిగిపోతుంది. ఎందుకంటే ఇందులో సగం నూనె, సగం క్రూరత్వపు గాథ ఉన్నదని దానికి తెలుసు. వియత్నాం యుద్ధం నుంచి సంక్రమించిన మౌనాన్ని ఇక్కడ కూడా తెలివిగా పాటిస్తున్నారు. ప్రచ్ఛన్న యుద్ధం తరుణంలో ప్రపంచం ఎంత వెనక్కి నెట్టబడింది, కొత్తగా స్వాతంత్ర్యం పొందిన దేశాలు ఎలా నష్టపోయాయో చరిత్రే సాక్ష్యం.

ప్రచ్ఛన్న యుద్ధపు ఈ కాలానికి సంబంధించి హాలీవుడ్‌తో పాటు ప్రపంచంలో ఇతర ప్రాంతాల్లో కూడా వందల సినిమాలు నిర్మించబడినప్పటికీ, వాటిలో ఏకపక్ష దృష్టి కనబడుతుంది. ఉదాహరణకి బాలీవుడ్ సినిమాల్లో రష్యన్ సైనికులు ముష్కరులని, సభ్యత మానవీయత లేనివారని, అలాగే అక్కడి సమాజం ప్రభుత్వ దమనకాండకు విలవిలలాడి

పోతున్నదని చూపించబడుతుంది. అదే సమయంలో రష్యాలో సినిమాలు అమెరికా సైనికులు మహిళలపై అత్యాచారాలు జరుపుతారని, నగరాల్లో జనావాసాలపై బాంబులు వేస్తారని, మొత్తం మీద అమెరికా సమాజం నైతిక స్థాయి ఇలా దిగజారి పోయినదని చూపిస్తాయి. హాలీవుడ్‌లో దీనిపై నిర్మించిన కొన్ని సినిమాలు ఇవి: 'డాక్టర్ స్ట్రేంజ్ లవ్', 'ది థర్డ్ మ్యాన్', 'ఎపోకోలిప్స్ నౌ', 'కిస్ మి డెడ్లీ', 'ది ఐరన్ జాయింట్', 'ది బెడ్‌ఫోర్డ్ ఇన్సిడెంట్', 'వరల్డ్ వార్', 'ఫెయిల్ సేఫ్', 'ది రెడ్ డాన్', 'రష్యన్స్ ఆర్ కమింగ్', 'థర్టీన్ డేస్'. అలాగే సోవియట్ రష్యాలో 'ఇన్వేజన్ యుఎస్ఏ', 'ది డే ఆఫ్టర్', 'రెడ్ డాన్', 'అమెరికా' లాంటి కొన్ని సినిమాలు తీశారు. కొన్ని దశాబ్దాల వరకు ప్రపంచాన్నే నిశ్చింతగా ఉండకుండా ఉండేలా చేసిన ఈ సంఘటనపై ఆస్కార్ పూర్తి జాబితా మౌనం వహించటం చాలా దురదృష్టకరమనే చెప్పాలి. 'థ్రిల్లర్', 'గూఢచారి' సినిమాల కోట అయిన హాలీవుడ్ వహించిన ఈ మౌనం కచ్చితంగా యాదృచ్ఛికం కాదనాలి, ఎందుకంటే ఈ విషయంలో నోరు విప్పటం అంటే తను దేశం బండారం మరింతగా బట్టబయలవుతుందని దానికి తెలుసు.



7

# మరీ అంత దూరం ఏముంది!

ఈ జాబితాలో ఇరాన్-ఇరాక్‌తో సహా అరబ్బు-ఇజ్రాయిల్, సోవియట్-ఆఫ్ఘాన్ ఘర్షణ కూడా సరిగా కనిపించదు. ఈ యుద్ధాలు అమెరికాకు దూరంగా, వేరే దేశాల మధ్య జరిగినవి అయినా అమెరికా ఈ దేశాలకు భౌతికంగా ఉన్నంత దూరంగా వాస్తవంలో లేదనేది చరిత్ర చెబుతుంది. ఇరాన్‌లో ఇస్లామిక్ విప్లవం తరువాత, షా అధికారం నుండి తొలగించబడ్డాక కొద్దికాలానికే దానికి తన పొరుగున ఉన్న ఇరాక్‌తో ఘర్షణ మొదలయింది. షా కాలం నాటి ఇరాన్ అమెరికాకు మిత్ర రాజ్యంగా ఉండేది. అప్పుడు అక్కడి ప్రజల జీవితం దుర్భరంగా ఉండేది. అలాంటప్పుడు విప్లవం తరువాత షాతో సహా అమెరికా పట్ల కూడా ఇరాన్‌లో కోపం ఉండటం సహజమే. ఇది అమెరికాకు త్వరగానే అర్థమయిపోయింది. అది అలాంటి పరిస్థితి కల్పించటానికి, అందులో చిక్కుకుని ఇరాక్ తగలబడిపోవడానికి అన్ని విధాల ప్రయత్నం కూడా చేసింది. ఇరాన్ పొరుగు దేశమైన ఇరాక్ సైనిక పాలకుడు, నియంత సద్దాం హుస్సేన్‌పై వల వేసింది. ఇరాక్‌కు అమెరికా ఆర్థిక, సైనిక సాయమందించింది. గల్ఫ్ దేశాల నడుమ యుద్ధం దాదాపు పదేళ్ళు సాగింది. ఆ తర్వాత ప్రపంచంపై అమెరికా అధిపత్యం నిర్ణయాత్మకంగా

ఖాయమయిన తరువాతే ఈ యుద్ధం ముగిసింది. ఈ యుద్ధం ముగిసిన కొద్దికాలానికే తన విధానాల ద్వారా పుట్టుకొచ్చిన భస్మాసురుడు 'సద్దాం హుస్సేన్'తోనే, ఆయన మరో అమెరికా తొత్తు దేశమైన కువైట్‌ను కేవలం నాలుగు గంటల్లోనే ఆక్రమించుకోడం కారణంగా, అమెరికా తలపడాల్సి వచ్చిందనేది వేరే విషయం. తరువాత ఇరాక్ యుద్ధం అధ్యాయంలో దీని గురించి వివరంగా తెలుసుకుందాం.

హాలీవుడ్‌లో ఈ విషయంపై సినిమాలు ఇంచుమించు లేవు. కాకపోతే ఇరాన్, ఇరాక్‌లలో ఇలాంటి సినిమాలు కొన్ని నిర్మించబడ్డాయి. వీటి ద్వారా ఆ కాలాన్ని అర్థం చేసుకోవటానికి వీలుంటుంది. ఇరాన్‌లో 'ది అవుట్ కాస్ట్', 'ది లిటిల్ స్ట్రేంజర్', 'గిలానే', 'ఎనేమర్డ్ ఆఫ్ లవ్', 'రికగ్నిషన్', 'లివింగ్ ఇన్ ది క్లౌడ్స్', ఇరాక్‌లో 'ది ఫ్లెమింగ్ బర్డ్స్', 'సీ క్లేమర్', 'కిలోమీటర్ జీరో' వంటి కొన్ని ఇతర సినిమాలు ఈ దిశగా జరిగిన సహేతుకమైన ప్రయత్నంగా పరిగణించాలి.


అరబ్బు– ఇజ్రాయిల్ సంఘర్షణ కథలో అమెరికా ప్రమేయం, అసక్తి ఇంతకంటే లోతైనదిగా, పాతదిగా కనబడుతుంది. ప్రపంచ పటం నుండి ఒక దేశంగా పాలస్తీనా కనుమరుగవటం, దాన్ని ఇజ్రాయిల్ కబళించడానికి జరిగిన కుటిల ప్రయత్నాల వెనక, ప్రజాస్వామ్యం గొప్పతనం గురించి పాటలు పాడే, నిరంతరం మానవాధికారాల గురించి బూటకపు బీరాలు పలికే ఈ ప్రభుత్వాలే ఉన్నాయి. అవి అప్పుడప్పుడు తమ ఈ గొప్పతనం చాటుతూ ప్రపంచాన్నే సిగ్గు పడేలా చేశాయి. 1948, 1967 నుండి ఇప్పటి వరకు అమెరికా నాయకత్వంలో పశ్చిమ దేశాల ఈ గొప్ప ప్రభుత్వాలు ఎలాగైతే హింస, రక్తపాతం ఆట ఆడాయో, దానిపై హాలీవుడ్ పరిశ్రమ మౌనం పాటించటం యాదృచ్ఛికమేమీ కాదు. ఈ విషయంలో అమెరికా ఇప్పటి వరకు చేసినదాన్ని చూపించే సాహసం సినిమా పరిశ్రమకు లేదు. ఏదైతే చూపించాల్సి ఉందో అది చూపించాలన్నా ప్రమాదాలు కూడా ఉన్నాయి. అంటే మొత్తం మీద హాలీవుడ్‌లో ఈ విషయంపై సుదీర్ఘ మౌనం రూపంలో

పూర్తి అంగీకారమే కనబడుతుంది. ఇక పాలస్తీనాకి వస్తే, దానికి తన భూమే లేదు, అలాంటప్పుడు సినిమా పరిశ్రమ ఎక్కడ నుండి వస్తుంది. కాని 'డాక్యుమెంటరీ' సినిమాలు ప్రపంచ స్థాయిలో ఇలాంటి కొరతను పూరిస్తూ తమ ఉపయోగాన్ని చాటుకున్నాయి. ఈ విషయాన్ని సమగ్రంగా అర్థం చేసుకోవాలంటే ఈ 'డాక్యుమెంటరీ' సినిమాల సహాయం తీసుకోవాలి.

వీటిలో కొన్ని సినిమాలు ఇవి:- 'బియాండ్ ది వాల్స్', 'గాజాఘెట్టో', 'ఆన్ ది ఎడ్జ్ పీస్', 'ప్రామిసెస్', 'గాజా స్ట్రిప్', 'డివైన్ ఇన్టర్వెన్షన్', 'పర్సనా నాన్ గ్రాటా', 'పీస్ ప్రాపగండా అండ్ ప్రామిస్డ్ ల్యాండ్', 'డెత్ ఇన్ గాజా', 'మై డియరెస్ట్ ఎనిమీ', 'ది స్మైల్స్ ఆర్ క్లోజ్డ్ ఇన్ హార్ట్నెస్', 'వెస్ట్ బ్యాంక్ స్టోరీ', 'ప్యారడైజ్ నౌ', 'ది ల్యాండ్ ఆఫ్ సెట్లర్స్', 'ఎన్‌కౌంటర్స్', 'ది మేకింగ్ ఆఫ్ మార్టీ ర్స్', 'ఆక్యుపేషన్-101', 'వాల్ట్జ్ విథ్ బశీర్'.

ప్రచ్ఛన్న యుద్ధకాలపు రహస్య ఒప్పందాలు తరువాత కాలంలో సైనిక ఒప్పందాల క్రింద మారుతూ వచ్చాయి. ఆఫ్ఘనిస్తాన్‌లో సోవియట్ యూనియన్ సైనిక ప్రవేశం ఈ రహస్య ఒప్పందాల ఫలితమే. అమెరికాకు వియత్నాంలో ఎదురైన చేదు అనుభవమే ఆఫ్ఘనిస్తాన్‌లో సోవియట్‌కు ఎదురైంది. వియత్నాం యుద్ధం చూసిన తరువాత కూడా, ఏదైతే అసలు చేయకూడదో అదే సోవియట్ యూనియన్ చేసింది. దానికి మూల్యం చెల్లించింది. ఇంతకంటే అవివేకం ఇంకేముంటుంది. ఆస్కార్ విజేత సినిమాలు ఈ విషయంలో మౌనంగా ఉన్నా హాలీవుడ్ ఆశ్చర్యకరంగా దీన్ని సినిమాలో బంధించడానికి చాలా ఉబలాటపడింది. కాకపోతే 'బీస్ట్ ఆఫ్ వార్', 'రాంబో', 'కైట్ రన్నర్', 'బ్లడ్ అండ్ గిఫ్ట్' లాంటి పదుల కొద్దీ సినిమాలు కలిసి కూడా, ఎదురుదెబ్బ తిన్న దేశంలో నిర్మించిన కొద్ది సినిమాలకు దీటు రాలేకపోయాయి. అక్కడ 'నైన్త్ కంపెని', 'కన్ఫెషన్', 'ఆఫ్ఘన్ బ్రేక్‌డౌన్', 'పెషావర్‌వాల్' లాంటి కొన్ని సినిమాలు తీశారు, వీటిలో రష్యా సమాజ అంతర్మథనం కనిపించటమే కాక సినిమాకీ, ప్రచారానికి చాలా తేడా ఉంటుందని, మంచి సినిమాల

ద్వారానే మనం మన దేశ, సమాజ మనోగతాన్ని సక్రమంగా ప్రపంచం ప్రజలకు చేరవేయగలమంటూ హాలీవుడ్‌కు వాటిలో గుణపాఠం కూడా ఉన్నది.






# 8

# ప్రపంచాధిపత్యమా లేక యుద్ధ మనోవికారమా

అగ్రరాజ్యంగా సోవియట్ యూనియన్ పతనమై ఒక దేశంగా ముక్కలైపోయిన తరువాత 1990 దగ్గరకొచ్చే సరికి ఏ ఏకధ్రువ ప్రపంచం ఆవిర్భవించిందో, నిస్సందేహంగా దాని నాయకుడిగా అమెరికానే చూడటం జరుగుతుంది. దశాబ్దాల నుండి ఈ పదవి కోసం వెంపర్లాడుతున్న అమెరికాకి కూడా దీన్ని స్వీకరించటానికి ఏ జంకూ లేదనేది స్పష్టం. కొద్ది కాలానికే ఈ నాయకత్వ పాగా దాని తలకి 'పెదరాయుడి అహంకారాన్ని' ఎక్కించిందనేది స్పష్టమవటం మొదలౌతుంది. ఏ విధంగా చూసినా ఇది, బలహీనులకు మద్దతు, ప్రచ్ఛన్న యుద్ధకాలపు జుగుప్సాకరమైన పోటీ తరువాత దేశాల మధ్య సౌహార్ద వాతావరణం నెలకొల్పే బాధ్యత తీసుకోడం అసలు కాదు. ఈ పెదరాయుడితనాన్ని బాహాటంగా ప్రదర్శించటానికి వీలుగా దాని పాత సహచరుడు, ఇరాక్ నియంత సద్దాం హుసేన్ ద్వారా త్వరలోనే అది ఈ అవకాశం వినియోగించుకోడం జరుగుతుంది. ధనం, బలం పుంజుకోవటానికి జాగా వెతుకుతున్న కొందరు అరబ్బు నియంతల ఆకాంక్ష, చమురు రాజకీయాల ఫలితంగా ఇరాక్ ద్వారా కువైట్‌పై 1990లో దాడి చేసి కబ్జా చేసుకోవటం జరుగుతుంది. ఒకప్పుడు ఇరాన్-ఇరాక్ యుద్ధంలో అమెరికా కోరినట్టు ఇరాక్‌కు పెద్ద ఎత్తున ఆర్థికంగా మద్దతు ఇచ్చిన కువైట్, సౌదీ అరబ్బులే. అమెరికా పావుగా ఇరాన్‌తో తలపడటానికి పనికి వచ్చిన సద్దాం ఆ యుద్ధం తరువాత, కువైట్




ఆక్రమించుకుని అమెరికా పాలిట భస్మాసురుడిలా మారాడు.

సుమారు ఆరు నెలల తరువాత అమెరికా ద్వారా ఇరాక్‌పై నేరుగా దాడి, సద్దాంని కువైట్ నుండి వెనక్కి వెళ్ళేలా బలవంతం చేయటం జరుగుతుంది. కాని మొత్తం మీద ఇది యుద్ధం నుండి చిరు 'సాధనే', దాని దీర్ఘకాల లక్ష్యాలు వేరేవి, చాలా పెద్దవి. దీనివల్ల అమెరికా సైనిక శక్తి భౌతికంగా ప్రదర్శించ బడుతుంది, దాని ఆయుధాల మార్కెట్ విస్తృతమవుతుంది. భారీ చమురు నిల్వలపై ఏకఛత్రాధిపత్యం పదిలపర్చు కోవటం జరుగుతుంది. తన సత్తా చూడండని ప్రపంచానికి సంకేతాలు పంపటం, మొత్తం మీద భయోత్పాత వాతావరణంలో తన పెత్తనాన్ని అంగీకరించేట్లు చేసుకోడం జరుగుతుంది. 'బుష్ సీనియర్' హయాంలో మొదలైన ఈ యుద్ధం సుమారు ఒక దశాబ్దం తరువాత ఆయన తనయుడు 'బుష్ జూనియర్' ద్వారా ముగింపుకి తేబడుతుంది, ఒక దేశంగా ఇరాక్‌ను దుంపనాశనం వైపు నెట్టేయడం జరుగుతుంది. తన శత్రువులతో, తనకు అడ్డొచ్చిన వాళ్ళతో అమెరికా ఎలా వ్యవహరిస్తుందో, ఈ ఇరాక్ యుద్ధం ద్వారా ప్రపంచమంతటికీ సంకేతాలు వెళ్లడం జరుగుతుంది. ఇరాక్ అణు, రసాయనిక, జీవ ఆయుధాలను రహస్యంగా తయారు చేస్తున్నదని, మానవాళిని కాపాడటానికి దానికి ఇలాంటి ఆయుధాలు లేకుండా చేయటం తప్పనిసరని చెప్పి యుద్ధం మొదలెట్టడం జరుగుతుంది.

'ఐక్య రాజ్య సమితి'ని తన కీలుబొమ్మగా వాడుకుంటూ ఆయా రంగాల్లో నైపుణ్యం ఉన్న అన్ని రకాల పరిశీలక బృందాలను ఇరాక్‌లోకి పంపటం జరుగుతుంది. ఎప్పుడైతే ఏమీ దొరకలేదో, ఇరాక్ ప్రపంచం నుండి ఈ సమాచారమంతా దాచి పెడుతున్నదని చెప్పి దాడి చేయటం జరుగుతుంది. యుద్ధం ముగిసిన ఒక దశాబ్దం తరువాత ఒరిగిందేమంటే ఇరాక్ అగ్నిగుండంగా మారింది. అడుగడుగునా అక్కడ బాంబులు, మందు పాతరలు




పేల్చటం జరిగింది. ఐదు లక్షలకు పైగా జనం వీటికి బలైపోయారు. దాని దేశాధినేతను ఉరి తీయటం జరిగింది. అయినా కాని ఆ రహస్య ఆయుధాల నిల్వల రహస్యం అలాగే మిగిలి పోయింది. వాటిని ఆకాశం మింగేసిందో లేక భూమి తినేసిందో! కాకపోతే అమెరికా మాత్రం తన 'మిషన్' పూర్తి చేసుకుని అక్కడి నుంచి ఇంచు మించు బిచాణా ఎత్తేసింది.

ఈ అంతులేని కారుణ్య, దుర్భర గాథని విడిచిపెట్టి మనం మళ్లీ సినిమాల వైపు మళ్ళుదాం. ఈ రెండు దశాబ్దాల్లో హాలీవుడ్‌లో మామూలుగా ఐతే చాలా సినిమాలు నిర్మించబడ్డాయి, కాని 'హర్ట్ లాకర్' మినహా ఇంకే సినిమాకి ఆస్కార్ జాబితాలో స్థానం లభించలేదు. 2009లో ఆస్కార్ విజేత సినిమా 'హర్ట్ లాకర్' ద్వారా ఇక్కడ మౌనం వీడటం జరిగింది, ఆ సినిమా చూసి యుద్ధంతో అలమటిస్తున్న, అడుగడుగునా మందు పాతరలు, విస్ఫోటనాలు పరిచి వేయబడిన ఒక దేశంలో బాంబు నిరోధక బృందం ఎలా పనిచేస్తుందో మీరు తెలుసుకుంటారు. క్యాథరీన్ బాయిగ్లో దర్శకత్వం వహించిన ఈ సినిమా 2004 నుంచి నడిచిన ఇరాక్ కథ చెబుతుంది, అందులో బాంబు నిరోధక బృందపు ముగ్గురు సభ్యులు 'జేమ్స్, స్యాన్‌బోర్న్, ఉల్డ్రీజ్' ప్రతి క్షణం తమ ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని పని చేయటానికి నియుక్తులవుతారు. ఈ యుద్ధంలో వాడబడిన మానవ బాంబుల పాశవిక పద్ధతులను తల్చుకుంటేనే ఒళ్ళు గగుర్పొడుస్తుంది. ఒక మనిషి శరీరం అంతటా బాంబులు చుట్టేసి అతన్ని బజారులో వదిలేయటం జరుగుతుంది, అతడు గిలగిల కొట్టుకుంటూ తిరుగుతూనే ఉండిపోతాడు, అతడిని కావాలన్నా రక్షించలేం. పెద్ద సంఖ్యలో జనాలని

లక్ష్యంగా చేసుకోటానికి, ఇంకో పిల్లాడిని చంపేసి వాడి మృతదేహం పేలుడు పదార్థాలు నింపేయటం జరుగుతుంది. ఇలాంటి ఎన్నో దృశ్యాలతో ఆ సినిమాలో యుద్ధం తాలూకు ఈ పార్శ్వాన్ని నైపుణ్యంతో చూపిస్తారు, కాని ఇలాంటి దృశ్యాల వరకు పరిస్థితి ఎందుకు వచ్చింది అనే దానికి జవాబు లేదు. ఆ దేశాన్ని అలాంటి పరిస్థితిలోకి నెట్టేసిన కారణాలేమిటి? ఈ స్క్రిప్టు ఆధారంగా మీరు ఇరాక్ యుద్ధం మూల కథను పట్టుకోగలరా? ఒక మూర్ఖపు కుమారుడు క్రూరుడైన తన తండ్రి మొదలపెట్టిన ఈ యుద్ధాన్ని ముగింపుకి తీసుకొచ్చే పేరిట లక్షల మందిని బలిగొన్నాడని మీరు తెలుసుకోగలరా? ఇరాక్ యుద్ధం ఒక దేశంతో పాటు ఒక వ్యక్తి అహంకార తృప్తికి ఒక నిదర్శనం, 'హర్ట్ లాకర్' సినిమా ఈ విషయం జోలికే పోదు.

జోర్డాన్, కువైట్లలో ప్రత్యేకంగా తీయబడిన సినిమా 'హర్ట్ లాకర్' గురించి పెద్ద విమర్శ ఏమంటే మొత్తం మీద ఇది అమెరికా సైన్యం కోసం ఒక 'రిక్రూటింగ్ వెహికిల్ ' గానే రుజువైంది. అదే సమయంలో, దేన్నైతే తెలుసుకోపోతే ఈ కిరాతకాన్ని కూడా అర్థం చేసుకోలేమో అది ఆ మూల ప్రశ్న విషయంలో 'డియర్ హంటర్', 'ప్లాటూన్' లాగే తెలివిగా మౌనం పాటిస్తుంది.

ఈ సినిమా కాకుండా హాలీవుడ్‌లో ఇరాక్ యుద్ధంపై వేరే కొన్ని సినిమాలు కూడా తీశారు. వీటిలో ముఖ్యమైనవి : 'హోం ఆఫ్ బ్రేవ్' (2006), 'ది వార్ టేప్స్' (2006), 'కంట్రోల్ రూం' (2004), 'గ్రేస్ ఈజ్ గాన్' (2007), 'స్టాప్ లాస్'(2008), 'ది మెసెంజర్' (2009), 'నో ఎండ్ ఇన్ సైట్' (2007), 'ఇన్ ది వ్యాలీ ఆఫ్ ఇలాహ్' (2007), 'స్టాండర్డ్ ఆపరేటింగ్ ప్రొసీజర్' (2008). కాని ఈ సినిమాల్లో రెండే విషయాలు ముందుకొస్తాయి. ఒకటి అక్కడి విపరీత పరిస్థితుల్లో అమెరికా సైనికులు ఎలా వీరత్వం ప్రదర్శిసారన్నది కాగా, రెండోది యుద్ధంలో ఎంతో ఉత్సాహం, పోరాట పటిమ చూపించి ఇంటికి తిరిగి వెళ్ళిన తరువాత వారిలో ఉత్పన్నమైన మానసిక రుగ్మతలు. ఇక్కడ రెండు ప్రశ్నలు ఉద్భవిస్తాయి. అమెరికా మరలా మరలా యుద్ధ వాతావరణం ఎందుకు సృష్టిస్తోంది? రెండోది, ఈ సైనికులు యుద్ధరంగంలో ఇంత కర్కోటకులు, అమానుషులు ఎలా అయిపోతారు? హాలీవుడ్‌లో తయారయ్యే సినిమాలు ఈ విషయాలపై దృష్టి పెట్టుంటే,





తమ దేశం గురించి సినిమా తీయటానికి కాస్త మెరుగైన ఇతివృత్తాలు దొరికేవి. అప్పుడు వారి దేశం కూడా ఆ దిశగా కాస్తన్నా మారి ఉండేది.

‘ట్యాక్సీ టు డార్క్ సైడ్’, ‘ఫారెన్‌హీట్ 9/11’, ‘గ్రీన్ జోన్’, ‘మై కంట్రీ, మై కంట్రీ’, ‘ది గ్రౌండ్ ట్రూత్’, ‘షాడో ఇన్ పారడైజ్’, ‘కాన్‌స్పిరసి’, ‘ఇరాక్ ఇన్ ఫ్రాగ్మెంట్’ లాంటి కొన్ని వేరే సినిమాలను కూడా కలిపి చూసినప్పుడు బహుశా ఆ యుద్ధం తాలూకు,

ప్రపంచం తెలుసుకోవలసిన, అర్థం చేసుకోవలసిన దృశ్యం స్పష్టం అవగలదు. ఈ విషయం కోసం మనం ఫీచర్ ఫిల్ముల కంటే డాక్యుమెంటరీ ఫిల్ముల మీదే ఆధారపడాల్సి వస్తుంది. ఎందుకంటే ఇరాక్‌లో సినిమా పరిశ్రమ ఇంచుమించు అంతరించిపోయింది, సమీప భవిష్యత్తులో అది కోలుకుంటుదనే ఆశ కూడా చాలా తక్కువే. ఆ యుద్ధ పీడిత పక్షం గురించి తెలుసుకోకుండా మనం స్వతంత్రంగా ఒక అభిప్రాయానికి రాలేమనేది స్పష్టం. నజఫ్, కర్బలా లాంటి పవిత్రమైన చారిత్రక నగరాలను యుద్ధం ఎలా కాలరాసిందో, ప్రకృతి వనరులను లూటీ చేయటానికి ఏ విధంగానైతే వాతావరణంతో ఆడుకోవటం జరిగిందో, తన స్వార్థం కోసం ఇరాకీ సమాజంలో మత, జాతిపరమైన అంతరాలను ఎలా పెంచటం జరిగిందో, మొత్తం మీద ఒక భయంకరమైన అపనమ్మకంతో కూడిన భద్రతా రాహిత్య వాతావరణాన్ని సృష్టించారో, వీటన్నిటితో సహా పెద్ద సినిమాలు, ముఖ్యంగా హాలీవుడ్ బిగ్ సినిమా విస్మరించిన, ఆ లోతైన మూలాల్లోకి కూడా డాక్యుమెంటరీ సినిమాలు తొంగి చూడగలవు.








# 9

# మీతోటే, మీకు వ్యతిరేకం కూడా

ఈ శతాబ్దం 9/11 సంఘటనతో ఆరంభమైంది. అమెరికా మొదటిసారిగా ఒకప్పుడు తానే నాటిన టెర్రరిజం వృక్షం తాలూకు ఫలం నేరుగా రుచి చూసింది. 'వరల్డ్ ట్రేడ్ సెంటర్' ఆకాశహర్మ్యాలు రెండూ కూలిపోయి, వేలకొలది అమాయకులు అకాల మృత్యువాత పడినప్పుడు, ఈ రాక్షస నీడ ఏ విధంగా ప్రపంచాన్ని కమ్ముకుంటోంది అనే భయంకరమైన వాస్తవం దానికి తెలిసింది. మిగతా ప్రపంచం ఏ సమస్యనైతే దశాబ్దాల నుండి అనుభవిస్తున్నదో దాన్ని తెలుసుకోడానికి ఇంత భారీ మూల్యం చెల్లించిన ఈ తెలివితక్కువతనం దాని కరడు గట్టిన అహంకారాన్నే సూచిస్తుంది. ఏ నీతులు, ఎత్తుగడలు అవలంబించి టెర్రరిజం ఇంతగా విస్తరించిందో, ఆ దేశం కూడా వాటినే ఉపయోగించి సాటి ప్రపంచంతో వ్యవహరించిన తీరు ఆక్షేపణీయం. ఈ 9/11 దుర్మార్గం జరిగిన ఒక దశాబ్దం తరువాత కూడా హాలీవుడ్ ఈ విషయంపై సినిమా తీయటానికి సాహసం చేయలేకపోతోంది. ఆస్కార్ విజేత సినిమాల కథ అటుంచి అసలు పూర్తి సినిమా పరిశ్రమే ఈ విషయాన్ని 'బ్లాకౌట్' నీడలో ఉంచింది. అక్కడి దేశాధ్యక్షుడు

ప్రపంచానికి 'అయితే మీరు మాతో ఉన్నారు, లేకపోతే మాకు వ్యతిరేకంగా ఉన్నారు' అన్న రెండే ప్రత్యామ్నాయాలు వదిలి పెట్టినప్పుడు, ప్రపంచం మాత్రం స్పష్టంగా చెప్పదల్చుకున్నది ఏమంటే, 'మీరు టెర్రరిజంతో పోరాడినంత కాలం మేము మీతోనే ఉన్నాం. కాని మీ విధానాలే దాన్ని పుట్టిస్తున్నప్పుడు మేము మీకు వ్యతిరేకంగా కూడా ఉన్నాం' అని.

ఈ విషయంలో హాలీవుడ్‌లో అయిన కొద్దిపాటి పని కూడా డాక్యుమెంటరీ కేటగిరిలోనే అయింది. 'డీసీ 9/11 టైమ్ ఆఫ్ క్రైసిస్', 'ఫ్లైట్ 93', 'ది హేంబర్గ్ సెల్', 'ది పాథ్ ఆఫ్ 9/11', 'ట్రిగర్ క్రూజ్', 'యునైటెడ్ 93', 'వరల్డ్ ట్రేడ్ సెంటర్', '11 09 01', 'హిడెన్', 'ఫారెన్‌హీట్ 9/11' వంటి కొన్ని సినిమాల ద్వారా విషయం కొంతవరకు తెలుస్తుంది కాని ఈ దాడి వరకు పరిస్థితి ఎందుకు విషమించిందనే దానికి జవాబు దొరకదు. 'గ్వాంటనామో బే', 'అబూ గరేబ్' వంటి పరిస్థితులు కొనసాగుతున్నంత కాలం 'టెర్రరిజానికి వ్యతిరేకంగా నిర్ణాయక యుద్ధం' ఎలా చేయగల్గుతారు అనే తన కాలపు క్లిష్టమైన ప్రశ్నలను జవాబిచ్చే సాహసం ఈ సినిమాల్లో కనబడదు. వియత్నాం నుండి ఇరాక్ వరకు సంఘటనలు 'హారర్ అండ్ రివెంజ్'ని మించిన సినిమాలు తీసే సామర్థ్యం హాలీవుడ్ వద్ద లేదని స్పష్టం చేస్తున్నాయి. మానవీయత, సమకాలీన ప్రశ్నలను ఎదుర్కొనే సాహసం విషయాలకు వచ్చేసరికి, వీరి జాబితా మొహం చాటేసుకుని ఉండిపోయింది.

టెర్రరిజంపై పోరాటంలో అమెరికా భూమ్యాకాశాలు ఏకం చేసేస్తున్నట్టు కనబడుతుంది. దాని మూలాల్ని వెతుక్కుంటూ అఫ్ఘనిస్తాన్ చేరుకుంటుంది. అదే సమయంలో, దాని వెంబడే ఒక ప్రశ్న సహజంగానే తలెత్తేదేమంటే అఫ్ఘనిస్తాన్‌లో ఏ కొండల్లోనైతే, పాకిస్తాన్ పశ్చిమ సరిహద్దు ప్రాంతంలో ఏ కందకాల్లోనైతే అది 'టెర్రరిజంకు వ్యతిరేకంగా నిర్ణాయక యుద్ధం' చేయటానికి బయలుదేరిందో, ఆ తీవ్రవాదపు మొక్కలు అసలు నాటిందెవరు? వాటిని పెంచి పోషించిందెవరు? తరువాత నేడు అవి ఫలాలతో కనువిందు చేస్తుంటే, అమెరికాకు ఎందుకు వణుకు పుట్టుకొస్తున్నది? ప్రపంచంలో సమతూకం నెలకొల్పే

పేరుతో దశాబ్దాల తరబడి 'ఛాందసవాదులు', 'సైనిక నియంతల'ను పోషించిన అమెరికా ప్రభుత్వం ఇక్కడ కూడా హాలీవుడ్‌కి గత్యంతరం లేకుండా చేసింది. అలాంటప్పుడు ఆస్కార్ పురస్కారాల జాబితా నుండి ఈ పూర్తి నేపథ్యం మటుమాయమవటం అస్వాభావికం అనిపించదు. తన దేశం వలే అక్కడి సినీ పరిశ్రమ కూడా ఈ పరిస్థితులను పుట్టించే ఆ అమెరికా విధానాల కొండలు, కందకాల్లో మునిగి తేల్తే బాగుండేది కాని అలా జరగటానికి వీలుపడలేదు. యుద్ధం మధ్య బతికే అమెరికా సినీ పరిశ్రమకు ఎప్పుడూ కూడా ఆ తరుణంలో ఈ సినిమాపరమైన సాహసం చూపించటం తేలికైన పని కాదు. వియత్నాం యుద్ధం ముగిసిన తరువాతే వారి సినీ పరిశ్రమ 'డియర్ హంటర్', 'ప్లాటూన్' లాంటి సినిమాలు తీయగల్గింది.

ఆఫ్ఘనిస్తాన్‌లో 'తాలిబన్లు' అన్ని రకాల కళలను 'ఇస్లాం వ్యతిరేకమని' ప్రకటించి వాటిని నిషేధించారు కనక, తరువాత ఆ దేశం ఒక దశాబ్ద కాలంపాటు దినదిన గండంగా బతుకుతోంది కనక, అక్కడ నుంచి ఎటువంటి సినిమానూ ఆశించలేం. హాలీవుడ్ లేక దాని బయట ఈ విషయంపై మనకు తోడ్పాటు కోసం 'డాక్యుమెంటరీ' సినిమాలే పని చేస్తున్నట్టు కనబడుతున్నాయి. 'బ్రదర్స్', 'ఇన్ ఫారెన్ ల్యాండ్', '16 డేస్ ఇన్ అఫ్ఘనిస్తాన్', 'కాంధార్', 'ఐరన్ మ్యాన్', 'ఆబ్జెక్టివ్స్', 'రెస్ట్రోపో', 'అర్మాడిలో' లాంటి సినిమాలు కచ్చితంగా ఈ విషయంపై కొంత అవగాహన కల్పిస్తాయి. కాని వెలుగు చూడాల్సింది ఇంకా చాలా ఉంది.

ఈ ఆస్కార్ జాబితాలో కామెడీ, చారిత్రక సినిమాలు పుష్కలంగా ఉన్నాయి. కాని ఇక్కడి కామెడీ ఇతరుల కాలుజారుడు నుండి పుట్టినది. వారికి తమపై తాము నవ్వుకునేంత సాహసం లేదు. ఇక చారిత్రకతకు వస్తే, 'రోమన్ సామ్రాజ్య పాశవికత' నుంచి 'మధ్య యుగాల అంధకారం' వరకు అది మునిగి తేలుతుంది, అందులో 'బెన్‌హర్', 'గ్లాడియేటర్', 'బ్రేవ్ హార్ట్' వంటి ఉత్తమ సినిమాలు కూడా ఉన్నాయి, కాని ఈ జాబితా తన సమాజపు రక్తసిక్తమైన పునాదులవైపు కన్నెత్తయినా చూడటానికి ఇష్టపడదు. తన దేశపు ఆదివాసులతోనే

99379

అది ఎలా వ్యవహరించిందో విజేత సినిమాల జాబితా చెప్పనే చెప్పదు. లేక దాన్ని దూరం నుండే తాకి వెళ్ళిపోవాలనుకుటుంది. 'డాన్సెస్ విత్ ద వూల్వ్స్', 'గాన్ విద్ ది విండ్' ద్వారా ఈ విషయాన్ని అర్థం చేసుకోవటం ఇంచుమించు అసంభవం. ఈ విషయం మీద 'గోల్డ్ మౌంటెన్', 'గెటిస్‌బర్గ్', 'గ్లోరి', 'రైడ్ విత్ ది డెవిల్', 'ఆండర్సన్ విలె', 'గాడ్స్ అండ్ జనరల్స్', 'రెడ్ బ్యాడ్జ్ ఆఫ్ కరేజ్', 'కాన్స్పిరేటర్', 'నార్త్–సౌత్' ద్వారా హాలీవుడ్ కొంత సార్థకమైన పని ఐతే చేసింది, కాని ఆస్కార్ అకాడమి వీటిని తన ఎదురుగా ఉన్న 'చెత్తబుట్ట' నింపటానికి ఉపయోగించుకుంది, పురస్కారం ఇవ్వటానికి కాదు.




# 10

# రాయుడి పెళ్ళి, రంగడి సంబరం

ఆస్కార్ పురస్కారాల్లో విదేశీ భాషల సినిమాల కోసం కూడా ఒక కేటగిరి ఉంది. ఈ కేటగిరి ద్వారానే ఈ పురస్కారాలకు అంతర్జాతీయ ముసుగు తొడిగిస్తారు. మొదటి అధ్యాయంలో దీన్ని చర్చించటం జరిగింది. కాని ఇక్కడ మనం అంత కంటే ముందుకు పోయి ఈ కేటగిరి ద్వారా మనకు అంతర్జాతీయ సినిమా ఛాయలు ఎంత కనబడతాయి, దాని ఎన్ని వైవిధ్యాలు మన ముందు విచ్చుకుంటాయి అనేది చూద్దాం. ఈ జాబితాని చూసిన తరువాత అకాదెమి సంకీర్ణ మనోభావంపై మనసు చివుక్కుమంటుంది. ఒకవేళ అది తన అవగాహన కొంచెం విస్తరించి ఉంటే, జాబితాని మరికొంచెం ప్రజాస్వామ్యీకరించి ఉంటే అది మరింత మెరుగ్గా ఉండి ఉండేది. కాని ఇక్కడ అకాదెమికి ఐరోపా నుండి బయట పడటమే చాలా కష్టమైంది. 64 ఏళ్ళలో 13 సార్లే ఐరోపాయేతర విదేశీ సినిమాలు పురస్కారానికి అర్హమైనవిగా పరిగణించటం జరిగింది. ఐరోపా సినీ పరిశ్రమ కచ్చితంగా చాలా ఆధునికమైనది, పరిపక్వత చెందినదే. కాని సినీరంగంపై అవగాహన ఉన్న విశ్లేషకులు ప్రపంచ స్థాయిలో ఈ ఒక్క ఖండానికి 64ఏళ్లలో 51 సార్లు పురస్కారం లభించడాన్ని బహుశా సమర్థించలేరు.




కాబట్టే, అకాదమి తను కలలు కన్న విశ్వసనీయతను పొందలేకపోతోంది. ఐరోపాలో కూడా దాని దృష్టి సంపన్న వర్గపు దృష్టి గానే ఉంది. అందుకే ఐరోపా ఖాతాలో వచ్చిన ఈ 51 పురస్కారాల్లో 25 ఇటలీ, ఫ్రాన్స్‌ల ఖాతాల్లోకే పోయాయి. 1990 తరువాత ప్రపంచ గమనం




ఇటలీ, ఫ్రాన్స్‌పై వల్లమాలిన ఈ మోజు వదులుకునేలా చేయటమే కాక కొంత కాలం పాటు ఐరోపా మోజే అకాడెమి వదులుకునేలా చేసింది. గత ఇరవై ఏళ్ళలో ఈ పురస్కారం 15 దేశాల సినిమాలకు ఇచ్చారు, అందులో 6 ఐరోపాయేతర దేశాలు. ఈ సంకుచితత్వంలో బతుకుతున్నా ఈ జాబితాలో అకాడెమి గర్వపడేది కూడా కొంత ఏదో ఉంది. ఉదాహరణకి ఇటలీ, ఫ్రాన్స్‌తో పాటు ఈ పురస్కారాన్ని అందుకున్న సుమారు 20 విదేశీ సినిమాలు ఈ జాబితాలో కనబడతాయి, వీటి ద్వారా ప్రపంచ పరిస్థితి గురించి మన అవగాహన కాస్త విస్తరిస్తుంది.

1971 విజేత ఇటాలియన్ సినిమా 'ది గార్డెన్ ఆఫ్ ది ఫింజి-కాంటినిస్' ఆ దేశంలో ఫాసిజం ఆవిర్భావం గురించి మనకు వివరిస్తుంది. అదే సమయంలో 1991 విజేత సినిమా 'మెడిటరేనియో' ద్వారా రెండవ ప్రపంచ యుద్ధంలో ఇటాలియన్ సైనికుల మానసిక పరిస్థితిని అర్థం చేసుకోగలం. 1998 విజేత ఇటలీదే ఇంకో సినిమా 'లైఫ్ ఇజ్ బ్యూటీఫుల్'లో ప్రపంచ యుద్ధం ముందు, అది నడుస్తున్న సమయంలో 'నాజీ క్యాంపు'ల చిత్రణ కనబడుతుంది. అదే విధంగా రెండు ఫ్రెంచి సినిమాలు- 1952 విజేత 'ఫర్బిడెన్ గేమ్', 1992 విజేత 'ఇండో చీనీ' వరసగా ప్రపంచ యుద్ధపు స్థితులు, ఫ్రెంచి వలస రాజకీయ నేపథ్యం గురించి వివరిస్తాయి. 1955 జపాన్ విజేత సినిమా 'సమురై ది లెజెండ్ ఆఫ్ మసాసి' జపాన్లో అంతర్యుద్ధంపై తీసిన ఒక చక్కని సినిమా, అలాగే 1965 మరియు 1967 లో వరసగా పురస్కారం అందుకున్న రెండు చెకోస్లోవాకియా సినిమాలు 'ద షాప్ ఆఫ్ మెయిన్ స్ట్రీట్', 'క్లోజ్లీ వాచ్డ్ ట్రేన్' రెండవ ప్రపంచ యుద్ధ కాలపు చెక్ సమాజం, జీవితాన్ని చాలా చక్కగా ఉద్ఘాటిస్తుంది. 1968 విజేత రష్యన్ సినిమా 'వార్ అండ్ పీస్' టాల్‌స్టాయ్ నవల ఆధారంగా తయారైన ఒక గొప్ప సినిమా. ఇది మాటలతో పాటు సినీ కళాపరంగా కూడా ఉత్కృష్టమైనది.

ఈ గొప్పతనంలో ఒక పేరు 1979 విజేత గుంటర్ గ్రాస్ నవలపై తీసిన జర్మనీ సినిమా 'ది టిన్ డ్రమ్'ది కూడా ఉంది. ఈ సినిమాలో జర్మనీలో నాజీవాదం ఆవిర్భావాన్ని పరిశీలించి పరీక్షించటం జరిగింది. 1981 విజేత హంగరీ సినిమా 'మెఫిస్టో'లో యుద్ధం సమయంలో ఒక కళాకారుడి పాత్ర ఏమిటనేది చూపించటం జరిగింది. 1982 విజేత స్పానిష్ సినిమా 'టు బిగిన్ ఎగైన్'లో అంతర్యుద్ధం నుండి బయట పడి తిరిగి వచ్చిన





తరువాత జీవితం ఎలా కొత్త రూపం దాలుస్తుందనేది మనకు తెలుస్తుంది. 1985 విజేత అర్జెంటీనా సినిమా ది అఫిషియల్ స్టోరీ' అక్కడి ప్రసిద్ధి గాంచిన 'డర్టీ వార్' ఆధారంగా తీయబడింది, 1986 విజేత డచ్ సినిమా 'అసాల్ట్'లో రెండవ ప్రపంచ యుద్ధ సమయపు నాజీ ఛాయ' కనబడుతుంది.

1996 విజేత చెక్ సినిమా 'కోల్యా' ప్రచ్ఛన్న యుద్ధం ఆఖరులో రష్యన్ శిబిరం నుండి ఆ దేశం విడిపోవటం చూపిస్తుంది. 2001 విజేత బోస్నియా సినిమా 'నో మ్యాన్స్ ల్యాండ్' ఆధునిక ఐరోపా తలపై గత కొన్నేళ్ళలో పాశవికమైన జుగుప్సాకరమైన కళంకం పులిమిన అసహాయత, వ్యధ, భయోత్పాతాలను వెల్లడిస్తుంది. మతపరమైన, జాతీయ, సాంస్కృతిక, భాషాపరమైన వైవిధ్యం విషయంలో ప్రపంచమంతటా పేరొందిన యుగోస్లావియా విభజన ఏ స్థాయిలో రక్తసిక్తం కూడా కాగలదని ఈ సినిమా చూపిస్తుంది. 2002, 2006 లో విజేతలైన రెండు జర్మనీ సినిమాలు 'నోవేయర్ ఇన్ ఆఫ్రికా', 'లైఫ్ ఆఫ్ అదర్స్' మనకు ప్రపంచ యుద్ధమప్పుడు యూదులు ఎలా జర్మనీ నుండి పలాయనం అయ్యారో, 1990లో జర్మనీ ఏకీకరణ జరిగినప్పుడు తూర్పు బెర్లిన్ సంస్కృతి ఎక్కడ నిలిచి ఉందో వరసగా చూపిస్తాయి. 2007 ఆస్ట్రియా విజేత సినిమా 'ది కౌంటర్‌ఫీటర్స్' ప్రపంచ యుద్ధం సమయంలో ఇంగ్లాండ్ ఆర్థిక వ్యవస్థను ధ్వంసం చేయటానికి పన్నిన వ్యూహంలో భాగమైన రహస్య కార్యాచరణను చూపిస్తుంది. 2010 విజేత డ్యానిష్ సినిమా 'ఇన్ ఏ బెటర్ వరల్డ్' డెన్మార్క్‌లో ఒక చిన్న నగరం నుండి సూడాన్‌లో కాందిశీకుల శిబిరం వరకు మనల్ని ప్రయాణం చేయిస్తుంది.


ఈ సినిమాలు మీకు ప్రపంచపు చిత్రాన్ని పూర్తిగా వ్యక్తీకరించే వివిధ రంగులను పరిచయం చేస్తాయి. ముందే చెప్పిన విధంగా ఈ జాబితా ఇంకా ఎక్కువ ప్రజాస్వామ్యబద్ధంగా విస్తరించి ఉంటే దాని మెరుపులో మనకు మొత్తం ప్రపంచం ఇంకా బాగా కనిపించేది. కాని ఇన్ని పరిమితులు ఉన్నా ఈ కేటగిరి జాబితాని ఆస్కార్ పురస్కారాల ఇరవై నాలుగు కేటగిరీల్లోని అన్నిటికంటే ప్రధానమైనదిగా పరిగణించాలి.


ఇప్పుడు భారత్ విషయానికి వద్దాం. ఇక్కడ ఆస్కార్ అంటే చాలా మోజూ, భ్రమ కనబడతాయి. ఈ భ్రమను 'ఆస్కార్‌లో భారత హాజరు'ను పరీక్షించినా అర్థమౌతుంది. 1956 తరువాత, విదేశీ భాషల సినిమాలకు వేరే కేటగిరి ఆరంభించినప్పటి నుండి, ఈ 56 ఏళ్ళలో భారత్ నుండి 46 సినిమాలు ప్రాతినిధ్యం వహించాయి. అంటే పదేళ్ళను




వదిలేసి మిగతా పూర్తి కాలంలో ఇక్కడ భారత్ హాజరు ఉంది. ఐరోపాను వదిలేస్తే ప్రపంచమంతటిలో ఒక జపాన్, భారత్‌ల నుండి ఎక్కువ సినిమాలు నమోదు కోసం పంపడాన్ని బట్టి ఈ భారతీయ ఉత్సాహాన్ని అంచనా వేయగలం. ఈ భారత హజరులోనూ హిందీ వారి ఉత్సాహం ప్రత్యేకంగా చెప్పుకోదగినది. ఆస్కార్‌కు వెళ్ళిన 46లో 31 హిందీ సినిమాలే. మొత్తం మీద హిందీ వారి మోజూ, భ్రమ దీనిబట్టి తేటతెల్లమౌతాయి.

కాని ఈ విడ్డూరం ఇంతటితో ఆగిపోదు. భారతీయ సినీ పరిశ్రమ ఆస్కార్ కోసం ఏ స్థాయిలో చొంగలు కార్చుకుంటూ అక్కడికి వెళుతుందో, దాన్ని అదే స్థాయిలో అక్కడి అకాడమీ తిరుగు టపాలో పంపిస్తూ వస్తోంది. మొత్తం 46లో మూడు సినిమాలు- 1957లో 'మదర్ ఇండియా', 1988లో 'సలామ్ బాంబే', 2001లో 'లగాన్'లనే ఆస్కార్ అకాడమీ నమోదు అర్హత ఉన్నవని పరిగణించింది, అంటే మిగతా 43 సినిమాలు కేవలం విమానయాన ఆనందాన్నే పొందాయి. ఇహ గెలవటం మాటా? ఇప్పటికి కూడా భారతీయ సినిమాల నిరీక్షణ అలా కొనసాగుతూనే ఉంది. దీన్ని చూసి మీరూ, మేము నిరాశపడనక్కర్లేదు, ఎందుకంటే మన దగ్గర నుండి డజన్ల కొద్ది సినిమాలు అక్కడికి వెళ్ళాయి, అవి అన్నివిధాల ప్రపంచ క్లాసిక్స్‌లో చేరగల అర్హత ఉన్నవే. ఇక 'మదర్ ఇండియా', 'మొగల్-ఏ-ఆజమ్', 'గైడ్', 'గరమ్ హవా', 'మంథన్', షత్రంజ్ కే ఖిలాడి', 'సారాంశ్', 'సలామ్ బాంబే', 'బ్యాండిట్ క్వీన్', 'అర్థ్', 'లగాన్', 'తారే జమీన్ పర్'లాంటి హిందీ, 'దేవర్ మగన్', 'కురుదిప్పునల్', 'శ్వాస్' లాంటి ఇతర భాషల ఉత్కృష్ట సినిమాలకి ఆ జాబితాలో చోటు ఇవ్వకపోవటం అకాడమి దురదృష్టం. ఇంకో విధంగా ఆలోచిస్తే ప్రపంచ సినిమా చాలా పరిపక్వత చెందిన కారణంగా ఇంత మంచి సినిమాలు కూడా జాగా పొంద లేకపోతున్నాయని అనుకోవచ్చు. తదుపరి అధ్యాయంలో మనం ఈ సమృద్ధత గురించి చర్చిద్దాం.






11

# తారల ఆవల విశ్వం

ఆస్కార్ విజేత సినిమాలను చూసిన తరువాత మీరు ఈ ప్రపంచం, సమాజం గురించి సాధారణ అవగాహనకు కూడా రాలేరు, అలాగే వీటి ద్వారా క్రిందటి శతాబ్దం తన రంగులు, రక్తపు జల్లులతో నింపిన ఏ చిత్రమూ మీకు కనిపించదు. ఈ జాబితాలో ప్రపంచమంతా మమ్మల్ని ఎందుకు అసహ్యించుకుంటుంది అని మనల్ని ప్రశ్నిస్తున్నట్టుగా అమెరికా మొహమే కనబడుతుంది. కాని చూడండి, జవాబు తెలుసుకునే ముందే దాని అహంకారం బయటపడుతుంది. ఎటువంటి విమర్శకైనా అతీతమనుకుంటూ, తనను ఉన్నతోన్నతురాలిగా భావించి అది లేచి వెళ్ళిపోతుంది.

ఇక్కడ ఒక ప్రశ్న రావచ్చు, మనకు అసలు అమెరికా సినిమా పరిశ్రమపై ఇటువంటి అపేక్షలెందుకుండాలని. అది కూడా ఒక దేశమే కదా, దానికి కూడా అందరిలాగే తనలో తాను తొంగి చూసుకునే హక్కు ఉండాలి కదా! దాని సినిమాలు ప్రపంచ గొడవల్లో ఎందుకు తలదూర్చాలి? నిజమే, ఈ వాదనలో పస ఉంది. కాని ఈసారి మీరు సీడీ లైబ్రరీకి వెళ్ళినప్పుడు అబ్బాస్ కియారుస్తామీ, కురుసోవా, మజీదీ, ఆర్సన్ వెల్స్, బేలా తార్, ఇంగ్‌మర్ బెర్గ్‌మ్యాన్, ఆల్మోడోవర్, మైకెల్ హ్యాంక్, వాంగ్ కార్‌వాయి, పార్క్ చాన్ వుక్, ఇల్మాజ్ గునే, జోల్తాన్ ఫాబరీ సినిమాలను చూడాలని అనుకుంటారా? బిమల్ రాయ్, సత్యజిత్‌రే, అదూర్ గోపాలకృష్ణన్, జాహ్ను బారువా సినిమాలను చూడాలనుకుంటారా? అవును అంటే మేము మీకు చెప్పేదేమీ లేదు. కాని కాదంటే

మాత్రం ఇలాంటి పరీక్షలు కొనసాగుతూనే ఉండాలి. అమెరికా తనను ఈ ఏకధ్రువ ప్రపంచానికి తిరుగులేని పెత్తందారనుకుంటే, దాని సినిమాల్లో కూడా మన ఈ ప్రపంచపు ఛాయలు కనబడి తీరాలి, అందులో పూర్తి మర్యాదతో ఇక్కడి నిజాలను చూపించే ప్రయత్నం ఉండాలి, అందులో మన లోతైన స్పందనల తీగలు తన పూర్తి లయాత్మకతతో ధ్వనించబడాలి. అలాంటి సినిమాలకు పురస్కారాలు కూడా ఇవ్వాలి.

కాని పరిస్థితి అలా లేదు. అలాంటప్పుడు ఈ ప్రపంచాన్ని సమగ్ర అవగాహనతో చూపించే సినిమాల కోసం మనం ఎందుకు వెతకకూడదు? సాహిత్యం నుండి ఒక సాధారణ ఉదాహరణ తీసుకోవచ్చు. ఈ ప్రపంచం సాంస్కృతిక, సామాజిక, ఆర్థిక, మతపరమైన, జాతీయ, భాషాపరమైన, ప్రాంతాలవారీగా ఎంత వైవిధ్యంతో కూడినదో, అది తెలుసుకోవటానికి మీరు మొత్తం ప్రపంచ సాహిత్యం పరికించాల్సి వస్తుంది. ఏదో ఒక దేశం లేక భాష సాహిత్యం చదివి మనం మొత్తం ప్రపంచం గురించి తెలుసు కోగలమని అనగలరా? ఒక భాష, దేశం సంగతి అటుంచి ఒక ఖండం సాహిత్యం కూడా మీ ఈ కోరిక తీర్చలేదు. ఏ ఐరోపా, అమెరికాల ప్రాధాన్యం ప్రపంచంలో శతాబ్దాల తరబడి ఉందో, నేడు కూడా ఉన్నదో, వాటి సాహిత్యాన్ని కలిపినా మీ ఆలోచనల ఒక మూల మాత్రమే నిండుతుంది. సినిమాలని కూడా సాహిత్యపు ఈ ఉదాహరణ నుండి వేరు చేయలేం. అందుకు ఒక భాష లేదా ఒక దేశ సినిమాని ప్రపంచ సినిమాలో ఒక మూలనే ఉంచగలం, అది హాలీవుడ్ లాంటి చాలా పేరొందిన సినిమా పరిశ్రమైనా సరే. ఇదే దాని గొప్పతనాన్ని అతి సహజ- స్వాభావిక, తార్కిక పద్ధతిలో పరిశీలించే దృక్కోణం.

నేడు కూడా ఐరోపా, అమెరికాలు బాగా ఉపేక్షిస్తున్న ఆ వెనుకబడిన ఖండం ఆఫ్రికా నుండే మొదలుపెడదాం. పేదరికం, ఆకలి, పౌష్టికాహార లోపం, తెగల సమాజం, జాతుల మధ్య హింసలాంటి లెక్కలేనన్ని సమస్యలతో పెనుగులాడుతున్న, మొత్తం మీద ఆధునిక సమాజ పరిధి బయటున్నట్టుగా పరిగణనలో ఉన్న ఈ ఖండంలో సినిమా రంగం మిరుమిట్లు గొలిపే పరిశ్రమగా అయితే కనబడదు, అయినప్పటికీ, ఈ ఖండం తన సమాజ నిర్మాణానికి సినిమాని ఉపయోగించుకుంది, అది ఒక ఆదర్శమైన ఉదాహరణ. పాశ్చాత్య కొలమానాల ప్రకారం సినిమాలు చూసే అలవాటు ఉన్నవారు బహుశా ఈ సినిమాలు చూసి చీకాకుపడవచ్చు కూడా. కాని తన బాణీ, విషయం, వైవిధ్యం, ప్రయోగం, దాన్నుండి వచ్చే సందేశం ప్రకారం ఆఫ్రికా సినిమాకు చాలా గౌరవం లభించాల్సి ఉంది. ఈ ఖండంలో తీయబడిన కొన్ని మంచి సినిమాల ద్వారా దీన్ని వెల్లడించవచ్చు.

'లా నూరి దే' సెనెగల్‌లో తీసిన సినిమా. ఇందులో వర్ణవివక్ష, వలసవాదం అంతరించిన తరువాత కూడా పాశ్చాత్య దేశాల్లో ఆఫ్రికావాసులతో నేడు కూడా ఎలాంటి మానవీయత లేకుండా ప్రవర్తిస్తున్నారో, మెరుగైన జీవితం వెతుక్కుంటు తన దేశం నుండి బయటకొచ్చి ఈ దేశాల్లో పర్యటించటం వారికి ఎంత కష్టతరమో, చేదు అనుభవాలతో కూడుకున్నదో చూపించారు. 'ది సైలెన్స్ ఆఫ్ ప్యాలెస్' ట్యునీషియాలో తీసిన సినిమా. ఇది వలసవాద కాలంలో రాజు బానిసగా, లైంగిక హింసా బాధితురాలైన ఒక తల్లి తన కూతుర్ని ఆ నరకం నుండి రక్షించటానికి పడిన అగచాట్లను చూపిస్తుంది. మాలి సినిమా 'ఫరా: మదర్ ఆఫ్ డ్యూన్స్' ఒక రాజకీయ వ్యక్తి కుటుంబం కథ. ఇందులో ఆయన భార్య భయంకరమైన పేదరికం, అసహాయత మధ్య కూడా తన శీలం, గౌరవం అమ్ముడు పోకుండా రక్షించుకోటం చూపించారు. సెనెగల్‌వే ఇంకో రెండు సినిమాలు 'తౌకీ బౌకీ', 'యులాడ్'. వీటిలో వరసగా ఆఫ్రికా నుండి పాశ్చాత్య దేశాలకు జరిగిన పలాయనం అంతిమంగా ఇంటి ముఖం పట్టటంతోనే పూర్తవుతుందని, అలాగే ఆఫ్రికా సమాజంలో మహిళలు తమ పోరాటాల ద్వారా ఏ విధంగా సమాజాన్ని మార్చారో చూపించారు. 'ఎండాగ్ మ్యాన్' బుర్కినాఫాసో సినిమా. ఇందులో నేటి సమాజంలో బానిసత్వపు ఛాయలను గుర్తించటం జరిగింది, సంస్కృతి, అధునికతల మధ్య సమతూకం ఎలా పాటించాలో ఇదే దేశానికి చెందిన ఇంకో సినిమా 'యాబా' మనకు చెబుతుంది.

ఆఫ్రికాలోనే అతి పెద్ద సినీ పరిశ్రమ ఉన్న నైజీరియా సినిమా 'ది అమేజింగ్ గ్రేస్' బానిసల చరిత్రని ఇప్పటి వరకు వస్తున్న ఐరోపా దృష్టితో కాకుండా బానిసల దృష్టితోనే రాయాలనుకుంటుంది. ఆఫ్రికా సినిమా తన ఖండమంత వైవిధ్యభరితం, అయినా అక్కడ గుర్తించబడటానికి వీలుండేలా కొన్ని ఉమ్మడి అంశాలు కనబడతాయి. ఈ సినిమాలో తన చరిత్ర పునర్లేఖన ఆకాంక్ష, తన పట్ల జరిగిన వివక్ష, అణిచివేతపై గళం విప్పడం, మొత్తం మీద తన పరిస్థితులకు బాధ్యులైన వారిని గుర్తించేలా చేయాలనే కోరిక కనబడతాయి. పాశ్చాత్య జగత్తులో ఈ విషయమై ఒక ప్రత్యేకమైన ఉపేక్షాభావం ఎందుకు కనబడుతుందో అర్థం చేసుకోవటం కష్టం కాదు.

అమెరికా ఖండంలో కెనడా, మెక్సికోతో పాటు లాటిన్ అమెరికాలో కూడా ఎంతో సమృద్ధమైన సినిమా పరంపర ఉన్నది. బ్రెజిల్, అర్జెంటీనా, వెనిజులా కాకుండా అక్కడి ఇతర దేశాల సినిమా తన సమాజంమల్లే వైవిధ్యభరితంగా కనబడుతుంది. ఈ ఖండంలో తయారైన కొన్ని మంచి సినిమాలు ఇవి– 'బర్న్ట్ మని', 'సెంట్రల్ స్టేషన్',


'సిటి అఫ్ గాడ్', 'కిర్లో', 'మారోవా', 'మోటర్ సైకిల్ డైరీస్', 'నైన్ క్వీన్స్', 'ది అఫిషియల్ స్టోరి', 'రోడెంట్స్', 'ది స్కేయర్డ్ ఫ్యామిలి', 'చే' మీద తయారైన సినిమాలు.


కాని సినిమాల అసలు వైవిధ్యం ఐరోపా, ఆసియాల్లోనే కనబడుతుంది. ఇంకా చెప్పాలంటే వాటి ఆత్మ ఈ రెండు ఖండాల్లోనే ఉన్నది. ముందు ఐరోపాను చూద్దాం. హాలీవుడ్ విదేశీ భాషలకు చెందిన 64లో 51 పురస్కారాలు ఐరోపాకే ఇచ్చింది. అందులో 25 పురస్కారాలు ఫ్రాన్స్, ఇటలీ ఖాతాలోకే వెళ్ళిపోయాయి, అయినా ఆ రెండు దేశాల్లోనే పదుల కొద్ది ఆస్కార్ జాబితాను ఇంకా సమృద్ధపర్చగల సినిమా నిర్మాతలున్నారు. ఇక్కడ ఇంగ్లాండ్‌ని వదిలేయటం సముచితంగా ఉంటుంది. ఎందుకంటే అక్కడి సినిమాలు నేరుగా హాలీవుడ్‌లో ప్రవేశిస్తున్నాయి, అయినప్పటికి ఫ్రాన్స్ చిత్ర నిర్మాతలు లేకపోతే ఈ పూర్తి ముఖచిత్రం వివర్ణమవుతుంది. ఏ దేశంలోనైతే 'గోదార్డ్', 'త్రూఫో', 'రేనే', 'బ్రెస్సోఁ', 'రేనువా', 'ఎరిక్ రోమర్', 'మర్సెల్ కార్న్', 'క్లాడ్ శ్యాబ్రోల్', 'ఎగ్నెస్ వర్దా' లాంటి గొప్ప సినీ దర్శకనిర్మాతల పరంపర ఉందో అక్కడి సినిమాలు ఏకపక్షంగా హాలివుడ్ సినిమాలతో పోటీపడగలవు. ఇటాలియన్ సినిమాది అదే పరిస్థితి. అక్కడి చిత్ర నిర్మాతలు ప్రపంచ సినిమాని వేరెవరికంటే తీసిపోని మేరకు ప్రభావితం చేశారు. 'ఫెద్రికో ఫెలిని', 'మైఖెల్ అంటనియాని', 'బర్నార్డో బర్తలుచి', 'సర్గియో లియోన్', 'రాబర్టో బెంజిని' ప్రభృతులు ఇటాలియన్ సినిమాకు ప్రాతినిధ్యం వహిస్తున్న ప్రపంచ ప్రసిద్ధులు.

కాని ఇది ఐరోపా ట్రేలర్ మాత్రమే, దాని పూర్తి సినిమా చూడాలంటే విడిగా ఒక పుస్తకం అవసరమవుతుంది. ఎందుకంటే ఇవి కాకుండా ఈ ఐరోపాలోనే 'హిచ్‌కాక్', 'చార్లీ చాప్లిన్', 'ఇంగ్మార్ బర్గ్‌మ్యాన్', 'తార్కోవ్స్కి', 'లార్స్ వాన్ ట్రేయర్', 'ఫ్రట్జ్ ల్యాంగ్', 'రోమన్ పోలాంస్కీ', 'మైఖెల్ హ్యాంక్', 'డేవిడ్ లీన్', 'ఏలియా కజాన్', 'ఎమిర్ కుస్తురికా', 'ల్యూక్ బేసన్', 'అల్మాదోవర్', 'ఫోర్‌మ్యాన్', 'బేలా తార్' లాంటి ఇతర దజన్ల కొద్ది సినీ నిర్మాతల పరంపర కూడా ఉన్నది. వారి భుజం మీద తలపెట్టి ఆధునిక సినిమా గర్వ పడుతూ వస్తున్నది. ఇక్కడ ఉటంకించిన ప్రతి సినీ దర్శకుడికీ నిర్మాతకూ తమదైన ఒక విలక్షణత ఉంది. ఆ విలక్షణమైన స్కూలు నుంచి వచ్చిన విద్యార్థులు ప్రపంచ సినిమా శోభను ఇనుమడింప చేస్తున్నారు. ఉత్తరాన స్కాండినేవియా దేశాల నుండి దూర దక్షిణంలో పోర్చుగీస్, స్పెయిన్‌ల వరకు, పశ్చిమాన ఆయర్‌ల్యాండ్ నుండి దూర ప్రాచ్యంలో రష్యా వరకు విస్తరించిన ఐరోపా భూభాగం, సినిమా మ్యాప్‌లో కూడా అంతే వైవిధ్యం, సమృద్ధితో కూడుకున్నది. మీరు మీ సినిమా అభిరుచిని, పరిజ్ఞానాన్ని ఎంత సమృద్ధం చేయాలనుకుంటున్నారనేదే ముఖ్య విషయం.

ఆసియా సినిమా కూడా ఐరోపా లాగే వైవిధ్య భరితం. కాని తృతీయ ప్రపంచంలో ఉండటం వల్ల దానికి ప్రపంచ స్థాయిలో దక్కవలసినంత గౌరవం దక్కలేదు. దక్కేది కూడా ఎలా? ఐరోపా ఆధునిక సమాజాల సినిమాయే హాలీవుడ్ గోలలో మునిగిపోతూ ఉంటే, ఆసియా సినిమా పట్ల ఈ వివక్ష అర్థం చేసుకోవడం కష్టం కాదు. అలాగే ఆధిపత్యవాద ప్రపంచంలో ఇది కేవలం సినిమా రంగంలోనే జరగలేదు, జీవితపు అన్ని రంగాల్లో ఇలాంటి విషాదాలు కనబడతాయి. ఏదేమైనా మనం హాలీవుడ్ భ్రాంతి నుండి బయట పడి ఈ సినిమాకు న్యాయం చేయటానికి వీలుగా ఒక స్వతంత్ర మూల్యాంకనం చేయగల అవగాహనను పెంచుకోవాలి. ఈ ఖండంలో ఇరాన్ నుండి జపాన్ వరకు, చైనా, కొరియా వరకు ఒక విషయం ఉమ్మడిగా కనబడుతుంది, అదే సినిమాలో సూక్ష్మగ్రాహ్యత ప్రయోగం, సామాజిక ప్రయోజనాల నేపథ్యంలో సినిమాని సార్థకంగా వాడుకోవడానికి ఉన్న అవకాశాల కోసం వెతుకులాట. వీటిలో ఎక్కువ దేశాలు గతంలో బానిసత్వం భరించినవే, అణిచివేత, పీడన, దోపిడీ తాలూకు వివిధ కోణాలని దగ్గర నుంచి చూసినవే కనుక ఇది సాధ్యమైంది. దీన్ని సినిమాలో ఉపయోగించుకుంటే దాని ధ్వని సూక్ష్మగ్రాహ్యంగానే ఉంటుందనేది స్పష్టం. ఇంకో కారణం కూడా ఏమంటే వీటిలో కొన్ని దేశాల్లో పాలన ప్రజాస్వామికీకరణ ఇప్పటి వరకు కాలేక పోయింది. కళల విషయంలో ఎంత స్వేచ్ఛ అవసరమో అది ఇంకా చాలా దూరంలోనే ఉంది. అలాంటప్పుడు స్పందనలు చెదిరిపోవడం అస్వాభావికం అనిపించదు.

ఉదాహరణకు ఇరాన్ సినిమానే తీసుకుందాం. కియారుస్తామి, మాజిద్ మజీదీ, జఫర్ పనాహీ, మొహసిన్ మఖమలబాఫ్, కమాల్ తబరీజీ, అసగర్ ఫరహాదీ లాంటి సినీ దర్శకనిర్మాతల తోడ్పాటుతో శోభిల్లుతున్న ఇరానియన్ సినిమా ఒక కళ నిరాఘాటంగా వికసించటానికి అవసరమైనంత స్వతంత్రంగా లేదు. ఇప్పటికీ జఫర్ పనాహి వంటి వారి సినిమాలు అక్కడ నిషిద్ధం, అయినా కాని అక్కడి చిత్ర నిర్మాతలు తమ దిశని రాజకీయం లేదా వినోదం నుంచి సమాజంపైకి మళ్లించి ఆ అవరోధాన్ని తమ శక్తిగా మలుచుకున్నారు. ఇరానీ సినిమా చూసిన తరువాత అప్పుడప్పుడు మూసుకుని ఉన్న సమాజాలే – తెరిచివున్న సమాజాలుగా చెప్పుకోబడుతున్న సమాజాల కంటే ఎక్కువ మెరుగ్గా, సార్థకంగా సినిమాని ఉపయోగించుకున్నాయని అనిపిస్తుంది. 'టేస్ట్ ఆఫ్ చెరి', 'కలర్ ఆఫ్ ప్యారడైజ్', 'ది సాంగ్ ఆఫ్ స్పారోస్', 'చిల్డ్రన్ ఆఫ్ హెవెన్', 'బరాన్' లాంటి కాలాతీతమైన సినిమాలు తయారయ్యే దేశం గురించి మీరేమంటారు!




జపాన్‌ది కూడా ఇంచుమించు ఇదే సమృద్ధి పరిస్థితే. అక్కడ అదనంగా ఉన్నది ఇరాన్‌తో పోలిస్తే స్వేచ్ఛాయుత వాతావరణం, దాన్ని జపాన్‌వారు మెరుగ్గా ఉపయోగించు కున్నారు కూడా. కురోసావా, యాశుజిరో ఓజు, మియాజాకీ, కేంజో మిజోగుచీ, కినోశితా లాంటి గొప్ప సినీ దర్శకనిర్మాతల పరంపర, చారిత్రకతను ఆధునికతతో ఎలా మేళవించాలో, దాని ద్వారా సమాజాన్ని ఎలా మెరుగు పర్చుకోవాలో మనకు చూపిస్తుంది. 'సెవెన్ సమురాయి', 'టోకియో స్టోరి', 'అకీరా', 'లవ్ లెటర్', 'ఉగేత్సూ', 'క్యాషల్ ఆఫ్ స్యాండ్', 'రోషమోన్', 'ట్వెంటీ ఫోర్ ఐస్' లాంటి గొప్ప సినిమాలు ఈ జపానీ సినిమా కానుకలే. చైనాలో కూడా హాంకాంగ్, తైవాన్‌ని కలుపుకుని సినిమా సమృద్ధ జాబితా రూపొందుతుంది. పాశ్చాత్యులు నిర్మించిన 'మార్షల్ ఆర్ట్' ముద్ర తరువాత అక్కడ 'వాంగ్ కార్ వై' ప్రామాణిక పరంపర కూడా ఉన్నది. దీన్ని 'ఇన్ ది మూడ్ ఆఫ్ లవ్' లాంటి సినిమాల ద్వారా అర్థం చేసుకోగలం. అదే సమయంలో కొరియా సినిమా కూడా ఈ పరంపరను ముందుకు తీసుకుపోతుంది. పార్క్ వుక్ చాన్, జీ వూ కిన్, జో హో బాంగ్ లాంటి దర్శకనిర్మాతలు పని చేస్తున్న, ప్రపంచంలోనే అతి సమృద్ధ సినీ పరిశ్రమ ఇక్కడ ఉంది. ఇదే ఆసియాలో ఆధునిక సినిమా గర్వపడుతూ వస్తున్న 'ఇల్మాజ్ గునే' తాలూకు తుర్కీ సినీ పరంపర కూడా ఉంది.

ఇవి ఆసియా సినిమాలో మచ్చుకి కొన్ని మాత్రమే అన్నది స్పష్టం, కాని వీటి ద్వారా మనకు ఈ విస్తారమైన చిత్రం గురించి అవగాహన కలుగుతుంది. దీని విస్తారం ఎంతా అనేది తెలుసుకోవటానికి భారత సినీ పరిశ్రమ వైపు కూడా దృష్టి సారించటం అవసరం, దీని ద్వారా ఇంత సుదీర్ఘ వివరణల తరువాత కూడా మనకు ఈ చిత్రంలో ఇంకా ఎంతో మిగిలి ఉందని అనిపిస్తుంది. ఐతే ఈ భారతీయ ముఖచిత్రాన్ని చూస్తూ మనం తదుపరి అధ్యాయంలో దీనికి ఒక సార్థకమైన ముగింపు ఇవ్వాల్సి ఉంది.



12

# నేస్తమా సినిమా ఇంకా ఉంది !

ఆసియా సహా ప్రపంచ సినిమాపై కొద్దిగా దృష్టి సారిస్తే సినిమాపరంగా ప్రపంచం ఎంతో ఫలప్రదంగా రూపొందిందని భావించవచ్చు. సంఖ్య, వైవిధ్యం, నాణ్యత సహా అన్ని కోణాల అధారంగా ఈ సూత్రం మన దేశానికి కూడా వర్తిస్తుందనేది హర్షించదగిన విషయం. మన దేశం ఎంత వైవిధ్య భరితమో మన సినిమా కూడా అంతగా వైవిధ్యాన్ని సంతరించుకుంది. రాజ్యాంగంలో ఉటంకించిన అన్ని భాషల్లో ఇక్కడ సినిమాలు తీస్తున్నారు, వాటికి తమకంటూ సొంత ప్రేక్షకులు ఉన్నారు. హిందీ, అస్సామీ, బెంగాలీ, తెలుగు, తమిళం, కన్నడ, మలయాళం, మరాఠి, గుజరాతి, కొంకణి, భోజ్‌పురి, పంజాబి, ఇంగ్లీషు వంటి భాషలు భారతీయ సినిమాకు ఏ భారతీయుడైనా గర్వించదగ్గ వైవిధ్యం సమకూర్చుతాయి. ప్రతి ఏటా సుమారు 1000 కంటే ఎక్కువ సినిమాలు మన దేశంలో నిర్మిస్తున్నారు. ఇది చెప్పుకోదగిన విషయం.

భారతీయ సినిమా ఈ ఏడాదే వందేళ్ళు పూర్తి చేసుకుంది. వందేళ్ళ ఈ సినీ ప్రస్థానం అన్ని విధాలా గర్వించదగినది. వ్యాపార సినిమాతో పాటు సందేశాత్మక సినిమాలను కలుపుకుంటే ఆవిష్కారమయ్యే చిత్రంలో ఎంతో మంది గొప్ప సినీ నిర్మాతలు మన

ముందుకు వస్తారు. బెంగాలీలో సత్యజిత్ రే, రిత్విక్ ఘటక్, మృణాల్‌సేన్, బుద్ధదేవ్ దాస్‌గుప్తా, గౌతమ్ ఘోష్, తపన్ సిన్హా రితుపర్ణ ఘోష్ వంటి హేమాహేమీలు ప్రపంచ సినిమాకు చిరస్థాయిగా నిలిచిపోయే ఎన్నో సినిమాలు అందించి అంతర్జాతీయ ఖ్యాతి పొందారు. హిందీలో శ్యామ్ బెనెగల్, మణికౌల్, కుమార్ సాహ్ని, గోవింద్



నిహలాని, కేతన్ మెహతా, మీరా నాయర్, సుధీర్ మిశ్ర్, నందితా దాస్, దీపా మెహతా, ప్రకాశ్ ఝాలతో పాటు ప్రధాన స్రవంతికి చెందిన గురుదత్, రాజ్‌కపూర్, మహబూబ్ ఖాన్, కె. ఆసిఫ్, వి. శాంతారామ్, బిమల్ రాయ్ వంటి సినీ దర్శకులు ఉండటం సినిమాకు అన్ని విధాలా వన్నె తెచ్చిపెట్టింది.

దక్షిణాది సినిమాకి ప్రపంచంలో తనకంటూ ఒక ప్రత్యేకమైన స్థానం ఉంది. మలయాళంలో అదూర్ గోపాలకృష్ణన్, షాజి ఎన్. కరుణ్, టి.వాసుదేవన్ నాయర్, జి.అరవిందన్, జాన్ అబ్రహం, కె.జి. జార్జ్ వంటి సినీ దర్శక – నిర్మాతలు తన జెండా ఎగరేస్తుంటే, తమిళ సినిమాలో మణిరత్నం, ఎస్.ఎస్. వాసన్, కె. బాలచందర్ సత్తా చాటుకున్నారు. తెలుగు ఆకారంలో బాలీవుడ్‌తో పోటీపడుతూ వచ్చింది. ఇక్కడ బి.ఎన్. రెడ్డి, హెచ్.ఎమ్. రెడ్డి, రామోజీరావు, నాగేశ్ కుకునూర్ లాంటి లబ్ధప్రతిష్ఠులు ఉండగా, కన్నడ సినిమా గిరీశ్ కాసరవల్లి, బి.వి. కారంత్, జి.వి. అయ్యర్, గిరీశ్ కర్నాడ్ లాంటి విలక్షణ సినీ ప్రముఖులతో విలసిల్లింది. ఒరియాలో నీరద్ మహాపాత్ర, అస్సామిలో జాహ్ను బారువా, మరాఠిలో సందీప్ సావంత్ లాంటి పేరొందిన దర్శకనిర్మాతలు భారతీయ సినీ చిత్రాన్ని గుర్తుంచుకునేలా తీర్చిదిద్దారు.

ఇలాంటి సినీ నిర్మాతలు ఉన్నప్పటికి ఇప్పటి వరకు ఆస్కార్ వివిధ కేటగిరీల్లో కేవలం ఐదుగురు భారతీయులకే సన్మానం దక్కింది. సత్యజిత్ రే, భాను అథైయా, రసెల్ పోకుట్టి,

ఎ.ఆర్. రహమాన్ మరియు గుల్జార్. అంటే మిగతా సినీ దర్శక – నిర్మాతలు, సాంకేతిక నిపుణులు దీనికి యోగ్యులు కారనా? కాదు, నిజానికి ఇది హాలీవుడ్ పరిమితి. అందులో ఇతర ఇలాంటి కీలకమైన సినీ దర్శక – నిర్మాతలకు చోటు ఉండదు. ముందే విశ్లేషించినట్టుగా చెప్పటానికి దీనికి కారణమేమి లేదు. దీనితోపాటే ఇక్కడ మన దేశంలో జాతీయ సినిమా పురస్కారాలను కూడా చూసుకోవటం సబబుగా ఉంటుంది. తన 59 ఏళ్ళ చరిత్రలో ఇక్కడ ఏ వైవిధ్యం, నాణ్యతగల సినిమాలు సన్మానించబడ్డాయో, అవి గర్వించదగినవి. వీటిలో 'పథేర్ పాంచాలి', 'మిర్జా గాలిబ్', 'కాబూలీవాలా', 'దో ఆంఖేం బారహ్ హాథ్', 'అపూర్ సంసార్', 'చారులతా', 'హటే బాజారే', 'గూపి గాయెన్ బాఘా బాయెన్', 'భువన్ సోమ్', 'సంస్కార్', 'మృగయా', 'ఘటశ్రాద్ధ', 'దాముల్', 'ఆగంతుక్', 'ఉనీసే ఏప్రిల్', 'సంతానం', 'ద్వీప్', 'శ్వాస్', 'కాల్‌పురుష్', 'అంతహీన్' లాంటి సినిమాల ద్వారా మన దేశంలో సమృద్ధమైన సినీ ఖజానాని అంచనా వేయగలం.

ఈ మొత్తం ముఖచిత్రాన్ని చూసిన తరువాతే హాలీవుడ్ సినిమా పరిశ్రమ, అది ఇచ్చే ఆస్కార్ పురస్కారాల నిజమైన విలువ అంచనా కట్టడం సాధ్యమౌతుంది. ఈ పురస్కారాలు కూడా అబద్ధం, అపనమ్మకపు పునాదిపై నిల్చిన సమకాలీన ప్రపంచపు ప్రస్తుత ఆర్థిక వ్యవస్థలలాగా పేకమేడల్లా నిలిచాయి. అవి వాటిలాగే దడదడా ఎప్పుడైనా కూలిపోవచ్చు. అందుకు వాటికి ఎంత అర్హతుందో అంతే మర్యాద ఇవ్వటం అవసరం. ఇక్కడ 'విజ్ఞానం' ఉదాహరణ ఉపయోగించుకోవటం సబబుగా ఉంటుంది. మనకు తెలిసింది తక్కువ అయినప్పుడు మనకు చాలా తెలిసినట్టనిపిస్తుంది. మన విజ్ఞాన సీమ పరిధి పెరుగుతున్న కొలది మనం తెలుసు కోవల్సింది చాలానే ఉందని అర్థమవుతుంది. హాలీవుడ్డే ప్రపంచ సినిమా కాదని, అది ప్రపంచ సినిమాలో ఒక చిన్న భాగమేనని తెలుసుకున్న తరువాత మనం ప్రపంచ సినిమా వెలుగులో దాన్ని సరిగ్గా మదింపు వేయగల్గుతాం.

ప్రపంచ సినిమాతో పరిచితులు కావటానికి మనకు దొరికిన ప్రత్యామ్నాయం ఇదొక్కటే అని ఒక అమాయకపు వాదన కూడా తేవటం జరుగుతున్నది. దశాబ్దాల క్రితం ఈ

మాటలో చాలా పస ఉండేదనేది స్పష్టం. కాని నేటి ఇంటర్నెట్ యుగంలో ఈ వాదన పని చేయదు. ఇంకొకటేమంటే ఏదోలా గడుపుకోవటానికి చవకబారు వస్తువులైతే సర్వత్రా దొరుకుతాయి కాని పనికొచ్చే నాణ్యమైన వస్తువులను వెతకాల్సి ఉంటుంది. మళ్ళీ సాహిత్యాన్నే ఉదాహరణగా తీసుకుని కవితా ప్రక్రియ ద్వారా విషయాన్ని స్పష్టం చేసుకుందాం. జనరంజకత పేరుతో కవిత గంభీరత నుండి దూరం అవుతూ పోయింది, దాని స్థానే మొత్తం మీద చురకలు, అశ్లీలం రెండర్థాల చవకబారు ప్రేలాపనలు దాపురించాయి. సమాజాన్ని ఉన్నతమైన దిశవైపు మళ్లించే ఉత్కృష్టమైన కళని నిర్మించటంతో పాటు దాన్ని లోతుగా పరిశీలించి అర్థం చేసుకునే మస్తిష్కాలను కూడా తయారు చేసుకోవటం కళాకారుల బాధ్యత. కాలాన్ని, సమాజాన్ని వికసింపజేసే, దానికి ఔన్నత్యం ప్రసాదించే ఏ కాలపు కళైనా ఉత్తమమైందని పరిగణించబడుతుంది. ఈ సూత్రం సినిమా సహా అన్ని కళారూపాలకు సమానంగా వర్తిస్తుంది.

ఆస్కార్ పురస్కారాలను చూసి నోబెల్ పురస్కారాలు గుర్తుకొస్తాయి, 'ఒక మనిషికి చివరకు ఎంత భూమి కావాలి?' అనే టాల్‌స్టాయ్ ప్రశ్న కూడా గుర్తొస్తుంది. ఈ ప్రపంచంలో ఆకాశం నుండి పాతాళం వరకు తన కబ్జాలో ఉంచుకుందామనుకున్నవారు ఈ ప్రశ్నకు జవాబుగా అతనికి నోబెల్ పురస్కారం ఇచ్చేవారని మీకు అనిపిస్తుందా? అయితే నోబెల్ దొరకనందుకు టాల్‌స్టాయ్ శ్రేష్ఠమైన నవలాకారుడుగా మిగలడా? నేడు ఈ బూటకపు ప్రమాణాన్ని బద్దలుకొట్టడం అవసరం. మన కాలాన్ని, సమాజాన్ని ప్రతిబింబించే వాటికి ఆస్కార్ పురస్కారం అందదు. అలాగే ఆస్కార్ పురస్కారం పొందినంత మాత్రాన ఆ సినిమా గొప్పదైపోదు. ప్రపంచంలో అన్ని గొప్ప సినిమాలూ హాలీవుడ్‌లోనే తయారవుతాయన్న పుక్కిటి పురాణం నుండి కూడా మనం బయట పడాలి.

ఒకవేళ మీరు ప్రపంచ ముఖచిత్రాన్ని సినిమాల ద్వారా తెలుసుకోవాలనుకుంటే మీరు జపాన్ నుండి అమెరికా వరకు ప్రయాణించవలసి ఉంటుంది.

మలో చాలా మజిలీలుంటాయి. మీరు అక్కడ ఆగి, చూసి, అర్థం చేసుకోవల్సి
ఉంది. ఇందులో అమెరికా కూడా ఒక మజిలీయే తప్ప స్థిరమైన స్థావరం కాదనేది
ం. ప్రపంచ సినిమాల గురించి ఒక సగటు అమెరికన్ ఏమి అభిప్రాయం కలిగి
టాడో మీకు తెలుసా? వాడు ఎంత పొగరుతో వాటిని నిర్లక్ష్యం చేస్తాడో తెలుసా?
ఏ మూడవ ప్రపంచ దేశాల్లాగే వారి సినిమాలను కూడా, చూడటానికి కూడా పనికి
విగానే భావిస్తాడు. మనమేమో వాడి సినిమాలు చూడకపోతే దిగాలు పడిపోతాం.
వుడ్ సినిమాలు సాంకేతికంగా చాలా ఉన్నతమైన మనడంలో సందేహం లేదు,
అర్థిక సామర్థ్యం వారికి సినిమాలు తీయటానికి ఒక బలమైన ఆధారం కూడా
ంది, కాని కేవలం ఆర్థిక సామర్థ్యం లేక సాంకేతిక నైపుణ్యం ఆధారంగానే ఏదేని
మా శ్రేష్ఠం లేక నాసిరకం అవుతుందా? ప్రపంచ స్థాయిలో ఈ ప్రశ్నకు సినిమాల
త్ర జవాబుగా 'లేదు' అనే చెబుతుంది. సినిమాల్లో విశ్వజనీనత అది అందించే
యోజనాల వల్ల వస్తుందే గాని, ఆర్థిక సామర్థ్యం, సాంకేతిక నైపుణ్యం వల్ల కాదు.

దేశంతోపాటు జపాన్, ఇరాన్, తుర్కి (టర్కీ), ఇటలీ, పోర్చుగీసు, చైనా, ఫ్రాన్సు,
యా లాంటి దేశాల సినిమాలు నేడు ప్రపంచం అంతటా ప్రశంసలు పొందుతున్నాయి.
మా ప్రపంచాన్ని ఒక సమగ్రమైన ఒక పెయింటింగ్‌లా చిత్రించడానికి కావల్సిన
రంగులూ వీటిలో ఉన్నాయి. మీరు వాటిలో కాలం, సమాజం సరిగా చూడగల్గుతారు,
సమయంలో అది ఎలా ఉండాలనేది కూడా తెలుసుకో గల్గుతారు. ప్రపంచ సినిమా
లు ఒక్క హాలీవుడ్ ఆకాశంలోనే తళుకుమనవు, అవి మీరు విస్మరించిన పొలాలు,
ఏలు, నదులు, కొండలపై కూడా మెరుస్తాయి. మహానగరాల కోలాహలంలో తమ
నాత్మకత ఎక్కడో తప్పిపోయిన మన సాహితీ బృందాల్లానే హాలీవుడ్ పరిస్థితి నేడు
. అక్కడ తిరకాసుల వెనక దిగులు, నిశ్శబ్దం రాజ్యమేల్తున్నాయి. సృజన పేరిట
ం ఫత్వాలు జారీ అవుతున్నాయి, కాని దూర ప్రాంతాలు మౌనంగా తన
నాత్మకతలో నిమగ్నమై ఉన్నాయి.



ఈ ప్రపంచం నుండి బయట పడి మీరు నేరుగా పశ్చిమ దిక్కువైపు పయనించకండి, నలువైపులా దృష్టి సారించండి. రాబోయే కాలంలో ఆస్కార్ పురస్కారాల ప్రతిపాదనలు, ప్రకటనల సమయంలో మనం వాటిని ఒక దేశ సినిమా పరిశ్రమ ఇచ్చే పురస్కారాలగానే చూసే ప్రయత్నం చేస్తామని, ప్రపంచ సర్వశ్రేష్ఠ సినిమాలను చూడాలనిపించగానే భారతదేశంలో ఉన్న ఇతర భాషలను కూడా చుట్టివస్తూ, ప్రపంచ సినిమా వీధులను గాలిద్దామని ఆశిద్దాం. అప్పుడు ఖచ్చితంగా మా-మీ సినిమా ఆసక్తికి, దాంతోపాటు సినిమాకు కూడా శుభం అవుతుంది.

అనుబంధం : 1

# ఆస్కార్ పురస్కారమా, విదేశీ విధాన ఆయుధమా ?

ఈ ఏడాది ఆస్కార్ పురస్కారం బెన్ అఫలేక్ దర్శకత్వం వహించిన 'ఆర్గో' ినిమాకు ఇచ్చారు. ఈ సినిమా ఇరాన్‌లో ఇస్లామిక్ విప్లవ సమయంలో జరిగిన ఒక ాస్తవ' సంఘటన ఆధారంగా తీశారు. అది 1979 నవంబర్ 4న ఒక తీవ్రవాద ుస్లిం ముఠా అమెరికా రాయబార కార్యాలయంపై చేసిన దాడి. ఆ దాడిలో రాయబార ార్యాలయంలో పనిచేసే 60 మందికిపైగా సిబ్బందిని నిర్బంధించారు. కాకతాళీయంగా ందులో ఆరుగురు ఏదోలా తప్పించుకుని పక్కనే ఉన్న కెనడా రాయబార ార్యాలయంలో దాక్కున్నారు. ఈ ఆరుగురిని సిఐఎ ఒక రహస్య పథకం ద్వారా ాన్ నుండి సురక్షితంగా బయటకు తీసుకు వెళ్ళడానికి పూనుకున్నది. ఈ పథకం కారం ఒక 'సైన్స్- ఫాంటసీ' సినిమా తీసే కంపెనీ ముసుగులో సిఐఎ అధికారులు క్కడ చిత్రీకరణ కోసం అంటూ ఇరాన్‌లో ప్రవేశించారు. తరువాత కెనడా రాయబార ార్యాలయంలో దాక్కున్న ఆరుగురినీ నకిలీ కెనడా పాస్‌పోర్టులు ఇచ్చి సినిమా తీసే ంపెనీ సహచరులుగా మభ్యపెట్టారు. ఆ తరువాత నాటకీయ ఫక్కీలో 1980 జూన్ న వారిని సురక్షితంగా బయటకు తీసుకువస్తారు. ఇదీ సినిమా కథ.




ఈ ప్రపంచం నుండి బయట పడి మీరు నేరుగా పశ్చిమ దిక్కువైపు పయనించకండి, నలువైపులా దృష్టి సారించండి. రాబోయే కాలంలో ఆస్కార్ పురస్కారాల ప్రతిపాదనలు, ప్రకటనల సమయంలో మనం వాటిని ఒక దేశ సినిమా పరిశ్రమ ఇచ్చే పురస్కారాలగానే చూసే ప్రయత్నం చేస్తామని, ప్రపంచ సర్వశ్రేష్ఠ సినిమాలను చూడాలనిపించగానే భారతదేశంలో ఉన్న ఇతర భాషలను కూడా చుట్టివస్తూ, ప్రపంచ సినిమా వీధులను గాలిద్దామని ఆశిద్దాం. అప్పుడు ఖచ్చితంగా మా-మీ సినిమా ఆసక్తికి, దాంతోపాటు సినిమాకు కూడా శుభం అవుతుంది.

అనుబంధం : 1

# ఆస్కార్ పురస్కారమా, విదేశీ విధాన ఆయుధమా ?

ఈ ఏడాది ఆస్కార్ పురస్కారం బెన్ అఫలేక్ దర్శకత్వం వహించిన 'ఆర్గో' సినిమాకు ఇచ్చారు. ఈ సినిమా ఇరాన్‌లో ఇస్లామిక్ విప్లవ సమయంలో జరిగిన ఒక 'వాస్తవ' సంఘటన ఆధారంగా తీశారు. అది 1979 నవంబర్ 4న ఒక తీవ్రవాద ముస్లిం ముఠా అమెరికా రాయబార కార్యాలయంపై చేసిన దాడి. ఆ దాడిలో రాయబార కార్యాలయంలో పనిచేసే 60 మందికిపైగా సిబ్బందిని నిర్బంధించారు. కాకతాళీయంగా అందులో ఆరుగురు ఏదోలా తప్పించుకుని పక్కనే ఉన్న కెనడా రాయబార కార్యాలయంలో దాక్కున్నారు. ఈ ఆరుగురిని సిఐఎ ఒక రహస్య పథకం ద్వారా ఇరాన్ నుండి సురక్షితంగా బయటకు తీసుకు వెళ్ళడానికి పూనుకున్నది. ఈ పథకం ప్రకారం ఒక 'సైన్స్- ఫాంటసీ' సినిమా తీసే కంపెనీ ముసుగులో సిఐఎ అధికారులు అక్కడ చిత్రీకరణ కోసం అంటూ ఇరాన్‌లో ప్రవేశించారు. తరువాత కెనడా రాయబార కార్యాలయంలో దాక్కున్న ఆరుగురినీ నకిలీ కెనడా పాస్‌పోర్టులు ఇచ్చి సినిమా తీసే కంపెనీ సహచరులుగా మభ్యపెట్టారు. ఆ తరువాత నాటకీయ ఫక్కీలో 1980 జూన్ 28న వారిని సురక్షితంగా బయటకు తీసుకువస్తారు. ఇదీ సినిమా కథ.

ఈ సినిమా ఏకపక్షంగా ప్రచార సినిమాగా తీయటం జరిగింది. దీన్ని అర్థం చేసుకోవాలంటే ఈ సంఘటన నేపథ్యం అర్థం చేసుకోవటం తప్పనిసరి. ప్రచ్ఛన్న యుద్ధకాలంలో అగ్ర రాజ్యాలు తమ గూఢచారి సంస్థల సహాయంతో వివిధ దేశాల్లో ప్రభుత్వాలను కూల్చాయి. 1953 సంవత్సరపు ఇరాన్ మనకు చక్కటి ఉదాహరణ. అప్పుడు ప్రజలు ఎన్నుకొన్న డాక్టర్ మొహమ్మద్ మొసాద్దీ ప్రభుత్వాన్ని అమెరికా గూఢచారి సంస్థ సిఐఏ, బ్రిటిష్ గూఢచారి సంస్థ ఎంఐ-6 కలిసి కూల్చాయి. ఆయన స్థానే తనకు నచ్చిన 'షా'ను గద్దె మీద కూర్చోబెట్టారు. మొసాద్దీ తన దేశ చమురు సంపదను జాతీయం చేసినందుకు అమెరికా బ్రిటన్‌ల కంట్లో నలుసుగా నిలిచాడు. అతని స్థానంలో అధికార పీఠం అధిష్ఠించిన షా సామ్రాజ్యవాదుల ఒడిలో కూర్చున్నాడు. సుమారు మూడు దశాబ్దాలు ఇరాన్‌లో అమెరికా బలపర్చిన షా ప్రభుత్వం కొనసాగింది. ఈ కాలంలో అమెరికా చమురు కంపెనీలు ఇరాన్‌లో అడ్డూ అపూ లేకుండా చమురు తోడుకున్నాయి. అక్కడి ప్రకృతి వనరులను సామ్రాజ్య వాద దేశాల బహుళజాతి కంపెనీలు రెండు చేతులా దోచుకున్నాయి. మరోవైపు ఇరాన్ ప్రజలు నానా రకాల కష్టాలు అనుభవిస్తూ వచ్చారు. షా తన దేశంలో ప్రజల అభిమానం క్రమంగా కోల్పోతూ వచ్చాడు. మొత్తం మీద ఇరాన్ దుర్భర పరిస్థితికి అమెరికా పెత్తనం, దాని లూటీయే కారణమని అక్కడి ప్రజలు విశ్వసించారు. 1967, 1973లో అరబ్బు-ఇజ్రాయిల్ యుద్ధం ఆ ప్రాంతం అంతా వ్యాపించి ఉన్నా, ఇరాన్ మిన్నకుండి పోయింది. అలాంటి సమయంలో అక్కడ అయాతొల్లా ఖొమైని నాయకత్వంలో ఇస్లామిక్ విప్లవం వచ్చింది, షా దేశం విడిచి అమెరికా పారిపోవాల్సి వచ్చింది. ఈ గందరగోళం నడుమ, అమెరికా వ్యతిరేక వాతావరణంలో 1979 నవంబర్ 4 నాడు ఒక ఇస్లామిక్ ముఠా అమెరికా రాయబారి కార్యాలయాన్ని స్వాధీనపరచుకుని దాదాపు 60 మందిని నిర్బంధంలోకి తీసుకుంది.

మొదట్లో ఈ ఇస్లామిక్ ముఠా ఉద్దేశం ఒక తాత్కాలిక డిమాండ్, తమ బల ప్రదర్శనకు పరిమితమై ఉంది. కాని కాలం గడుస్తున్న కొద్దీ, ఇరాన్‌ను అస్థిర పరిచే ప్రయత్నాలు ఎప్పుడైతే మొదలయ్యాయో, ఇస్లామిక్ నాయకత్వంలోని ఇరాన్ ప్రభుత్వం వైఖరి కూడా మారసాగింది. అది ఆ పూర్తి సంఘటనను తన ప్రభుత్వాన్ని

బలపర్చుకోడానికి ప్రయత్నించింది. ప్రపంచంలో దిగజారుతున్న ఇరాన్ ప్రతిష్ఠను కాపాడుకునేందుకు వీలుగా అమెరికా ముందు కొన్ని డిమాండ్‌లను పెట్టింది. అవి: షాను ఇరాన్‌కు అప్పగించాలి. అమెరికా 1953లో ప్రభుత్వాన్ని కూల్చినందుకు క్షమాపణ చెప్పాలి. అమెరికాలో పొదుపు చేసుకున్న, అమెరికా జప్తు చేసిన ఇరాన్ సొమ్ముని వాపసు చేయాలి. ఈ డిమాండ్లు అయతుల్లాకు అనుకూలించేవి. ఇరాన్‌లో దీనివల్ల అతని పట్టు పెరగటం మొదలైంది. అల్జీరియా మధ్యవర్తిత్వంతో సుదీర్ఘ సంప్రదింపుల ఫలితంగా చిట్టచివరకు ఇస్లామిక్ ముఠా నిర్బంధంలో ఉన్నవారు 444 రోజుల తరువాత 1980 జూన్ 20న విడుదలయ్యారు. బదులుగా అమెరికా ఇరాన్‌కు సంపత్తిని కొంత తిరిగి ఇవ్వటమే కాకుండా భవిష్యత్తులో వారి అంతర్గత విషయాల్లో కలుగచేసుకోనని కూడా హామీ ఇచ్చింది. ఈ పూర్తి నిర్బంధకాండ సందర్భంగా రెండు పెద్ద సంఘటనలు కూడా జరిగాయి. ఒకటి – ఈ సినిమాలో చూపించినట్టుగా ఆరుగురు సిబ్బందిని కెనడా రాయబార కార్యాలయం కీలక పాత్ర ఉన్న ఒక రహస్య పథకం ప్రకారం విడిపించుకోవడం జరిగింది. రెండు – 1980 ఏప్రిల్ 24 నాడు అమలు చేయదలచిన రహస్య సైనిక పథకం విఫలం అయింది. అందులో 8 మంది అమెరికా సైనికులు చనిపోయారు.

ఆస్కార్ పురస్కారాల రాజకీయాన్ని అర్థం చేసుకోవాలంటే, ఈ సినిమా తాలూకు వాస్తవ చారిత్రిక పూర్వరంగం తెలియాలి. మొదటి విషయం ఏమంటే – 'ఆర్గో' ఆ పూర్తి పూర్వరంగాన్ని తాకనే తాకదు, తద్విరుద్ధంగా తన ప్రత్యేక ప్రయోజనాలకు సరిపడా సంఘటనలను ఎంపిక చేసుకుని ముందుకు సాగుతుంది. రెండవది – అది తీసుకున్న ఆ సంఘటనలను కూడా తొలిచి మలచి ప్రవేశపెడుతుంది. మూడవది – ఫలితంగా ఆ పూర్తి ఘటనాక్రమం అవగాహన ఇంచుమించు తలక్రిందులైపోతుంది. ఎందుకంటే ఏ సిఐఏ కారణంగా ఇరాన్‌లో అధికార మార్పిడి జరుగుతుందో, దేని వ్యూహాలతో ఒక భ్రష్టుపట్టిన వ్యవస్థ మూడు దశాబ్దాల పాటు ఇరాన్ ప్రజలపై రుద్దబడిందో, అదే సిఐఏ ఈ సినిమాలో హీరో పాత్రలో అవతరిస్తుంది. మరోవైపు ఆ గడ్డు రోజులను ఎదుర్కొన్న ఇరానీ సమాజం విలన్ పాత్రలోకి నెట్టబడుతుంది. వీటన్నిటిని మించి దీని ద్వారా అమెరికా ఇరాన్‌పై ఒక రకంగా 'దౌత్యపరమైన దాడి' చేసింది.

నాడు అమెరికా కన్ను ఇరాన్‌పైన ఉన్నది, ఎందుకంటే మొత్తం సింధు శాఖలో ఇరాన్ మాత్రమే అమెరికా విధానాలను వ్యతిరేకిస్తూ వస్తోంది. ఐక్య రాజ్య సమితి, ఐరోపా సంఘంతో కలిసి అమెరికా ఇరాన్‌పై అన్ని రకాల ఆంక్షల ఆయుధాన్ని ఉపయోగించి చూసింది. ఇక ఈ సినిమా ద్వారా ప్రపంచమంతటా ఇరానీయులు అనాగరికులు, వారికి అందుకు గుణపాఠం నేర్పాల్సిందే, అది 'మోసం, కండబలం, జిత్తులు' వగైరా ఏ రకంగానేనా నేర్పవచ్చు అనే భ్రమ వ్యాపింప జేయటం జరుగుతుంది. హాలీవుడ్ సినిమా పరిశ్రమ ఈ విధంగా ఆస్కార్ పురస్కారం ద్వారా అమెరికా విదేశీ విధానపు ఈ లక్ష్యాలను పరిరక్షించించే ప్రయత్నం చేసింది తప్ప కళను గౌరవించలేదు.

అమెరికాలో తయారైన సినిమా అమెరికా దృక్కోణం నుండే నిర్మించబడుతుంది కదా అనే వాదన సబబే అనుకున్నా అది చరిత్రని తారుమారు చేయటం దాకా, సినిమా ద్వారా ఆ తప్పుడు చరిత్రను పునర్లిఖించటం దాకా పోతే ఆ ముసుగు తొలగించి దాన్ని ప్రపంచం ముందు నిలబెట్టాల్సిందే. అందుకు మనం హాలీవుడ్ సినిమా పరిశ్రమ ఈ ఆస్కార్ పురస్కారాల పేరిట ఆడుతూ వస్తున్న ఆటను అర్థం చేసుకోవటమే కాకుండా దాన్ని నిరాకరించాలి కూడా. 'ఆర్గో' సినిమా ఈ ఆటలో భాగమే, కాబట్టి దాన్ని ఎట్టి పరిస్థితుల్లో ప్రోత్సహించకూడదు.

**- రాంజీ తివారి,**

**బలియా, ఉత్తర్ ప్రదేశ్.**

అనుబంధం : 2

# ఆస్కార్‌ను అందుకున్న సినిమాలు

| సంవత్సరం | సినిమా | విషయం |
|---|---|---|
| 1927-28 | వింగ్స్ | మొదటి ప్రపంచ యుద్ధంలో పోరాడిన పైలట్‌పై మూకీ సినిమా |
| 1928-29 | బ్రాడ్‌వే మెలోడి | సంగీత ప్రధానమైన హాస్య (మాటల) సినిమా |
| 1929-30 | ఆల్ క్వయిట్ ఆన్ వెస్టర్న్ ఫ్రంట్ | మొదటి ప్రపంచ యుద్ధంపై ఒక మంచి సినిమా |
| 1930-31 | సిమారోన్ | జాతి, వర్ణ వివక్ష సమస్య, ఫ్యాషన్లపై పై దృష్టి |
| 1931-32 | గ్రాండ్ హోటల్ | అమెరికన్ నాటకం (హోటల్ జీవితం) |
| 1932-33 | కేవెల్‌కేడ్ | అమెరికన్ నాటకం (1900 నుండి 1933 మధ్య కొన్ని సంఘటనలు) |
| 1934 | ఇట్ హేపెండ్ వన్ నైట్ | శృంగార హాస్య సినిమా |
| 1935 | మ్యూటినీ ఆఫ్ బౌంటీ | నిజ జీవితంలో తిరుగుబాటు |
| 1936 | ద గ్రేట్ జిగ్‌ఫీల్డ్ | సంగీత ప్రధాన సినిమా |
| 1937 | లైఫ్ ఆఫ్ ఎమిలీ జోలా | ఫ్రెంచి రచయిత జోలా జీవితం ఆధారంగా |

| | | |
|---|---|---|
| 1938 | యూ కెనాట్ టేకిట్ విత్ యూ | కుటుంబ నాటకం |
| 1939 | గాన్ విత్ ద విండ్ | చారిత్రక సినిమా (అంతర్యుద్ధ ఆధారంగా) |
| 1940 | రెబెకా | మనస్తత్వ నాటకం |
| 1941 | హౌ గ్రీన్ వజ్ మై వేలీ | నాటకం సినిమా (వెల్స్‌లో సామాజిక - ఆర్థిక జీవితం) |
| 1942 | మిసేజ్ మినివర్ | అమెరికన్ నాటకం (గృహిణి జీవితం ఆధారంగా) |
| 1943 | కాసాబ్లాంకా | శృంగార నాటకం |
| 1944 | గోయింగ్ మై వే | సంగీత ప్రధాన హాస్య సినిమా |
| 1945 | ద లాస్ట్ వీకెండ్ | అమెరికన్ నాటకం (న్యూయార్క్‌లో ఓ తాగుబోతు రచయితపై) |
| 1946 | ద బెస్ట్ ఇయర్స్ ఆఫ్ అవర్ లైవ్స్ | ప్రపంచ యుద్ధానంతర అమెరికన్ సమాజం |
| 1947 | జెంటిల్మెన్ అగ్రిమెంట్ | నాటక సినిమా (న్యూయార్క్‌లో ఉండే ఒక యూదు కథ) |
| 1948 | హేమ్లెట్ | షేక్స్‌పియర్ నవల ఆధారంగా |
| 1949 | ఆల్ ద కింగ్స్ మెన్ | నిజ జీవిత వృత్తాంతం (జీవ రాజకీయ ఆవిర్భావం కథ) |
| 1950 | ఆల్ ఎబౌట్ ఈవ్ | అమెరికా వృత్తాంతం (సినీ తార జీవితం ఆధారంగా) |
| 1951 | ఎన్ అమెరికన్ ఇన్ ప్యారిస్ | సంగీత ప్రధాన సినిమా |
| 1952 | ద గ్రేటెస్ట్ షో అన్ అర్త్ | నాటక సినిమా (సర్కసు కథ) |
| 1953 | ఫ్రమ్ హియర్ టు ఎటర్నిటీ | నాటక సినిమా (పర్ల్ హార్బర్ పూర్వ రంగంలో ప్రేమ) |

| | | |
|---|---|---|
| 1954 | ఆన్ ద వాటర్ ఫ్రింట్ | అమెరికా సమాజంలో నేరాలు |
| 1955 | మార్టీ | ఒక ఇటాలియన్ - అమెరికన్ కథ |
| 1956 | ఎరౌండ్ ద వరల్డ్ ఇన్ 80 డేస్ | ప్రపంచాన్ని చూసే ఒక పద్ధతి |
| 1957 | ద బ్రిడ్జ్ ఆన్ రివర్ క్వాయ్ | రెండవ ప్రపంచ యుద్ధంపై తయారైన - 1942-43లో బర్మాలో రైలు వంతెన నిర్మాణం ఆధారంగా |
| 1958 | గిగీ | సంగీత ప్రధాన సినిమా |
| 1959 | బెన్‌హర్ | చారిత్రక సినిమా |
| 1960 | అపార్ట్‌మెంట్ | హాస్య సినిమా |
| 1961 | వెస్ట్ సైడ్ స్టోరీ | సంగీత ప్రధాన సినిమా |
| 1962 | లారెన్స్ ఆఫ్ అరేబియా | 1930వ దశాబ్దపు బ్రిటిష్ చరిత్ర |
| 1963 | టామ్ జోన్స్ | బ్రిటిష్ కామెడీ సినిమా |
| 1964 | మై ఫెయిర్ లేడీ | |
| 1965 | సౌండ్ ఆఫ్ మ్యూజిక్ | సంగీత ప్రధాన సినిమా |
| 1966 | ఏ మ్యాన్ ఫర్ ఆల్ సీజన్స్ | మధ్యయుగాల సమాజం ఆధారంగా |
| 1967 | ఇన్ ద హీట్ ఆఫ్ ద నైట్ | రహస్యం ఆధారిత సినిమా |
| 1968 | ఆలివర్ | బ్రిటిష్ సంగీత ప్రధాన సినిమా |
| 1969 | మిడ్ నైట్ కౌబాయ్ | అమెరికా సమాజం ఆధారంగా (ఎలాగైనా డబ్బు సంపాదించే ఒక యువకుడి కథ) |
| 1970 | పేటన్ | రెండవ ప్రపంచ యుద్ధంలో (ఆఫ్రికాలో అమెరికా సైన్యం ఆధారంగా) |
| 1971 | ఫ్రెంచ్ కనెక్షన్ | ఉత్కంఠ కలిగించే (థ్రిల్లర్) సినిమా |
| 1972 | గాడ్‌ఫాదర్ | నేరం, మాఫియా |

| | | |
|---|---|---|
| 1973 | ద స్టింగ్ | ఇద్దరు వృత్తికారుల జీవితం ఆధారంగా |
| 1974 | గాడ్‌ఫాదర్ – రెండో భాగం | నేరం, మాఫియా |
| 1975 | వన్ ఫ్లూ ఓవర్ ద కుకూజ్ నెస్ట్ | అమెరికా సమాజం ఆధారంగా (నేరస్థుడి జీవితంపై) |
| 1976 | రాకీ | ఆటలు వృత్తాంతం |
| 1977 | ఎనీ హాల్ | శృంగార హాస్య సినిమా |
| 1978 | ద డీయర్ హంటర్ | వియత్నాం యుద్ధం, హాలీవుడ్ హ్రస్వదృష్టి |
| 1979 | క్రేమర్ బనామ్ క్రేమర్ | అమెరికా సమాజం, (ప్రేమ, విడిపోవటం కథ) |
| 1980 | ఆర్డినరీ పీపుల్ | అమెరికాలో స్వేచ్ఛ, మధ్యతరగతి జీవితం |
| 1981 | కైరోటుస్ ఆఫ్ ప్యార్ | బ్రిటిష్ సినిమా |
| 1982 | గాంధీ | భారత స్వాతంత్ర్య ఉద్యమం, గాంధీ |
| 1983 | టర్మ్స్ ఆఫ్ ఇండేర్‌మెంట్ | శృంగార సినిమా |
| 1984 | అమాడుయస్ | 18–19వ శతాబ్దాల సమయం గురించి |
| 1985 | ఔట్ ఆఫ్ ఆఫ్రికా | 1930వ దశాబ్దం శృంగార సినిమా |
| 1986 | ప్లటూన్ | వియత్నాం యుద్ధంపై మూడు సినిమాల్లో మొదటిది – క్యామరీ అమెరికా సైనికుల పైన |
| 1987 | ద లాస్ట్ ఎంపరర్ | చైనా విప్లవం – దానికి వక్ర భాష్యం చెబుతుంది. |
| 1988 | రెన్ మైన్ | అమెరికా సమాజం (వీలైనంత ఎక్కువ ధనం సంపాదించాలనుకునే ఒక ఆత్మ కేంద్రిత వ్యక్తి కథ) |

| | | |
|---|---|---|
| 1989 | డ్రైవింగ్ మిస్ డేసీ | హాస్య సినిమా |
| 1990 | డాన్సెస్ విత్ వుల్ఫ్స్ | అమెరికా అంతర్యుద్ధం ఆధారంగా |
| 1991 | సైలెన్స్ ఆఫ్ ద ల్యాంబ్స్ | నేరం, భయంగొల్పే సినిమా |
| 1992 | అన్‌ఫర్‌గివెన్ | నేరం ఆధారంగా |
| 1993 | షిండ్లర్స్ లిస్ట్ | రెండవ ప్రపంచ యుద్ధంలో చిత్ర హింసల మధ్య మానవత |
| 1994 | ఫారెస్ట్ గంప్ | శృంగార, హాస్య సినిమా |
| 1995 | బ్రేవ్‌హార్ట్ | చారిత్రక సినిమా, స్కాటిష్ స్వాతంత్ర్య ఉద్యమం, శృంగార సినిమా |
| 1996 | ఇంగ్లీష్ పేషెంట్ | శృంగార సినిమా |
| 1997 | టైటానిక్ | ఈ పేరుగల ఒక ఓడ, మునిగిపోయిన ఘటన ఆధారంగా |
| 1998 | షేక్స్‌పియర్ ఇన్ లవ్ | శృంగార, హాస్య సినిమా |
| 1999 | అమెరికన్ బ్యూటీ | అమెరికా మధ్యతరగతి, సమాజం ఆధారంగా |
| 2000 | గ్లాడియేటర్ | చారిత్రక సినిమా, రోమన్ సామ్రాజ్యం ఆధారంగా |
| 2001 | ఎ బ్యూటిఫుల్ మైండ్ | అమెరికా జీవన చరితపై సినిమా |
| 2002 | షికాగో | సంగీత ప్రధాన సినిమా |
| 2003 | ద లార్డ్ ఆఫ్ రింగ్స్ | ఊహాగానం, నాటకం |
| 2004 | మిలియన్ డాలర్ బేబీ | ఆటల నాటకం ఆధారంగా |
| 2005 | క్రాష్ | అమెరికా సమాజం ఆధారంగా (లాస్ ఏంజెల్స్‌లో జాతిగత, సామాజిక వైషమ్యం) |

| | | |
|---|---|---|
| 2006 | డిపార్టెడ్ | నేరం, ఉత్కంఠ |
| 2007 | నో కంట్రీ ఫర్ ఓల్డ్ మెన్ | నేరం, ఉత్కంఠ |
| 2008 | స్లమ్‌డాగ్ మిలియనీర్ | అనూహ్య విజయం కథ |
| 2009 | హర్ట్ లాకర్ | ఇరాక్ యుద్ధంలో బాంబు నిరోధక బృందంలో పని ఆధారంగా |
| 2010 | ద కింగ్స్ స్పీచ్ | 1940లో ఇంగ్లండ్ (చారిత్రక సినిమా) |
| 2011 | ద ఆర్టిస్ట్ | శృంగార సినిమా |

అనుబంధం : 3

# మన దేశం ఆస్కార్‌కు పంపిన సినిమాలు

| సంవత్సరం | సినిమా | భాష |
|---|---|---|
| 1957 | మదర్ ఇండియా | హిందీ |
| 1958 | మధుమతి | హిందీ |
| 1959 | అపూర్ సంసార్ | బంగ్లా |
| 1960 | మొగల్-ఏ-ఆజమ్ | హిందీ |
| 1961 | రాత్రి | హిందీ |
| 1962 | సాహెబ్, బీబీ ఔర్ గులామ్ | హిందీ |
| 1963 | మెట్రో పోలీస్ | బంగ్లా |
| 1965 | గార్యిడ్ | హిందీ |
| 1966 | ఆమ్రపాలీ | హిందీ |
| 1967 | ఆఖరీ రాత్ | హిందీ |
| 1968 | మజలీ దీదీ | హిందీ |
| 1969 | దివ్య మగన్ | తమిళ్ |
| 1971 | రేష్మా ఔర్ షేరా | హిందీ |
| 1972 | ఉపహార్ | హిందీ |
| 1973 | సౌదాగర్ | హిందీ |
| 1974 | గరమ్ హవా | హిందూస్తానీ |
| 1977 | మంథన్ | హిందీ |
| 1978 | శత్రంజ్ కే ఖిలాడీ | హిందీ |
| 1980 | పాయల్ కీ ఝుంకార్ | హిందీ |

| | | |
|---|---|---|
| 1984 | సారాంశ్ | హిందీ |
| 1985 | సాగర్ | హిందీ |
| 1986 | స్వాతిముత్యం | తెలుగు |
| 1987 | నాయగన్ | తమిళ్ |
| 1988 | సలామ్ బాంబే | హిందీ |
| 1989 | పరిందె | హిందీ |
| 1990 | అంజలి | తమిళ్ |
| 1991 | హీనా | హిందీ |
| 1992 | దేవర్ మగన్ | తమిళ్ |
| 1993 | రుడాలీ | హిందీ |
| 1994 | బ్యాండిట్ క్వీన్ | హిందీ / ఇంగ్లీష్ |
| 1995 | కురుదిప్పునల్ | తమిళ్ |
| 1996 | ఇండియన్ | తమిళ్ |
| 1997 | గురు | మలయాళం |
| 1998 | జీన్స్ | తమిళ్ |
| 1999 | అర్థ్ | హిందీ |
| 2000 | హే రామ్ | తమిళ్ / హిందీ |
| 2001 | లగాన్ | హిందీ |
| 2002 | దేవదాస్ | హిందీ |
| 2004 | శ్వాస్ | మరాఠీ |
| 2005 | పహెలి | హిందీ |
| 2006 | రంగ్ దే బసంతి | హిందీ |
| 2007 | ఏకలవ్య | హిందీ |
| 2008 | తారే జమీన్ పర్ | హిందీ |
| 2009 | హరిశ్చంద్రాచీ ఫ్యాక్టరీ | మరాఠీ |
| 2010 | పీప్లీ లైవ్ | హిందీ |
| 2011 | ఆడామింట మగన్ అబు | మలయాళం |
| 2012 | ది గుడ్‌రోడ్ | గుజరాతీ |

## అనుబంధం : 4

### ఆస్కార్‌ను అందుకున్న సినిమాలు

# విదేశీ భాషా చిత్రం కేటగిరీ

| సంవత్సరం | సినిమా | దేశం, విషయం |
| --- | --- | --- |
| 1947 | షడ-షైన్ | ఇటలీ – బూట్ పాలిష్ చేసే ఒక బాలుడి జీవితం ఆధారంగా |
| 1948 | మోన్‌సియర్ విన్సెంట్ | ఫ్రాన్స్ – 17వ శతాబ్దపు ఫ్రెంచి పోస్టరుపై |
| 1949 | ద బైస్కిల్ థీఫ్ | ఇటలీ – ఆధునిక కుటుంబ సినిమా |
| 1950 | ద వాల్స్ ఆఫ్ మలాపాగా | ఇటలీ / ఫ్రాన్స్ – నేరం, ప్రేమ |
| 1951 | రషొమోన్ | జపాన్ – నేరం ఆధారంగా |
| 1952 | ఫర్‌బిడెన్ గేమ్ | ఫ్రాన్స్ – రెండవ ప్రపంచ యుద్ధం ఆధారంగా |
| 1954 | గేట్ ఆఫ్ హెల్ | జపాన్ – ఒక రాజు జీవితం ఆధారంగా |
| 1955 | సమురాయ్ : ద లెజెండ్ ఆఫ్ ముసాషి | జపాన్ – జపాన్ అంతర్యుద్ధం ఆధారంగా |
| 1956 | లా స్ట్రాడా | ఇటలీ – ఇటలీ సమాజంపై |
| 1957 | నైట్స్ ఆఫ్ కరేబియా | ఇటలీ – ఇటాలియన్ శృంగారం |
| 1958 | మై అంకుల్ | ఫ్రాన్స్ – ఫ్రెంచి హాస్య సినిమా |
| 1959 | బ్లాక్ ఆర్ఫన్స్ | ఫ్రాన్స్ – ఒక గ్రీకు కథ అధునిక రూపం |
| 1960 | ద వర్జిన్ స్ప్రింగ్ | స్వీడన్ – స్వీడిష్ సమాజంలో ప్రతీకార భావన |
| 1961 | త్రూ ఎ గ్లాస్ డార్క్లీ | స్వీడన్ – స్వీడిష్ కుటుంబ సినిమా |

| | | |
|---|---|---|
| 1962 | సందేస్ అండ్ సైబిలే | ఫ్రాన్స్ - వికలాంగుడి దుర్భర గాథ |
| 1963 | 8 1/2 | ఇటలీ - హాస్య సినిమా |
| 1964 | యెస్టర్‌డే - టుడే - టుమారో | ఇటలీ - హాస్య సినిమా |
| 1965 | ద షాప్ ఆన్ మెయిన్ స్ట్రీట్ | చెకొస్లోవేకియా - రెండవ ప్రపంచ యుద్ధపు చెక్ సమాజం(ఒక వడ్రంగి కథ) |
| 1966 | ఎ మ్యాన్ ఎండ్ ఎ ఉమెన్ | ఫ్రాన్స్ - వితంతువులు, విధురుల పాత జ్ఞాపకాలు |
| 1967 | క్లోజ్‌లీ వాచ్డ్ ట్రైల్స్ | చెకొస్లోవేకియా - రెండవ ప్రపంచ యుద్ధంలో జర్మనీ నియంత్రణలో ఉన్న చెకోస్లోవేకియా రైలు స్టేషన్లో పని చేసే ఒక బాలుడు |
| 1968 | వార్ అండ్ పీస్ | సోవియట్ యూనియన్ - టాల్‌స్టాయ్ నవల ఆధారంగా |
| 1969 | జెడ్ | అల్జీరియా – రాజకీయ ఉత్కంఠ సినిమా |
| 1970 | ఇన్వెస్టిగేషన్ ఆఫ్ ఎ సిటిజన్ ఎబౌట్ సస్పీషన్ | ఇటలీ - నేరం ఆధారంగా |
| 1971 | ద గార్డెన్ ఆఫ్ ఫిజీ కాంటినిస్ | ఇటలీ – ఫాసిజం ఆవిర్భావంపై వెలుగు |
| 1972 | డిస్క్రీట్ ఛార్మ్ ఆఫ్ ద బూర్జువాజీ | ఫ్రాన్స్ – బూర్జువా జీవితం ఆధారంగా |
| 1973 | డే అండ్ నైట్ | ఫ్రాన్స్ - సరదా సినిమా |
| 1974 | అమరాకార్డ్ | ఇటలీ - తన చిన్నతనపు రోజులను గుర్తు చేసుకోవటం |
| 1975 | డెర్సూ వుజేలా | సోవియట్‌యూనియన్ – సైబీరియాలో మానవ, ప్రకృతి సంబంధాలు |
| 1976 | బ్లాక్ అండ్ వైట్ ఇన్ కలర్ | ఐవరీ కోస్ట్ – ఆఫ్రికాలో ఒక ఫ్రెంచి కాలనీ కాని శత్రువు జర్మన్ |
| 1977 | మేడమ్ రోసా | ఫ్రాన్స్ - యూదు మహిళ, అరబ్బు యువకుడి మధ్య సంబంధం |
| 1978 | గెటవుట్ యువర్ హ్యాండ్‌కర్చీఫ్స్ | ఫ్రాన్స్ - హాస్య సినిమా |
| 1979 | ద టిన్ డ్రమ్ | జర్మనీ - గుంటర్ గ్రాస్ నవల, నాజిజం ఆవిర్భావం |
| 1980 | మాస్కో డజ్ నాట్ బిలీవ్ ఇన్ టియర్స్ | సోవియట్ యూనియన్ - శృంగార, హాస్య సినిమా |

| | | |
|---|---|---|
| 1981 | మెఫిస్తో | హంగరీ -రెండవ ప్రపంచ యుద్ధంలో కళాకారుని రాజకీయ బాధ్యత |
| 1982 | టూ బిగిన్ ఎగైన్ | స్పెయిన్ - అంతర్యుద్ధంలో గెంటివేత, మరలా తిరిగి రాక |
| 1983 | ఫ్యానీ అండ్ అలగ్జాండర్ | స్వీడన్ - కుటుంబ సినిమా, మతం పూర్వ రంగంలో |
| 1984 | డేంజరస్ మూవ్స్ | స్విట్జర్లాండ్-సోవియట్ నిర్వాసితులు, పౌరుల మధ్య పరుగుల పందెం |
| 1985 | ద అఫిషియల్ స్టోరీ | అర్జెంటీనా - డర్టీ వార్, 1970 మధ్య కుటుంబ నాటకం |
| 1986 | ద అసాల్ట్ | హాలెండ్ - రెండవ ప్రపంచ యుద్ధం నుండి 1980 వరకు నాజీ నీడ నడుమ సినిమా |
| 1987 | బేబెట్స్ ఫీస్ట్ | డెన్మార్క్ - ఆధ్యాత్మికత, భౌతికత మధ్య లింకు |
| 1988 | పెల్లీ-ద-కాంక్వరర్ | డెన్మార్క్ - తండ్రీ కొడుకుల సంబంధాల ఆధారంగా |
| 1989 | సినెమా పేరడిసో | ఇటలీ - సినిమాపై మోజు |
| 1990 | జర్నీ ఆఫ్ హోప్ | స్విట్జర్లాండ్ - మెరుగైన జీవితం అన్వేషణలో టర్కీ నుండి స్విట్జర్లాండ్‌కు వలస |
| 1991 | మెడిటేరనియో | ఇటలీ - రెండవ ప్రపంచ యుద్ధంలో సైనికులపై |
| 992 | ఇండో చీనీ | ఫ్రాన్స్ - 1930 నుండి 1950 మధ్య ఫ్రెంచి కాలనీ ఓ ప్రేమ (వెనక రాజకీయ పూర్వరంగం, భారత్, చైనా సంఘటనలు) |
| 993 | బేల్ ఎపోక్ | స్పెయిన్ - స్పెయిన్‌కి చెందిన పారిపోయిన సైనికుడి జీవితం ఆధారంగా |
| 94 | బర్న్ట్ బై ద సన్ | రష్యా-స్టాలిన్ కాలపు సోవియట్ రష్యా (క్రూరత్వం మధ్య కుటుంబ సినిమా) |
| 95 | ఆంటోనియాస్ లైన్ | హాలెండ్ - మహిళా సాధికారత ఆధారంగా |

| | | |
|---|---|---|
| 1996 | కోల్యా | చెక్ రిపబ్లిక్ – 1988 నాటి చెక్ రిపబ్లిక్ సోవియట్ శిబిరం నుండి వేరవుతున్న సమయం |
| 1997 | క్యారెక్టర్ | హాలెండ్ – 1920 నాటి హాలెండ్ (కుటుంబ చిత్రం) |
| 1998 | లైఫ్ ఈజ్ బ్యూటిఫుల్ | ఇటలీ – రెండవ ప్రపంచ యుద్ధం ముందు, దాని మధ్య నాజీ శిబిరం |
| 1999 | ఆల్ ఎబౌట్ మై మదర్ | స్పెయిన్ – ఎయిడ్స్ దాని వివిధ పార్శ్వాల ఆధారంగా |
| 2000 | క్రౌచింగ్ టైగర్ - హిడెన్ డ్రాగన్ | చైనా – యుద్ధ కళ ఊహాగానం, సాంకేతికం |
| 2001 | నో మ్యాన్స్ ల్యాండ్ | బోస్నియా – బోస్నియా ట్రాజడీపై నిర్మించబడిన సినిమా (ఐక్య రాజ్య సమితిపాత్ర) |
| 2002 | నోవేర్ ఇన్ ఆఫ్రికా | జర్మనీ – రెండవ ప్రపంచ యుద్ధారంభంలో కెన్యా పారిపోయిన ఒక యూదు కుటుంబం |
| 2003 | ద బార్బేరియన్ ఇన్వేజన్స్ | కెనడా – 1960 దశాబ్దపు నిశ్శబ్ద విప్లవం |
| 2004 | ది సీ ఇన్సైడ్ | స్పెయిన్ – నిజ జీవిత కథ – జీవిత ఔన్నత్య ఆధారంగా |
| 2005 | త్సోత్సీ | దక్షిణాఫ్రికా – కార్లు దొంగిలించే ఒక గల్లీ మోసగాడు |
| 2006 | లైవ్స్ ఆఫ్ అదర్స్ | జర్మనీ – తూర్పు బెర్లిన్ సాంస్కృతిక పూర్వరంగం |
| 2007 | ది కౌంటర్‌ఫీటర్స్ | ఆస్ట్రియా – నాజి రహస్య పథకం – ప్రపంచ యుద్ధ సమయంలో ఇంగ్లండ్ ఆర్థిక వ్యవస్థను అస్థిరపర్చటం |
| 2008 | డిపార్చర్స్ | జపాన్ – ప్రస్తుత జపాన్ సమాజం |
| 2009 | ది సీక్రెట్ ఇన్ దెయిర్ ఐయ్స్ | అర్జెంటీనా – నేర ఉత్కంఠ సినిమా |
| 2010 | ఇన్ ఎ బెటర్ వరల్డ్ | డెన్మార్క్ – డెన్మార్క్‌లో చిన్న పట్టణం గుండా సూడాన్ కాందిశీకుల శిబిరం వరకు |
| 2011 | ఎ సెపరేషన్ | ఇరాన్ – ఇరాన్ మధ్య తరగతి సమాజంలో భార్యాభర్తల సంబంధాలు |

అనుబంధం-5

# ప్రపంచ శ్రేష్ఠ సినీ దర్శక, నిర్మాతలు



**1.సత్యజిత్ రే1921-1992)-** భారతీయ సార్వకాలిక గొప్ప సినీ వ్యక్తిత్వం. నిర్మాత, దర్శకుడు, గేయకారుడు, సంగీత నిర్వాహకుడు, స్క్రిప్టు రైటరు. కోల్‌కతాలో పుట్టుక. సార్థక సినిమాకు దేశంలో, ప్రపంచంలో ప్రసిద్ధుడు. ఫ్రెంచి న్యూ వేవ్ (కొత్త కెరటం) సినిమా ద్వారా ప్రభావితుడు. 'గోడార్డ్', 'త్రూఫో' ఫ్రెంచి పరంపరను భారత దేశంలోకి తెచ్చిన ఖ్యాతి. సినీరంగంలో అనేక జాతీయ, అంతర్జాతీయ పురస్కారాలతో సన్మానితుడు. 30 పైగా సినిమాలు. ముఖ్య సినిమాలు: 'పథేర్ పాంచాలి', 'అపూర్ సంసార్', 'చారులతా'.



**2.రిత్విక్ ఘటక్(1925-1975)-** ఢాకా, బంగ్లాదేశ్‌లో పుట్టుక. మహత్తరమైన బెంగాలీ సినీ వ్యక్తిత్వం. సత్యజిత్ రే, మృణాల్‌సేన్‌తో కలిసి సార్థక (సమాంతర) సినిమా త్రయం ఏర్పాటు. సామాజిక యథార్థాన్ని నిక్కచ్చిగా చిత్రీకరించినందుకు ప్రసిద్ధుడు. 'ఇప్టా'తో సంబంధం. కొన్ని ముఖ్యమైన పురస్కారాలతో సన్మానం. ఈయన ముఖ్య సినిమాలు: 'నాగరిక్', 'అజాంత్రిక్', 'సుబర్ణ రేఖా', 'మేఘే ఢాకా తారా'.



**3. మృణాల్ సేన్(1923- )-** ఫరీద్‌పుర్, బంగ్లాదేశ్‌లో పుట్టుక. మార్క్సిస్టు సినీ వ్యక్తిత్వ రూపం. తన సినిమాలో సమాజపు అంతర్గత శత్రువుల పరిశీలన ఆయన ఆశయం. ఆయన సినిమా 'భువన్ సోమ్' నుండి భారతదేశంలో 'కొత్త సినిమా ఉద్యమం' మొదలు. 'ఇప్టా'తో

సంబంధాలు. ఈయన సినిమాలు దేశ, విదేశాల్లో పురస్కారాలు, సన్మానాలు అందుకున్నాయి. ముఖ్య సినిమాలు : 'భువన్ సోమ్', 'కొల్‌కతా 71', 'ఏక్ దిన్......', 'ఖారిజ్'.

4. **గౌతమ్ ఘోష్ (1950- )-** బెంగాలీ సినీ దర్శక - నిర్మాత. ఫోటో విలేకరి, రంగస్థలంతో జీవితం ప్రారంభం. డాక్యుమెంటరి సినిమా క్షేత్రంలో ఎక్కువ కృషి. దేశంలో కొంతమంది ప్రముఖులపై డాక్యుమెంటరీలు నిర్మాణం. వీరి ముఖ్య సినిమాలు: 'యాత్రా', 'పార్', 'దఖల్', 'అబార్ అరణ్య'.

5. **శ్యామ్ బెనెగల్(1934- )-** హైదరాబాదు, ఆంధ్ర ప్రదేశ్‌లో పుట్టుక. హిందీ ప్రత్యామ్నాయ సినిమాలో శ్రేష్ఠమైన సినీ నిర్మాతల్లో ఒకరు. ఎస్ఎస్‌డి, ఎఫ్‌టిఐఐ కళాకారులతో సినీ నిర్మాణం. కొత్త ప్రవంతి అభివృద్ధి. 'భారత్ ఏక్ ఖోజ్' టివి సీరియల్ నిర్మాణం. దేశ, విదేశాల్లో కొన్ని ముఖ్యమైన సినీ పురస్కారాలతో సన్మానం. ముఖ్య సినిమాలు: 'మండి', 'అమర్', 'నిశాంత్', 'మంథన్', 'భూమికా'.

6. **మణి కౌల్(1944-2011)-** ఎఫ్‌టిఐఐ నుండి పట్టభద్రుడు. రిత్విక్ ఘటక్ శిష్యుడు. తరువాత అదే సంస్థలో ఉపాధ్యాయుడు. భారతీయ సినిమా కొత్త ప్రవంతికి చెందిన గొప్ప వ్యక్తిత్వం. సాహితీ విషయాలపై సినిమా తీయటంలో దిట్ట. సినిమాల ధోరణి డాక్యుమెంటరీ శైలి వైపు. వివిధ పురస్కారాలతో సన్మానం. ముఖ్య సిపిమాలు: 'ఉస్కీ రోటి', 'నౌకర్ కీ కమీజ్', 'ఆషాఢ్ కా ఏక్ దిన్', 'దువిధా'.

7. **గోవింద్ నిహలాని(1940- )-** కరాచీ, సింధ్, పాకిస్తాన్‌లో పుట్టుక. శ్యామ్ బెనెగల్‌తో కలిసి ఫోటోగ్రాఫర్‌గా కెరీర్ ప్రారంభం. 'గాంధి' లాంటి సుప్రసిద్ధ సినిమాకి ఫోటోగ్రఫీ. సామాజిక అంశాలపై సినిమాలు తీసినందుకు ప్రసిద్ధుడు. వివిధ పురస్కారాల ద్వారా సన్మానితులు. ప్రముఖ సినిమాలు: 'ఆక్రోష్', 'అర్ధసత్య', 'హజార్ చౌరాసి కీ మా', 'తమస్', 'ద్రోహ్‌కాల్', 'తక్షక్'.





**8. కేతన్ మెహతా(1952-) :** గుజరాత్‌లో పుట్టుక. గుజరాతీ సినిమా 'భవనీ - భవాయి'తో చర్చలోకి వచ్చారు. జాతీయ సినిమా పురస్కారంతో సన్మానం. సినిమాల విషయంగా సమాజంలో కీలకమైన అంశాలను ఎంచుకోవటం. సినీ నిర్మాత దీపా సాహీతో వివాహం. ముఖ్యమైన సినిమాలు: 'భవని-భవాయి', 'మిర్చ్ మసాలా', 'సర్దార్', 'మాయా మేమ్ సాహెబ్'.



**9. మీరా నాయర్ (1957-) :** రూర్కెలా, ఒడిషాలో పుట్టుక. అమెరికాలో ఉంటారు. ప్రవాస విషయాలపై సినిమాలు తీయటంలో నైపుణ్యం. ఎన్నో జాతీయ, అంతర్జాతీయ పురస్కారాలతో సన్మానం. విస్తృతంగా చర్చ జరిగిన 'సలాం బాంబే' సినిమా నిర్మాణం. ప్రసిద్ధమైన సినిమాలు: 'సలాం బాంబే', 'మిసిసిపి మసాలా', 'మాన్సూన్ వెడ్డింగ్', 'నేమ్‌సేక్'.



**10. బిమల్‌రాయ్ (1909-1966) :** ప్రధాన స్రవంతిలో అతి ప్రముఖులైన సినీ దర్శకుల్లో ఒకరు. సినిమాల విషయంగా సామాజిక అంశాల ఎంపిక. స్పష్టమైన సామాజిక, యథార్థవాద ధోరణి. జాతీయ, అంతర్జాతీయ పురస్కారాలతో సన్మానం. ముఖ్యమైన సినిమాలు: 'దో బీఘా జమీన్', 'పరిణీతా', 'బిరాజ్ బహూ', 'మధుమతి', 'బందినీ'.



**11. అదూర్ గోపాల కృష్ణన్ (1941-) :** ప్రముఖ మలయాళ సినీ దర్శకుడు - నిర్మాత. కేరళలో న్యూవేవ్ సినిమాకు పితామహుడు. మలయాళం సినిమాని ప్రపంచ స్థాయిలో నిలబెట్టడంలో కీలక పాత్ర. 30 కంటే ఎక్కువగా డాక్యుమెంటరి సినిమాలు కూడా నిర్మాణం. జాతీయ, అంతర్జాతీయ పురస్కారాలతో సన్మానం. ప్రముఖ సినిమాలు: 'స్వయంవరం', 'ముఖాముఖం', 'కథాపురుషం', 'విధేయం', 'అనంతరం'.




**12. షాజీ ఎన్ కరుణ్ (1952-) :** కేరళలో పుట్టుక. మలయాళ సినిమాలో ప్రముఖ వ్యక్తిత్వం. జాతీయ, అంతర్జాతీయ పురస్కారాలతో బాటు పద్మ పురస్కారాలతో కూడా సన్మానితులు. మలయాళీ సినిమా అభివృద్ధికి తోడ్పాటు. ముఖ్య సినిమాలు: 'పిరవి', 'వానప్రస్థం', 'కుట్టి స్రాంక్'.

**13. ఎమ్‌టి వాసుదేవన్ నాయర్(1933-) :** కేరళలో పుట్టుక. మలయాళీ సినిమాలో వివిధ పార్శ్వాలు గల గొప్ప వ్యక్తిత్వం. సాహిత్యకారుడు, స్క్రిప్ట్ రైటర్, నాట్యకారుడు, దర్శకుడు. పద్మ పురస్కారాలతో సహా సాహిత్యంలో జ్ఞానపీఠ్ పురస్కారం. కొన్ని నాటకాలు రాయటం, వాటికి దర్శకత్వం వహించటం. ప్రముఖ సినిమాలు: 'ఒరు వడక్కన్ వీరగాథ', 'కదావు', 'సదాయం', 'పరిణయం', 'నిర్మాల్యం'.

**14. మణిరత్నం(1956-) :** మదురై, తమిళనాడులో పుట్టుక. తమిళ సినిమాలో గొప్ప చెయ్యి. ఇతర భాషలు హింది, కన్నడ, తెలుగులో సినిమా రూపకల్పన. టెర్రరిజంపై 'రోజా', 'బాంబే', 'దిల్ సే' త్రయం నిర్మాణం. 'నాయగన్' లాంటి అంతర్జాతీయ ఖ్యాతి గాంచిన సినిమా నిర్మాణం. ఈ సినిమా ప్రపంచంలో 100 శ్రేష్ఠమైన సినిమాల్లో చేరింది. ముఖ్య సినిమాలు: 'నాయగన్', 'అంజలి', 'రోజా', 'బాంబే', 'దిల్ సే'.

**15. గిరీశ్ కాసరవల్లి(1950-) :** షిమోగా, కర్నాటకలో పుట్టుక. కన్నడలో సమాంతర సినిమాకు ఆద్యుడు. ఎఫ్‌టిఐఐ, పుణె పట్టభద్రుడు. నవ యథార్థవాద స్రవంతి సినిమాని బలపర్చటం. సినిమాని సాహిత్యం, సమాజంతో అనుసంధానించటంపై దృష్టి, 'కురోసావా', 'సత్యజిత్ రే', 'ఓజు', 'ఫెలిని' పరంపరని కన్నడలో వికసింప చేయటం. జాతీయ, పద్మ పురస్కారాలతో సన్మానం. ముఖ్య సినిమాలు: 'ఘటశ్రాద్ధ్', 'ద్వీప్', 'తబరనీ కథే', 'థాయి సాహెబా', 'గులాబీ టాకీస్'.

**16. బి.వి. కారంత్ (1929-2002) :** కర్నాటకలో పుట్టుక. కన్నడతో సహా హిందీలో కూడా సినిమా, రంగస్థల జగత్తులో సుపరిచిత వ్యక్తిత్వం. భారత్‌లో న్యూ వేవ్ సినిమా ఉద్యమ పితామహుల్లో ఒకరు. ఎన్‌ఎస్‌డి డైరెక్టర్‌గా ఉన్నారు. పద్మ సహా కొన్ని పురస్కారాలతో సన్మానం. కొన్ని భాషల్లో నాటకాలు, సినిమాలు. ప్రముఖ సినిమాలు: 'గోధూళి' మరియు 'వంశ్‌వృక్ష (గిరీశ్ కర్నాడ్‌తో కలిసి)', 'మన దుడి'.





17. **గిరీశ్ కర్నాడ్ (1938-) :** మాథేరాన్, మహారాష్ట్రలో పుట్టుక. బహుముఖ ప్రజ్ఞాశాలి. నిర్మాత, దర్శకుడు, అధినేత, నాట్యకారుడు. రంగస్థలంలో బెంగాలీలో బాదల్ సర్కార్, మరాఠిలో విజయ్ తెందుల్కర్, హిందిలో మోహన్ రాకేశ్‌కి ఉన్న స్థానమే కన్నడలో గిరీశ్ కర్నాడ్‌ది. ముఖ్య సినిమాలు: 'వంశ్‌వృక్ష' మరియు 'గోధూళి' (బి.వి. కారంత్‌తో కలిసి), 'ఫారెస్ట్', 'చెలువి', 'ఉత్సవ్'.



18. **జాహ్ను బారువా(1952...) :** అస్సామీ సినిమాలో చాలా ముఖ్యమైన సినీ దర్శకుల్లో ఒకరు.హిందిలో కూడా సినిమాలు తీసారు. గొప్ప సినీ దర్శకుడు. బిఎన్ సైకియాతో కలిసి అస్సామి ఆర్ట్ సినిమాకు పునాదులు వేశారు. వివిధ సినిమా పురస్కారాలతో సన్మానం. ముఖ్య సినిమాలు: 'ముంబై కటింగ్', 'హర్ పల్', 'మైనే గాంధికో నహి మారా', 'అధికార్', 'ఏక్ కహాని', 'అపరూప్'.



19. **అబ్బాస్ కియారుస్తామీ (1940) :** తెహ్‌రాన్, ఇరాన్‌లో పుట్టుక. గొప్ప ఇరాని సినీ దర్శకుడు. 1960లలో ఇరాన్‌లో న్యూ వేవ్ సినిమా ఉద్యమాన్ని ప్రారంభించిన ఘనత. సామాజిక, రాజకీయ దృష్టితో సినిమాల నిర్మాణం. కథ చెప్పడంలో ప్రత్యేకమైన కావ్యాత్మక పద్ధతి. సమకాలీన ఇరానీ కవితని తన సినిమాల్లో అద్భుత రీతిలో ఉపయోగించుకున్న ఘనత. గతిశీల చిన్న కెమేరా విలక్షణ వాడుక. గ్రామీణ సమాజం గురించి తిరుగులేని పట్టు. కొన్ని ప్రపంచ స్థాయి పురస్కారాలతో సన్మానం. ముఖ్య సినిమాలు : 'కోకర్ త్రయం', 'టుస్ట్ ఆఫ్ చెరి', 'ది విండ్ విల్ క్యారి అజ్'.




20. **మాజిద్ మజీది (1959) :** తెహరాన్, ఇరాన్‌లో పుట్టుక. ఇరాని సినిమాకి పెద్ద దిక్కు. రంగస్థలం నుండి తన కెరియర్ మొదలు. క్లోజ్‌డ్ సొసైటీలలో సినిమాను ఎలా ఉపయోగించుకోవచ్చో రుజువు చేసిన ఘనత. మానవీయ స్పందనలకు సంబంధించి గొప్ప సినీ దర్శకుడిగా ప్రఖ్యాతి. అంతర్జాతీయ పురస్కారాలతో సన్మానం. ప్రముఖ సినిమాలు: 'చిల్డ్రెన్ ఆఫ్ హెవెన్', 'కలర్ ఆఫ్ ప్యారడయిజ్', 'బరాన్', 'ది సాంగ్ ఆఫ్ స్పారో', 'ది విల్లో ట్రీ', 'ఫాదర్'.

**21. జఫర్ పనాహి(1960–)** : ఇరానీ సినిమాలో ఒక పెద్ద దర్శకుడు. 'విలోరియో డి సికా', 'కియారుస్తామీ'ల ప్రభావం. ఇరాన్‌లో న్యూ వేవ్ సినిమా ఉద్యమంతో సంబంధం. 'కియారుస్తామీ' సహాయకుడిగా సినిమా జీవితం ప్రారంభం. సినిమాల్లో నవ యథార్థవాద, మానవతావాద దృష్టి. ఇరానీ సమాజంలో మహిళలు, పిల్లల పరిస్థితిపై లోతైన దృష్టి. వీరి సినిమాలపై ఇరాన్‌లో నిషేధం. ప్రభుత్వం ద్వారా నిర్బంధించబడి ప్రస్తుతం జైల్లో శిక్ష అనుభవించటం. ముఖ్య సినిమాలు: 'ఆఫ్‌సైడ్', 'ది వైట్ బెలూన్', 'సర్కిల్', 'ది మిర్రర్'.

**22. మొహ్‌సిన్ మఖమల్‌బాఫ్(1957–)** : శ్రేష్ఠ ఇరానీ సినీ దర్శకుడు. ఇరాన్‌లో న్యూ వేవ్ సినిమా ఉద్యమ ఆద్యుల్లో ఒకరు. సినిమాల్లో రాజకీయ అంశాలను లేవనెత్తటం, సామాజిక, రాజకీయ నేపథ్యంపై లోతైన దృష్టి. 2005లో స్వదేశం విడిచి వెళ్ళడం. ప్రస్తుతం ఫ్రాన్సులో నివాసం. అంతర్జాతీయ స్థాయిలో కొన్ని పురస్కారాలతో సన్మానం. ముఖ్య సినిమాలు: 'బాయ్‌కాట్', 'స్ట్రీట్ వెండర్', 'బైస్కిలిస్ట్', 'సైలెన్స్', 'కందహార్'.

**23. అస్గర్ ఫర్హాదీ(1972–)** : ఇరానీ సినిమాలో ప్రతిభావంతుడైన యువ సినీ సృజనశీలి. 'ఇరానీ యువ – సినిమా సంఘం'తో సంబంధాలు. ఆస్కార్ పురస్కారం అందుకున్న ఏకైక ఇరానీ సినీ దర్శకుడు. ఇతర ప్రముఖ ప్రపంచ పురస్కారాలు కూడా పొందారు. ఇరానీ సమాజం గురించి లోతైన అవగాహన. ముఖ్య సినిమాలు: 'డాన్సింగ్ ఇన్ ది డస్ట్', 'బ్యూటిఫుల్ సిటి', 'ఫైర్ వర్క్స్ వెడ్నెస్‌డే', 'ఎ సెపరేషన్'.

**24. అకిరా కురొసావా(1910–1998)** : జపాన్‌లో పుట్టుక. ప్రపంచ సర్వకాలిక శ్రేష్ఠ సినీ దర్శకుడు. 57 ఏళ్ళ సినీ ప్రస్థానం. 30 కంటే ఎక్కువ సినిమాల రూపకల్పన. కళారంగంలో శతాబ్దపు ఆసియన్ అని ప్రకటింపబడ్డారు. దోస్తోవ్‌స్కీ, షేక్స్‌పియర్ ద్వారా ప్రభావితులు. అర్థవంతమైన సినిమా పరంపరకు పునాదులు వేయటం. దేశ, విదేశ అన్ని ప్రముఖ పురస్కారాల ద్వారా సమ్మానితులు. ముఖ్య సినిమాలు: 'రషోమోన్', 'ఇకీరు', 'సెవెన్ సమురాయి', 'యోజింబో', 'కేగేముశా'.





**25. యాశుజిరో ఓజు(1903-1963) :** శ్రేష్ఠ జపానీ సినీ దర్శకుడు. ప్రపంచ సినిమా రంగంలో ఒక శ్రేష్ఠ వ్యక్తిత్వం. అతని సినిమా 'టోకియో స్టోరీ'కి ప్రపంచ సర్వకాలిక శ్రేష్ఠ సినిమా హోదా. సాంకేతిక నైపుణ్యం, వివరణాత్మక విశ్లేషణలో అందెవేసిన చెయ్యి. ఆయన గొప్ప పరంపర ప్రపంచ సినిమాపై గాఢమైన ప్రభావం చూపింది. ముఖ్య సినిమాలు: 'టోకియో స్టోరి', 'లేట్ స్ప్రింగ్', 'ఎర్లీ సమ్మర్', 'ఫ్లోటింగ్ వీడ్స్'.



**26. హయావో మియాజాకి(1941-) :** జపానీ సినిమాలో శ్రేష్ఠ సినీ దర్శకుడు. యానిమేషన్ సినిమా రంగంలో ప్రపంచంలోనే ఉత్తమ కృషి. ఆయన సినిమాలు మానవత్వం, సాంకేతికత, ప్రకృతి యొక్క అద్భుతమైన కలయిక. దేశ, విదేశాల ఎన్నో ప్రముఖ పురస్కారాలు అందుకున్నారు. ముఖ్య సినిమాలు: 'స్పిరిటెడ్ అవే', 'మై నైబర్ టోతోరో', 'ప్రిన్సెస్ మోనోనోకో', 'ఉకిముతి', 'హౌల్స్ మూవింగ్ క్యాజువల్'.



**27. కెంజి మిజోగుచి(1898-1956) :** జపాన్ సినిమాలో అందరికంటే పాత, ప్రముఖమైన సినీ దర్శకుల్లో ఒకరిగా పరిగణించబడతారు. కురోసావా, గోదార్డ్, తార్కోవ్‌స్కీ లాంటి సినీ దర్శకులపై ప్రభావం. సినిమాల ప్రారంభ యుగంలో ఈయన ద్వారా కొన్ని కొత్త ప్రయోగాలు. ముఖ్య సినిమాలు: 'ఉగేత్సు', 'విక్టరీ ఆఫ్ విమెన్', 'మై లవ్ హాజ్ బీన్ బర్నింగ్'.



**28. జ్యాఁ లుక్ గోదార్డ్(1930-) :** పేరిస్, ఫ్రాన్స్‌లో పుట్టుక. తన సమయపు సినీ స్రవంతిని మార్చి వేసిన అత్యంత విప్లవాత్మక సినీ దర్శకుడు. హాలీవుడ్‌ని అనుకరిస్తున్నదని సమకాలీన ఫ్రెంచి సినిమాపై విమర్శ. న్యూ వేవ్ సినిమా ఉద్యమం ఆద్యుల్లో ఒకరు. ఆలోచనాపరంగా మార్క్సిజంకు దగ్గర. సినిమాలో నేరేటివ్ సిద్ధాంతం అభివృద్ధి చేసిన ఘనత. ప్రముఖ సినిమాలు : 'బ్రెత్‌లెస్', 'ది లిటిల్ సోల్జర్', 'కాంటెమ్ప్ట్', 'మై లైఫ్ టు లివ్', 'బ్యాండ్ ఆఫ్ ఔట్ సైడర్స్', 'అల్ఫావిలే.

29. ఫ్రాన్సువా త్రూఫో (1932-1984) : శ్రేష్ఠ ఫ్రెంచి సినీ దర్శకుడు. ఫ్రెంచి న్యూ వేవ్ సినిమా ఆద్యుడు. సైన్యం నుండి పారిపోయి వచ్చినవాడు. ఆయన సినిమా 'ది ఫోర్ హండ్రెడ్ బ్లోస్'తో న్యూ వేవ్ సినిమా మొదలైందని అంటారు. ప్రపంచంలోని అన్ని పెద్ద పురస్కారాలూ అందుకున్నారు. ఆయన పరంపర నీడ ప్రపంచమంతటా విస్తరించి ఉంది. ముఖ్య సినిమాలు : 'ది ఫోర్ హండ్రెడ్ బ్లోస్', 'షుట్ ద పియానో ప్లేయర్', 'ద సాఫ్ట్ స్కిన్', 'ఫారెన్ హీట్ 451', 'డే అండ్ నైట్', 'టూ ఇంగ్లీష్ గర్ల్స్', 'స్టోలెన్ కిసెస్', 'ది లాస్ట్ మెట్రో'.



30. అలేఁ రేనే(1922-) : ఫ్రెంచి సినిమాకి చెందిన ఇంకో గొప్ప సిని దర్శకుడు. న్యూ వేవ్ ఉద్యమంతో సంబంధం. చైతన్యం, స్మృతి, కల్పన ఉన్న గొప్ప నిర్మాత. ఈయన సినిమాల్లో ఆధునికత, వామపక్షవాదం ఛాయలు ఉంటాయి. వీరికి దేశ, విదేశ పెద్ద సినీ పురస్కారాలు ఎన్నో లభించాయి. ముఖ్య సినిమాలు: 'నైట్ అండ్ ఫాగ్', 'లాస్ట్ ఇయర్ ఎట్ మెరీన్‌బాడ్', 'సేమ్ ఓల్డ్ సాంగ్', 'హిరోషిమా మొన్ అమొర్'.



31. రాబర్ట్ బ్రెసాఁ(1901-1999) : ఫ్రెంచి సినిమా ప్రముఖుడు. న్యూ వేవ్ ఉద్యమంలో భాగస్వామి. అధ్యాత్మిక, మతపరమైన ఆలోచనలతో ప్రభావితుడు. ఉన్నదున్నట్టు చెప్పే సామర్థ్యం. ఆయన సినిమాల్లో కూడా ఇది కనబడుతుంది. గోదార్డ్ బ్రెసాఁ గురించి ఇలా అన్నాడు," ఎట్లాగైతే దోస్తోవ్‌స్కీ రష్యన్ నవలో, మోజార్ట్ జర్మన్ సంగీతమో అట్లా బ్రెసాఁనే ఫ్రెంచి సినిమా." సినిమాలో పవిత్రమైన సాధువు హోదా. ఆరోగ్యకరమైన ట్రెండ్‌కు పునాది వేయటం. ముఖ్య సినిమాలు: 'ఏంజెల్స్ ఆఫ్ స్ట్రీట్', 'డైరీ ఆఫ్ ఏ కంట్రీ ప్రీస్ట్', 'ఏ జెంటిల్ వుమన్', 'పిక్ పాకెట్', 'బాల్తజార్', 'ఏ మ్యాన్ ఎస్కేప్డ్'.



32. ఎగ్నెస్ వర్దా(1928-) : బ్రసెల్స్, బెల్జియంలో పుట్టుక. పేరుగాంచిన మహిళా ఫ్రెంచి సినీ దర్శకురాలు. యథార్థవాదం, సామాజిక అంశాలు, స్త్రీల సమస్యల పట్ల సంవేదనగల సృజనశీలి. ప్రత్యేకమైన ప్రయోగాత్మక సాంకేతికత వాడుక. ముఖ్య సినిమాలు: 'హ్యాపీనెస్', 'ది క్రీచర్స్', 'ఫార్ ఫ్రమ్ వియత్నాం', 'ది యంగ్ గర్ల్ టర్న్స్ 25', 'వేగాబాండ్', 'ది గ్లేనర్స్ అండ్ ఐ', 'బీచెస్ ఆఫ్ ఎగ్నెస్'.





33. ఫెదరికో ఫెలిని (1920-1993) : ఇటాలియన్ సినిమాలో అందరికంటే శ్రేష్ఠ సినీ దర్శకుడు. ప్రపంచ సినిమా స్రవంతిని లోతుగా ప్రభావితం చేసిన వాడు. కల్పన, యథార్థం రెంటిని కలపడంలో అద్భుత సామర్ధ్యం. దేశ, విదేశాల అన్ని ప్రముఖ పురస్కారాలు అందుకున్నారు. ముఖ్య సినిమాలు: '8-1/2', 'అమర్కార్డ్', 'లా స్ట్రాడా', 'జూలియట్ ఆఫ్ ద స్పిరిట్స్'.



34 మైకెలెంజెలో అంటోనియాని(1912-2007) : శ్రేష్ఠ ఇటాలియన్ సినీ సృజనశీలి. ఆధునికతావాది దర్శకుడు. ఆధునికత, అసంతృప్తి త్రయం (ది ఎడ్వెంచర్, ది నైట్, ఎక్లిప్స్)తో ప్రసిద్ధి. నేరేటివ్ సినిమాని కొత్త తరహాలో నిర్వచించారు. వారి సినిమాలను 'అవకాశాల' సినిమా కూడా అంటారు. ముఖ్య సినిమాలు: 'స్టే ఆఫ్ లవ్ ఎఫయిర్', 'ఎడ్వెంచర్', 'క్రై', 'ది నైట్', 'ఎక్లిప్స్', 'ది ప్యాసెంజర్', 'రెడ్ డెజర్ట్'.



35. విక్టోరియో డి సికా(1901-1974) : ఇటాలియన్ శ్రేష్ఠ సినీ దర్శకుడు. నయా యథార్థవాద సినిమా పెద్ద దిక్కు. దేశ, విదేశ ప్రముఖ పురస్కారాలు ఎన్నో అందుకున్నారు. ఆయన సినిమా 'ది బైసికిల్ థీవ్స్'కు ప్రపంచ సినిమాలో ఒక క్లాసిక్‌గా గుర్తింపు. అభినేతగా కూడా పేరొందారు. ముఖ్య సినిమాలు: 'షూ షైన్', 'మిరేకల్ ఇన్ మిలాన్', 'లాస్ట్ జడ్జిమెంట్', 'గోల్డ్ ఆఫ్ నేపల్స్', 'యస్టర్డే టుడే టుమారో', 'ది బైసికిల్ థీవ్స్'.



36. సర్గియో లియోన్(1929-1989) : ఇటాలియన్ సినీ దర్శకులు. క్లోజ్-అప్ షాట్స్‌తో పాటు లాంగ్ షాట్స్‌లో కూడా నిపుణులు. అమెరికా / పాశ్చాత్య ఆటవికతను బహిర్గతపరచిన సినీ దర్శకుల బృందంలో చేరిక. చారిత్రక వాఖ్యానాల తరుణంలో వారి ఈ ప్రయత్నం చాలా కీలకం. జాతీయ, అంతర్జాతీయ పురస్కారాలతో సన్మానితులు. ముఖ్య సినిమాలు: 'ది గుడ్, ది బ్యాడ్ అండ్ అగ్లీ', 'వన్స్ అపాన్ ఎ టైమ్ ఇన్ వెస్ట్', 'ఫిస్ట్‌ఫుల్ ఆఫ్ డాలర్స్', 'ఫర్ ఎ ఫ్యూ డాలర్స్ మోర్'.

**37. వాంగ్ కార్ వాయి(1958–) :** హాంకాగ్, చైనాలో ప్రతిభావంతుడైన సినీ దర్శకుడు. సెకండ్ వేవ్ సినీ ఉద్యమంతో సంబంధం. దృష్టి, సంవేదన కారణంగా ప్రపంచ మంతటా చర్చించబడ్డ వ్యక్తి. ఆధునిక సినిమా శ్రేష్ఠ దర్శకుల్లో ఒకరు. కొన్ని అంతర్జాతీయ పురస్కారాలతో సన్మానితులు. ముఖ్య సినిమాలు: 'ఇన్ ది మూడ్ ఆఫ్ లవ్', 'హ్యాపీ టుగెదర్', 'డేస్ ఆఫ్ బీయింగ్ వైల్డ్', 'చుంగ్‌కింగ్ ఎక్స్‌ప్రెస్', 'ది గ్రాండ్‌మాస్టర్స్'.

**38. పార్క్ వుక్ చాన్(1963–) :** ప్రతిభావంతుడైన కొరియా సినీ దర్శకుడు. కొరియన్ సినిమాకు ప్రపంచ స్థాయిలో ఖ్యాతి తెచ్చి పెట్టిన ఘనత. తన సినిమాల్లో స్వచ్ఛత విషయంలో గుర్తించబడిన, సన్మానించబడిన వ్యక్తి. కొన్ని కీలకమైన పురస్కారాలు అందుకున్నారు. ఆసియా ఖండంలో అత్యంత ప్రతిభావంతుడైన యువ దర్శకుడి హోదా పొందిన వాడు. ప్రముఖ సినిమాలు: 'జాయింట్ సెక్యూరిటీ ఏరియా', 'ఓల్డ్ బాయిస్', 'స్టోకర్', 'సింపతి ఫర్ మి. వెనెగ్నెస్', 'థర్స్ట్'.

**39. అల్ఫ్రెడ్ హిచ్‌కాక్(1899–1980) :** శ్రేష్ఠ బ్రిటిష్ సినీదర్శకుడు. తరువాత అమెరికా పౌరసత్వం. మనస్తత్వ సినిమా ఘనుడు. మూకీ సినిమా తరువాత టాకీ యుగంలో కూడా పని చేయటం. బ్రిటన్‌లోనే కాక ప్రపంచం మొత్తంలో సర్వశ్రేష్ఠ సినీ దర్శక హోదా కలిగినవాడు. కెమేరా, కూర్పులో అద్భుత ప్రతిభ కనబరిచినవారు. ఆయన సినిమాలు 'వెర్టిగో', 'సైకో' ప్రపంచ క్లాసిక్ హోదా పొందినవి. ముఖ్య సినిమాలు: 'వెర్టిగో', 'సైకో', 'రెబెకా', 'సబొటేజ్', 'ది బర్డ్స్', 'నొటోరియస్', 'రియర్ విండో'.

**40. చార్లీ చాప్లిన్ (1889–1977) :** ఇంగ్లాండ్‌లో పుట్టుక. మూకీ సినిమా యుగంలో అందరికంటే పెద్ద సినీ దర్శకుడు, నిర్మాత, నటుడు. హాస్యానికి మకుటం లేని మహారాజు. గంభీరమైన విషయాలను తన హాస్యం ద్వారా చెప్పగల గొప్ప సమర్థుడు. సామాజిక, రాజకీయ దృష్టి. 'స్టేజ్ లైట్ కెమేరా' విలక్షణ వినియోగం. జార్జ్ బెర్నార్డ్ షా ఆయన్ను సినిమా పరిశ్రమకు చెందిన ఏకైక 'జీనియస్' అన్నాడు. ముఖ్య సినిమాలు: 'గోల్డ్ రష్', 'సర్కస్', 'సిటీ లైట్స్', 'ది గ్రేట్ డిక్టేటర్', 'ది కిడ్'.





41. **ఇంగ్మార్ బెర్గ్‌మాన్(1918 2007)** స్వీడిష్ సినీ దర్శకుడు ఈయన ప్రపంచంలోనే అతి గొప్ప సినీ దర్శకుల్లో ఒకరని వూడి ఎలెన్ అన్నారు సినిమాకి సంబంధించిన అన్ని ప్రముఖ పురస్కారాలు ఈయనకు అందాయి మృత్యువు, మతపరమైన నమ్మకాలు, ఒంటరితనం గురించి లోతైన పరిశీలన ఈయన సినిమాల్లోప్రత్యేకత నూటయాభై కంటే ఎక్కువ నాటకాలకు కూడా దర్శకత్వం ఎక్కువ భాగం సినిమాల స్క్రిప్టు కూడా తాను రాసుకున్నదే ప్రపంచ సినిమాపై ప్రగాఢమైన ముద్ర వేశారు ముఖ్య సినిమాలు 'ది ఎవెంత్ సీల్', 'ఫేని అండ్ అలెగ్జాండర్', 'పెర్సోనా', 'క్రైం అండ్ విస్పర్స్', 'వైల్డ్ స్ట్రాబెరీస్'



42. **అంద్రే తార్కోవ్‌స్కీ (1932 1986)** శ్రేష్ఠ రష్యన్ సినీ దర్శకుడు రచయిత, సంపాదకుడు, నాటకకారుడు కూడా సినిమాకు ఓ కొత్త భాష ఆవిష్కరించిన ఘనత సందేశాత్మక సినిమా పరంపర నిర్మించటం ప్రపంచపు అన్ని పెద్ద పురస్కారాలు అందుకున్నారు ఇంగ్మార్ బెర్గ్‌మాన్ ఈయన్ని అత్యుత్తమ సినీ దర్శకుడిగా గుర్తించారు 'లాంగ్ శాట్స్' నిపుణునిగా గుర్తింపు ముఖ్య సినిమాలు 'ఇవాన్స్ చైల్డ్ హుడ్', 'ది మిర్రర్', 'స్టాకర్', 'శాక్రిఫైస్', 'సోలారిస్'



43. **లార్స్ వాన్ ట్రియర్(1956 )** · కోపెన్‌హెగెన్, డెన్మార్క్‌లో పుట్టుక ప్రఖ్యాత డేనిష్ సినీ దర్శకుడు 'డాగ్మా 95' అనే సామూహిక సినీ ఉద్యమంతో సంబంధం ఇది ఒక కొత్త ఉద్యమం కెమేరా వాడుకలో ప్రపంచమంతటా ప్రసిద్ధుడు ఆయన సినిమాల్లో చాలా వైవిధ్యం కొన్ని ముఖ్యమైన సినీ పురస్కారాలతో సన్మానితులు ముఖ్య సినిమాలు 'మెలాంకలియా', 'యాంటిక్రైస్ట్', 'డాన్స్ ఇన్ దార్క్', 'డాగ్‌విలే', 'బ్రేకింగ్ ది వేవ్స్'



44. **ఫ్రిట్జ్ లాంగ్(1890 1976)** వియన్నా, ఆస్ట్రియాలో పుట్టుక ఆస్ట్రియన్ అమెరికన్ సినీ దర్శకుడు జర్మన్ ఉద్యమం 'ఎక్స్‌ప్రెషనిజం'తో సంబంధం మూకీ యుగంలో 'మెట్రోపోలిస్' వంటి సినిమా నిర్మాణం హిట్లర్ మంత్రి గోబల్స్ ఆయన్ను తరిమేయాలనుకున్నాడు ఆయన పారిపోయి ఫ్రాన్స్ వెళ్ళారు, మరలా అక్కడ నుండి అమెరికాకు మొదట ప్రపంచ యుద్ధమప్పుడు ఆయన సైన్యంలో ఉన్నారు ముఖ్య సినిమాలు 'ఎం', 'మెట్రోపోలిస్', 'స్కార్లెట్ స్ట్రీట్', 'ఫ్యూరి', 'ది టెస్టమెంట్ అఫ్ డా మాబుస్'

**45. రోమన్ పోలాంస్కీ (1933 ) :** ప్యారిస్, ఫ్రాన్స్‌లో పుట్టుక పోలండ్, బ్రిటన్, ఫ్రాన్స్, అమెరికాల్లో సినీ నిర్మాణం నిజమైన అర్థంలో అంతర్జాతీయ సినీ దర్శకుడు పోలండ్‌లో 'హోలోకాస్ట్'ని దగ్గర నుండి చూశారు మానవ మనస్తత్వం గురించి మంచి అవగాహన ముఖ్య సినిమాలు 'ది పియానిస్ట్', 'రోజమేరి బేబి', 'ది ఘోస్ట్ రైడర్', 'చైనా టౌన్', 'ది రివెంజ్'

**46 డేవిడ్ లీన్(1908 1991) .** బ్రిటన్‌లో పుట్టుక శ్రేష్ఠ బ్రిటిష్ సినీ దర్శకుల కోవలో ఉంటాడు క్లాసిక్, స్వచ్ఛత కోవకు చెందిన వాడు ఈయన సినిమాల ప్రభావం ఐరోపా అంతటా స్పష్టంగా చూడవచ్చు కొన్ని ప్రముఖ పురస్కారాల గ్రహీత ముఖ్య సినిమాలు 'ది బ్రిడ్జ్ ఆన్ ది రివర్ క్వాయ్', 'డా జివాగో', 'గ్రేట్ ఎక్స్‌పెక్టేషన్స్', 'బ్రీఫ్ ఎన్‌కౌంటర్', 'ఆలివర్ ట్విస్ట్', 'లారెన్స్ ఆఫ్ అరేబియా'

**47. ఎలియా కజాన్(1909 2003) ·** అమెరికా సినీ దర్శకుడు హాలివుడ్ సినిమా పరిశ్రమలో పేరొందిన ఘనుడు సోషలిజం పట్ల మొగ్గు సామాజిక సందేశాత్మకత సినిమాల నిర్మాణం సిగసధలి మహారధి కూడా మర్లిన్ బ్రాండో, జేమ్స్ డీన్ లాంటి కళాకారులను పరిచయం చేసిన ఘనత రాజకీయ సినిమా నిర్మాణం కూడా 'మహా మాంద్యం' రోజుల్లో సోషలిస్టు పార్టీ సభ్యత్వం ముఖ్య సినిమాలు 'ఆన్ ది వాటర్ ఫ్రంట్', 'ఈస్ట్ ఆఫ్ ఈడెన్', 'జెంటిల్‌మాన్ అగ్రిమెంట్', 'బేబి డాల్', 'ఎ ఫేస్ ఇన్ ది క్రౌడ్', 'ఎ స్ట్రీట్ కార్ నేమ్డ్ డిజైర్'

**48 పెడ్రో అల్మోడోవర్ (1949 )** స్పానిష్ సినీ దర్శకుడు ఆధునిక సమాజం, ప్రపంచం గురించి దృఢమైన అవగాహన తాను గే (స్వలింగికుడు)' అంటూ బహిరంగ ఒప్పుకోలు స్త్రీ పాత్రల చుట్టూ సినిమా నడిపించడం సమాజం గర్హించిన విషయాలపై సినిమా తీసే సాహసం కొన్ని పెద్ద పురస్కారాలు అందుకున్నాడు ప్రముఖ సినిమాలు 'టాక్ టు హర్', 'వుమన్ ఆన్ ది వర్జ్ ఆఫ్ నెర్వస్ బ్రేక్‌డౌన్', 'ఆల్ ఎబౌట్ మై మదర్', 'వోల్వర్', 'బ్రోకెన్ ఎంబ్రేసెస్'





49. మిలోస్ ఫోర్‌మ్యాన్(1932 ) . చెకోస్లోవాకియాలో పుట్టిక చెక్ అమెరికన్ సినీ దర్శకుడు గంభీరమైన విషయాలు హాస్యం ద్వారా చెప్పగల అద్భుత సామర్థ్యం డాక్యుమెంటరీ శైలిలో సినిమా నిర్మాణ పద్ధతిని అవలంబించారు సాధారణ పాత్రల ఆధారంగా పెద్ద సినిమాలు తీయటం కొన్ని కీలకమైన సినీ పురస్కారాలు అందుకున్నారు ముఖ్య సినిమాలు 'వన్ ఫ్ల్యూ ఓవర్ ది కకూస్ నెస్ట్', 'అమాడ్యుయస్', 'టేకింగ్ ఆఫ్', 'హెయిర్', 'ది ఘోస్ట్ ఆఫ్ మ్యూనిచ్', 'మ్యాన్ ఆన్ ది మూన్'



50. ఆర్సన్ వెల్స్(1915 1985) : అమెరికన్ సినీ దర్శకుడు రంగస్థలి నుంచి సినిమాకు రాక రేడియో, థియేటర్, సినిమా మూడు మాధ్యమాల్లో తన ఘనత చాటింపు హెచ్ జి వెల్స్ నవల 'వార్ ఆఫ్ వరల్డ్స్'కి రేడియో అనుసరణ వల్ల అభ్యుదయ, యధార్ధ, వామపక్షవాదిగా ముద్ర ప్రముఖ పురస్కారాలతో సన్మానితులు ముఖ్య సినిమాలు 'సిటిజన్ కేన్', 'టచ్ ఆఫ్ ఈవిల్', 'ది థర్డ్ మ్యాన్', 'ది లేడీ ఫ్రమ్ షాంఘయ్', 'ఎఫ్ ఫర్ ఫేక్', 'ది అర్కాడీన్'



51. ఇల్మాజ్ గునే(1937 1984) : శ్రేష్ట టర్కీ సినీ దర్శకుడు కుర్ద్ శాఖతో సంబంధాలు తన సినిమాల్లో మెలో డ్రామా, యుద్ధం లాంటి విషయాలతో ముందుకు వెళతారు జీవితం, సామాజిక వాస్తవాలపై వక్కాణింపు ప్రభుత్వంతో ఎప్పుడూ పడలేదు సోషలిస్టు నవల రాసినందుకు జైలు తరువాత హత్యా నేరారోపణ దీర్ఘ కాలం జైలు శిక్ష ముఖ్య సినిమాలు 'హోప్', 'పెన్', 'హోప్‌లెస్', 'వరీ', 'ది వాల్', 'యోల్', 'ది మిజనేబుల్'



52 జోల్తాన్ ఫాబరి(1917 1994) శ్రేష్ఠ హంగేరీ సినీ దర్శకుడు కళ తాలూకు క్లాసికల్, అకడమిక్ రెండు రకాల సాంకేతికతను ఉపయోగించుకున్నారు వీరి సినిమాల్లో ఇటాలి నవ యథార్థవాదం, ఫ్రాన్స్ కావ్యాత్మక యధార్ధవాదం మధ్య అనుసంధానం కనబడుతుంది నేరేటివ్, ఫ్లాష్‌బ్యాక్ సాంకేతికత అద్భుతంగా ఉపయోగించుకున్నారు సినిమా వస్తువుగా సాహిత్య గ్రంధాలను ఎంచుకోవటం ఆయన ప్రత్యేకత కొన్ని కీలకమైన పురస్కారాలతో సన్మానాలు ముఖ్య సినిమాలు 'ది ఫిఫ్త్ సీల్', 'ది బాయిస్ ఆఫ్ పాల్ స్ట్రీట్', 'ది టోథ్ ఫ్యామిలి', 'మెరి గో రౌండ్'

**53. బేలా తార్(1955 )** · హంగేరికి చెందిన ప్రపంచ ప్రఖ్యాత సినీ దర్శకులు నయా ఆధునిక సినిమా ఉద్యమం ద్వారా ప్రభావితులు వెనకబడిన, పేదల, కార్మికుల జీవితాలపై తన పనిని కేంద్రీకరించారు తాత్విక సూక్ష్మగ్రాహ్యతలో నిష్ణాతుడి హోదా దృశ్య సూక్ష్మగ్రాహ్యత సమర్ధవంతంగా ఉపయోగించుట తార్కోవ్‌స్కీ సినిమాలతో సారూప్యత కొన్ని కీలకమైన పురస్కారాలతో సన్మానం ముఖ్య సినిమాలు 'ది ట్యూరిన్ హార్స్', 'ది మ్యాన్ ఫ్రమ్ లండన్', 'ఔట్‌సైడర్', 'డ్యామ్‌నేషన్', 'స్టాన్స్ ట్యాంగో'



**54. జ్యాఁ రేనివా (1894 1979):** పారిస్, ఫ్రాన్స్‌లో పుట్టుక శ్రేష్ఠ ఫ్రెంచి సినీ దర్శకుడు మూకీ నుండి టాకీ సినిమాల వరకు సినిమా నిర్మాణంలో క్రియాశీల పాత్ర ఒక పెద్ద రచయితగా కూడా పరిచయం ఆయన సినిమాల్లో 'గ్రాండ్ ఇల్యూజన్', 'రూల్స్ ఆఫ్ ది గేమ్'ని ప్రపంచంలోనే శ్రేష్ఠతమ సినిమాలుగా పరిగణిస్తారు బి ఎఫ్ ఐ ఆయన్ని సర్వకాల శ్రేష్ఠతమ దర్శకుల్లో ఒకరిగా గుర్తించింది ఆర్సన్ వెల్స్ ఆయన్ను శ్రేష్ఠాతిశ్రేష్ఠ దర్శకుడిగా గుర్తించారు ఆయన పరంపరలో సినిమా నిర్మాణం దీర్ఘకాల అభివృద్ధి ముఖ్య సినిమాలు 'గ్రాండ్ ఇల్యూజన్', 'రూల్స్ ఆఫ్ ది గేమ్', 'ది రివర్', 'ఫ్రెంచ్ కాన్‌కాన్, 'ది లోవర్ డెప్త్స్'



**55. బెర్నార్డో బెర్తొలుచి(1941-) :** ఇటలీలో పుట్టుక పెద్ద సినీ దర్శకుడిగా పేరు మొదట్లో కవి కావాలనుకున్నారు తమ దేశస్థుడైన సినీ నిర్మాత విస్కోంతి లాగే ఈయన కూడా మార్క్సిస్టుగా పేరు ఉంది తమ సినిమా 'నోవేసెంటో'లో రైతు పోరాటం చిత్రీకరించటం చర్చకు దారి తీసింది 'కన్ఫర్మిస్ట్' సినిమాలో ఫాసిజంపై తీవ్ర విమర్శ ముఖ్య సినిమాలు 'నోవేసెంటో', 'ది కన్ఫర్మిస్ట్', 'ది లాస్ట్ ఎంపరర్స్', 'లాస్ట్ ట్యాంగో ఇన్ ప్యారిస్'





56. స్టాన్లీ క్యూబ్రిక్(1928  1999) . హాలీవుడ్ సినిమా పరిశ్రమలో పెద్ద సినీ దర్శకుడు  అమెరికా కథలు, నవలలను సినిమాగా మలచడంలో దిట్ట  ఈయన సినిమాల్లో బలమైన వైవిధ్యం   యుద్ధం, నేరం, హాస్యం, ప్రేమ, చరిత్ర, శాస్త్రం లాంటి విషయాలను ఎంచుకోవటం ఇరవయ్యవ శతాబ్దపు సినిమాకు చెప్పుకోదగిన తోడ్పాటు  ఆర్సన్ వెల్స్ ఈయన్ను శ్రేష్ఠుడిగా గుర్తించారు  సినిమాటోగ్రఫీలో గొప్ప నైపుణ్యం  పనిముట్లు, లెన్సులు బాగా ఉపయోగించుకోవటం  ముఖ్య సినిమాలు  'క్లాక్ వర్క్ ఆరెంజ్', '2001 స్పేస్ ఒడిసి', 'ది షైనింగ్', 'ఫుల్ మెటల్ జాకెట్', 'స్పార్టకస్'



57. ఫ్రాన్సిస్ ఫోర్డ్ కపోలా(1939  ) : అమెరికా శ్రేష్ఠ సినీ దర్శకుల్లో ఒకరు  హాలీవుడ్ సినీ పరిశ్రమలో మౌలికత ఉన్న, ప్రభావం చూపగల దర్శకుల్లో పరిగణించబడతారు  తోటి సినీ సహాధ్యాయులతో కలిసి 'న్యూ హాలీవుడ్ స్రవంతి నిర్మాణం  సినీ పరంపర సాంప్రదాయిక ఆధారాలను సవాలు చేయటం  వస్తువు ఎన్నుకోవటంలో హాలీవుడ్లో సాహసవంతమైన నిర్ణయాలకు ప్రసిద్ధి  కొన్ని పెద్ద పురస్కారాలతో సన్మానితులు  ముఖ్య సినిమాలు  'గాడ్‌ఫాదర్ సిరీస్', 'ప్యాటన్', 'కన్వర్సేషన్', 'అపోకెలిప్స్ నౌ', 'ది రెయిన్‌మేకర్', 'ట్విస్ట్'



58. క్లింట్ ఈస్ట్‌వుడ్(1930  ) : హాలీవుడ్ ప్రఖ్యాత సినీ దర్శకుడు  అమెరికా సైన్యంలో కూడా ఉన్నారు  ఆయన సినిమాలు నైతిక విలువలను వెతుకుతూ ఉంటాయి  జీవితం, మృత్యువు, న్యాయం, క్షమ, దయ లాంటి విషయాలను తన సినిమాల్లో లేవనెత్తడం ప్రత్యేకత. అమెరికా రాజకీయాల్లో రిపబ్లికన్‌గా పరిచితులు  కొన్ని పెద్ద పురస్కారాలతో సన్మానితులు  ముఖ్య సినిమాలు  'అన్‌ఫార్గివేన్', 'మిస్టిక్ రివర్', 'మిలియన్ డాలర్ బేబి', 'ది గుడ్ బ్యాడ్ అండ్ అగ్లి', 'లెటర్స్ ఫ్రమ్ ఐవో జిమా'

**59. వూడి ఎలన్(1935 ) :** యూదు అమెరికన్ సినీ దర్శకుడు రచయిత, నాటకకారుడు, అధినేత, సంగీత దర్శకుడు, దర్శకుడుగా పరిచితులు హాస్యం ద్వారా గంభీరమైన విషయాలను వ్యక్తపర్చగల అద్భుత సామర్థ్యం 'న్యూ హాలీవుడ్ వేవ్' దర్శకుల్లో ఒకరు సినీ నిర్మాణం సాంప్రదాయక పద్ధతుల్లో అర్థవంతంగా మార్పులు తేవటం థియేటర్లో కూడా పని మనస్తత్వపరంగా లోతైన అవగాహన కొన్ని ప్రముఖ పురస్కారాలతో సన్మానితులు ముఖ్య సినిమాలు 'ఎన్ని హాల్', 'మ్యాన్‌హటన్', 'మిడ్‌నైట్ ఇన్ ప్యారిస్', 'మ్యాచ్ పాయింట్', 'స్వీట్ అండ్ లో డౌన్'



**60. మైకెల్ మూర్(1954-)·** హాలీవుడ్ సినీ దర్శకుడు మిషిగన్, అమెరికాలో పుట్టుక ప్రచలిత పరిధులను అధిగమించి సినీ నిర్మాణం రచయిత, సినీ దర్శకుడు, సామాజిక విమర్శకుడు, కార్యకర్తగా పరిచయం అమెరికా విస్తరణవాద విధానాలను బలంగా వ్యతిరేకించేవారు డాక్యుమెంటరీ సినిమాలంటే ప్రత్యేక ఆసక్తి కొన్నిసార్లు పురస్కారాలు పొందారు ముఖ్య సినిమాలు 'రోజర్ అండ్ మి', 'ది బిగ్ వన్', 'ఫారెన్‌హీట్ 9/11' 'సింకో', 'బౌలింగ్ ఫర్ కొలంబియన్స్', 'క్యాపిటలిజం ఎ లవ్ స్టోరీ'





ఆస్కార్ పండగ వచ్చిందంటే చాలు మీడియాలో తెగ హడావిడి. ఫిబ్రవరి–మార్చిలో ఆస్కార్ అవార్డులు ప్రకటించిన మరుసటి రోజు ప్రపంచవ్యాప్తంగా అన్ని దేశాల్లో వార్తా పత్రికలు వాటిపై కథనాల మీద కథనాలు రాసి పేజీలను నింపేస్తాయి. టీవీ చానళ్ల సంగతి చెప్పనవసరం లేదు. లైవ్ కవరేజితో కనువిందు చేస్తాయి. ప్రసార సాధనాలు ఈ అవార్డుల ప్రదాన కార్యక్రమానికి ఎందుకు ఇంత ప్రాధాన్యత ఇస్తున్నాయి? ఎందుకు దీనిపై ఇంతగా స్పందన వస్తోంది?? ఈ ప్రశ్నలకు సమాధానం ఇస్తుంది ఈ పుస్తకం.

ప్రజాశక్తి బుక్‌హౌస్